తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 199 పేజీలు: 12 వెల: 6.50






శుక్రవారం సచివాలయంలో సీఐఐ ప్రతినిధులతో సమావేశమైన సీఎం చంద్రబాబు

# పరిశ్రమల అభివృద్ధికి 'టాస్క్‌ఫోర్స్'

>> పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు తీసుకుని రావాలన్నారు. రాష్ట్రంలో నూతన పాలసీ విధానంపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నితి ఆయోగ్ ఆలోచనలకు మనం ప్రాధాన్యతను ఇవ్వడం వలన కేంద్రానికి మనకు చాలా విషయాల్లో భావసారుప్యత ఉంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అంతే కాకుండా దేశ పశ్చిమ తీరం కంటే తూర్పు ప్రాంతం రోడ్డు రైలు విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానింబడి ఉందన్నారు. నదుల అనుసంధానం కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయగోరే వారికి అన్ని విధాలా అనుకూల అంశాలని పేర్కొన్నారు. పారిశ్రామికంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం చంద్రబాబు సీఐఐని కోరారు. నూతన పారిశ్రామిక ఆవిష్కరణలు, ఇతరంశాల విషయంలోను సహకరించాలని కోరారు. సీఐఐ ప్రతినిధుల బృందాన్ని సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. సీఐఐ ప్రతినిధుల సమావేశం వివరాలను సీఎం చంద్ర బాబు " ఎక్స్" వేదికగా ప్రజలకు తెలిపారు. ఏపీలో బహుళంశాల్లో నైపుణ్య శిక్షణా సంస్థను సీఐఐ సహకారంతో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెరిగితే ఉపాధి, ఉద్యోగ వకాశాలు పెరుగుతాయన్నారు.

**ఢిల్లీలో రెండు రోజులు పర్యటించనున్న సీఎం చంద్రబాబు, నేడు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ:** ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీల్లో పర్యటిం చనున్నారు. ఆయనకు ఈ నెల 17న సాయంత్రం భారత ప్రధాని నరేంద్ర మోడీతో భేటీకి సమావేశానికి అనుమతి లభించింది. రేపు ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్‌షాలతో భేటీ అయ్యే అవకాశం ఉంది. ఇక ఢిల్లీ పర్యటన నిమిత్తం విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో శుక్రవారం సాయంత్రం చంద్రబాబు బయలుదేరి వెళ్ళారు. ఈ రోజే ఆయన కేంద్ర జలశక్తి శాఖా మంత్రి పాటిల్‌తో భేటీ అయ్యే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం

>> ధిత పత్రాన్ని రిటర్నింగ్ అధికారి కె.మయూర్ అశోక్ తన కార్యాలయంలో అందచేసారు. శుక్రవారం సాయంత్రం వైకాపా నేతలు, పలువురు ప్రజాప్రతినిధులతోకలిసి బొత్స సంబంధిత పత్రాలపై సంతకాలు చేసి ఆర్వో నుంచి ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు గొల్లబాబురావు, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీలు సురేష్‌బాబు, వరుదు కళా ్యణి, కుంభారవిబావు, జడ్పీ ్ర చైర్‌పర్సన్ జెజ.సుభద్ర, మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ , మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబురాజు, ధర్మశ్రీ, అదీప్‌రాజు, నాగిరెడ్డి కంబాల జోగులు ఇతర నేతలు ఉన్నారు.

# గుంతకల్లురైల్వే ఎస్పీగా రాహుల్ మీనా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గుంతకల్లు రైల్వేపోలీస్ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనాను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వేఎస్పీగా పని చేస్తున్న చౌడేశ్వరిని బదిలీ చేసినప్రభుత్వం తాజాగా ఆమె స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు పోలీసు సబ్ డివిజన్ ఏఎస్‌పిగా పని చేస్తున్న 2019వ ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన రాహుల్ మీనాను దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పించి, పోస్టింగ్ ఇచ్చారు.

# విచారణకు హాజరైన జోగి రమేష్

>>వాడుతునా ్నను ఇప్పుడూ అదే నంబర్ వాడుతున్నానని నెంబర్ మార్చవలసిన అవసరం లేదన్నారు. అగ్రిగోల్డ్ భూములు ఆయన కుమారుడి పేరుమీద కొనుగోలు చేసిన అంశంపై అందరిలాగానే భూములు కొన్నామే తప్పా...మరి ఏ దురాలోచనతో కొనలేదని వివరించారు. ఉన్నత విద్యావంతుడు అమెరికాలో ఉద్యోగం చేస్తున్న నా కుమారుడిపై కక్షసాదింపు సరైంది కాదు కక్ష సాదింపులు కోసమే ఆ కూటమి ప్రభుత్వం ఉంది అనేది స్పష్టంగా కనబడుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక సూపర్ సిక్స్, పోలవరంతోపాటు పలు అభివృద్ధి పనులుచేస్తారని ప్రజలు ఆశిస్తుంటే ఇలా కక్ష సాధింపు చర్యలు సరైనవి కావన్నారు. కక్షసాధింపులు ఇప్పటికైనా మార్చుకొని కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని అంతేతప్ప నాలాంటి బీసీలపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దగ్గరికి వచ్చి నిజా నిజాలు తెలియజేస్తాను. పోలీసులు చంద్రబాబు నివాసం దగ్గర జరిగిన ఘటన విషయంలో అడిగిన వాటిలో అన్నింటికి సమాధానం ఇచ్చాను. పోలీసులు ఎప్పుడు పిలిచినా వచ్చేటందుకు సిద్ధం కానీ రమ్మని చెప్పలేదని వివరించారు.

## మాజీ మంత్రులు రోజా, కృష్ణదాస్ లకు బిగ్ షాక్!

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రులు రోజా, ధర్మాన కృష్ణదాస్ లపై విచారణకు ఆదేశించింది సీఐడీ. విచారణ జరపాలంటూ ఎన్టీఆర్ జిల్లా సీపీని ఆదేశించారు సీఐడీ ఏడీజీ. ఆడుదాం ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై కబడ్డీ నేషనల్ మాజీ ప్లేయర్ ఆర్వీ ప్రసాద్ సీఐడీకి పిర్యాదు చేశారు. మాజీ మంత్రి రోజాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆమెపై ఆరోపణలకు స్పష్టమైన రుజువులున్నాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ వెంటనే జరపాలనీ ఎన్టీఆర్ జిల్లా సీపీని ఆదేశించారు. దాంతో సీఐడీ ఇచ్చిన సమాచారం మేరకు విజయవాడ సీపీ కేసు వివరాలు సేకరిస్తున్నారు. మాజీ మంత్రులు రోజా, ధర్మాన కృష్ణదాస్‌ల ఎఫ్ఐఆర్ నమోదు చేసే దిశలో సీఐడీ అడుగులు వేస్తోంది. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భారీ అవినీతి జరిగినట్లు పలు ఆరోపణలను గతంలో విపక్షంగా ఉన్న టీడీపీ, జనసేన, బిజెపి చేసాయి. ఇప్పుడు ఆమూడు పార్టీల కూటమి ఆరోపణలపై విచారణకు సిద్ధమవుతున్న నేపథ్యంలోకబడ్డీ నేషనల్ మాజీ ప్లేయర్ ఆర్వీ ప్రసాద్ సీఐడీకి పిర్యాదు మేరకు సీఐడీ రంగంలోకి దిగింది. ఈ కేసులో మరి కొంత మంది పాత్రపైన సీఐడీ విచారించే అవకాశం ఉంది.

# పిఎసీ ఛైర్మన్‌గా కెసివేణుగోపాల్

## 29 మందితో ప్రజాపద్దుల కమిటీకి స్పీకర్ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 16: పార్లమెంటులో ప్రజాపద్దుల సంఘాన్ని ఏర్పాటుచేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ నాయకత్వాన ఈ సంఘం ఏర్పాటుచేసారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఈకమిటీ ఆడిట్‌నిర్వహిస్తుంది. లోక్‌సభ రాజ్యసభలనుంచి మొత్తం 29 మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు. నలుగురు తెలుగు ఎంపిలకు కూడా ఈ కమిటీలో చోటు దక్కింది. లోక్‌సభ నుంచి బిజెపి ఎంపి సీఎం రమేష్ టిడిపి సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జనసేన ఎంపి బాలశౌరి, రాజ్యసభ నుంచి బిజెపి సభ్యుడు డా.లక్ష్మణ్‌లకుచోటు దక్కింది. 2025 ఏప్రిల్ 30 వరకూ ఈ కమిటీకి గడువు ఉంటుంది. ప్రజాపద్దుల కమిటీ అంటే పార్లమెంటులో ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను ఆడిట్‌చేసే లక్ష్యంతోఎంపికచేసిన సభ్యులతో ఉన్న కమిటీ. ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఒక సభ్యుడు ఈకమిటీకి నేతృత్వం వహిస్తారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) పార్లమెంటు మూడు ఆర్థిక స్థాయీ కమిటీల్లో ఒకటి. వివిధ పనులకు మంజూరయిన నిధులు సరైన పద్ధతిలో ఖర్చుచేసిందీ లేనిదీ పర్యవేక్షణచేయడం ఈ కమిటీపని. కాగ్‌నివేదికను పార్లమెంటులోప్రవేశపెట్టిన తర్వాత ఈకమిటీ పరిశీలిస్తుంది. పిఎసిని 1921లో రూపొందించారు. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగాఅవతరించడంతో పిఎసికి నాయకత్వం వహించే అర్హత లభించింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తర్వాత ఆపార్టీ సీనియర్ నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి 2019 నుంచి పిఎసి ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. తాజాగా అదేపార్టీకి చెందిన సీనియర్ నాయకుడు వేణుగోపాల్‌నిఛైర్మన్‌గా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఆమోదించారు.

## పాకిస్థాన్‌లో ముగ్గురికి మంకీపాక్స్: అప్రమత్తం అయిన ఆరోగ్యశాఖ

**ఇస్లామాబాద్, ఆగస్టు 16:** ఆఫ్రికాదేశాలను వణికిస్తున్న మంకీపాక్స్ ఇపుడు ఆసియా దేశాలకు పాకుతోంది. తాజాగాపాకిస్థాన్‌లో ముగ్గురు వ్యక్తులకు మంకీపాక్స్ సోకినట్లుగా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈనెల 3వ తేదీ సౌదీ అరేబియానుంచి వచ్చారు. వారికి ఆరోగ్య సమస్యలుతలెత్తడంతో వైద్యపరీక్షలుచేయించగా మంకీపాక్స్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. దేశంలో మూడు మంకీపాక్స్ కేసులు నమోదయినట్లుగా ఈనెల 13న పెషావర్‌లోని ఖైబర్ మెడికల్ యూనివర్సిటీ ప్రకటించింది. వారితో విమానంలోప్రయాణించినవారిని, సన్నిహితులను గుర్తించి పరీక్షలునిర్వహిస్తున్నామని ఆరోగ్యశాఖ వెల్లడించింది.



శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న సిఇసి రాజీవ్ కుమార్

# సెప్టెంబరు 18 నుంచి కాశ్మీర్ ఎన్నికలు

## హర్యానాలో అక్టోబర్ 1న..

## షెడ్యూల్ విడుదల చేసిన ఇసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** జమ్ముకాశ్మీర్, హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకు సెప్టెంబరునెలాఖరులోపు ఎన్నికలు నిర్వహించాలన్న ఆదేశాలకు అనుగుణంగా జమ్ముకాశ్మీరన్‌లో ఎన్నికల నిర్వహణకు సిఇసి నోటిఫికేషన్ జారీచేసింది. జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు 2014నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. 2018 నుంచి గవర్నర్ పాలనలో కొనసాగుతోంది. మూడుదశల్లో ఎన్నికలు జరుగతాయని సిఇసి రాజీవ్‌కుమార్‌ప్రకటించారు. సెప్టెంబరు 18, సెప్టెంబరు 24, అక్టోబరు ఒకటవ తేదీన ఎన్నికలు పోలింగ్ జరుగుతుందని, అక్టోబరు నాల్గవ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం శుక్రవారం ప్రకటించింది. ఇందుకోసం ఓటర్ల తుదిముసాయిదా జాబితాను ఈనెల 20వ తేదీ ప్రకటిస్తారని, అమర్‌నాథ్‌యాత్రముగిసిన తర్వాత ఓటర్ల జాబితా ఉంటుందని, సుమారు 87 లక్షలమంది ఓటర్లు ఉన్నట్లు సిఇసి వెల్లడించారు. ప్రజలు మార్పు కోరుతున్నారని, కొత్త భవిష్యత్తును నిర్దేశించుకుంటున్నారని రాజీవ్‌కుమార్‌చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే భారీ స్థాయిలో పోలీస్ అధికారులను బదిలీలు చేసారు. ఎన్నికల బృందం రెండురోజులముందే జమ్ముకాశ్మీర్‌లో పర్యటించి అన్ని రాజకీయ పార్టీలతోసమావేశం నిర్వహించింది. సెక్యూరిటీ అధికారులతోను చర్చలుజరిపింది. సీనియర్‌పోలీస్ అధికారులు, జిల్లాచీఫ్‌లను కూడా కొందరిని మార్చివేసింది. జమ్ముకాశ్మీర్ ఇంటెలిజెన్స్ యూనిట్ హెడ్‌ను కూడా మార్చివేసారు. 2019 నుంచి మూడు సార్లు ఎన్నికల సంఘం పర్యటనలు జరిపింది. అంతకుముందు రెండు పర్యటనలు 2019, 2024 లోక్‌సభ ఎన్నికల నిమిత్తం జరిపింది. రెండుపర్యాయాలు కూడా ఎన్నికల సంఘం ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు తిరస్కరించింది. అలాగే హర్యానాలో కూడా ఒకదశలో అంటే అక్టోబరు ఒకటవ తేదీ ఎన్నికలు నిర్వహించేందుకునిర్ణయించింది. ఎన్నికల ఫలితాలను మాత్రం అక్టోబరు నాల్గవ తేదీనే ప్రకటిస్తుంది. మొత్తం 20,629 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని, 7132 పట్టణ్‌రపాంతం, 13,497 గ్రామీణ్‌రపాంతాల్లో ఉన్నాయని, రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు సిఇసి రాజీవ్‌కుమార్ చెప్పారు. గురుగ్రామ్, సోనేపట్, ఫరీదాబాద్ పట్టణ ప్రాంతాల్లో బహుళ అంతస్తులభవనాల్లో పోలింగ్ కేంద్రాలుంటాయని ప్రకటించారు. హర్యానా అసెంబ్లీలో 90స్థానాలున్నాయి. 73 జనరల్, 17 ఎస్సీ స్థానాలున్నాయి. 10,321 మంది శతాధిక వృద్ధులు కూడా ఉన్నారు. సెప్టెంబరు ఐదో తేదీ ఎన్నికల గజిట్‌నోటిఫికేషన్ వెలువడనున్నది. నామినేషన్లకు 12వ తేదీ చివరి తేదీ, సెప్టెంబరు 13 పరిశీలన, 16వ తేదీ ఉపసంహరణకు గడువుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. హర్యానా ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి నవంబరు మూడో తేదీతో ముగుస్తుంది. ఇటీవలే ఎన్నికల సంఘం అధికారులు హర్యానాలో కూడా పర్యటించి చర్చలు సమీక్షలు చేసిన తర్వాతనే నోటిఫికేషన్ ప్రకటించారు.

జమ్ముకాశ్మీర్‌లో తొలి విడత 24 నియోజకవర్గాలకు 20వ తేదీ వెలువడుతుంది. రెండో విడత ఎన్నికలకు 29వ తేదీ నోటిఫికేషన్ ఇస్తారు. మూడో విడత 40 నియోజకవర్గాలకు సెప్టెంబరు ఐదో తేదీ విడుదలచేస్తారు. నామినేషన్లకు తుదిగడువు మొదటి విడత ఈనెల 27వ తేదీకాగా రెండో విడత సెప్టెంబరు ఐదోతేదీ, మూడో విడతకు సెప్టెంబరు 12వ తేదీలుగా నిర్ణయించారు. ఇక పరిశీలనకోసం మొదటి విడత ఈనెల 28వ తేదీ, రెండో విడత వచ్చేనెల ఆరవ తేదీ, మూడో విడత వచ్చేనెల 13వ తేదీలుగా నిర్ధారించారు. ఇక నామినేషన్ల ఉపసంహరణకు మొదటి విడత ఈనెల 30వ తేదీ కాగా, రెండో విడత సెప్టెంబరు తొమ్మిది, మూడో విడతకు సెప్టెంబరు 17వ తేదీగా నిర్ణయించారు. ఇక పోలింగ్ మొదటి విడత 18వ తేదీ, రెండో విడత సెప్టెంబరు 25, మూడో విడత అక్టోబరు ఒకటవ తేదీ జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు అక్టోబరు పదవ తేదీ ప్రకటిస్తారు.

కాగా మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం గత మూడు పర్యాయాలుగా కొనసాగుతోంది. జమ్ముకాశ్మీర్‌లో భారీ స్థాయిలో బలగాలు మోహరించాల్సి రావడంతో వీటిని వేర్వేరుగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘంప్రకటించింది. అందుకే జమ్ముకాశ్మీర్, హరియానా రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని నిర్ణయించామని సిఇసి తెలిపారు. మరోవైపు వర్షాలు, వినాయక చవితి, నవరాత్రి, దీపావళి వంటి పండుగలు వరుసగా ఉండటంతో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యంగా నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం చెపుతూ సరైన సమయంలో వాటినినిర్వహిస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 240642
2nd Prize Rs.7000/- 44129
3rd Prize Rs.3500/-
11503 38497 41835 69488 69594
72299 79309 94543 94988 95982
4th Prize Rs.200/-
1015 1294 4109 5428 5524
6425 6756 7741 8448 8936
5th Prize Rs.100/-
1457 2418 4548 5734 5904
7751 7956 8447 9003 9861
6th Prize Rs.50/-
0025 1500 2862 4587 6383 7792
0131 1525 2876 4727 6442 7811
0400 1547 3003 5091 6489 8054
0406 1569 3062 5104 6630 8077
0466 1597 3066 5150 6660 8188
0577 1629 3115 5294 6684 8244
0747 1745 3300 5330 6793 8266
0858 1848 3384 5368 6874 8390
0912 1969 3404 5687 6888 8517
0942 2056 3704 5743 6901 8674
1036 2209 3784 5840 7233 9318
1208 2403 4028 5866 7276 9392
1248 2525 4140 5871 7301 9395
1262 2531 4229 5989 7531 9436
1278 2638 4409 6039 7605 9548
1468 2645 4474 6078 7675
1497 2666 4540 6125 7687

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 634087
2nd Prize Rs.7000/- 23122
3rd Prize Rs.3500/-
26204 34700 38902 40424 52272
64844 72896 76127 91914 98481
4th Prize Rs.200/-
0720 2059 2553 2752 2920
3408 4591 5659 7200 9861
5th Prize Rs.100/-
0174 0298 0727 1390 3713
4189 6959 7100 7813 8000
6th Prize Rs.50/-
0072 1903 3860 5206 6977 8559
0083 2022 3865 5210 7015 8697
0286 2025 3916 5272 7296 8768
0304 2234 4000 5278 7338 8882
0756 2266 4065 5335 7351 8906
0913 2317 4123 5422 7422 9183
1007 2443 4133 5434 7450 9204
1046 2619 4174 5822 7476 9515
1047 3004 4186 5938 7480 9616
1102 3010 4236 6023 7581 9624
1134 3182 4238 6148 7695 9628
1141 3301 4433 6401 7765 9720
1354 3493 4536 6448 7909 9764
1421 3586 4612 6474 8057 9933
1443 3611 4823 6480 8111 9954
1522 3640 4947 6579 8503
1629 3780 5200 6732 8525

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 175367
2nd Prize Rs.7000/- 43541
3rd Prize Rs.3500/-
11866 13183 26752 44100 53062
61911 76373 81387 83623 94896
4th Prize Rs.200/-
1135 1885 3097 3608 3898
5771 5996 7588 8457 9341
5th Prize Rs.100/-
1400 1903 2991 3108 4854
5216 5470 6562 7993 8736
6th Prize Rs.50/-
0084 1332 3667 5015 7137 8493
0183 1528 3942 5066 7244 8541
0221 1806 3978 5177 7253 8608
0242 1972 4016 5298 7425 8620
0298 2190 4050 5383 7472 8629
0373 2241 4125 5587 7511 8642
0684 2334 4262 5663 7561 8685
0706 2342 4309 5732 7636 8859
0734 2401 4357 5913 7714 8922
0977 2525 4508 6125 7900 8951
1027 2548 4529 6187 7923 8959
1047 2702 4596 6374 8029 9198
1110 2831 4611 6639 8088 9219
1191 2868 4638 6875 8198 9273
1221 3368 4716 6895 8202 9367
1251 3422 4819 6909 8326
1308 3480 4840 6929 8352

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 775131
2nd Prize Rs.7000/- 60247
3rd Prize Rs.3500/-
18138 20286 26628 35258 38341
41300 75090 81022 82712 83329
4th Prize Rs.200/-
1321 5230 5915 6916 7996
8002 8260 8719 9023 9707
5th Prize Rs.100/-
0079 0299 0365 0811 4192
4918 6291 8249 8434 9249
6th Prize Rs.50/-
0062 1830 3733 6541 7746 8767
0122 1834 4214 6567 7867 8920
0131 1949 4255 6677 7992 8970
0252 2186 4396 6701 8057 9009
0296 2256 4502 6796 8083 9013
0353 2692 5036 6846 8086 9184
0355 2713 5372 6925 8163 9385
0578 2746 5640 6935 8276 9493
0816 2783 5723 7000 8287 9499
0880 2806 6002 7144 8300 9522
1098 2820 6083 7207 8337 9755
1131 2854 6094 7256 8488 9835
1182 2937 6332 7321 8544 9858
1492 3226 6386 7326 8661 9923
1545 3269 6422 7388 8670 9950
1652 3303 6474 7646 8714
1669 3603 6523 7656 8737

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 811120
2nd Prize Rs.7000/- 46045
3rd Prize Rs.3500/-
05007 13792 20841 47298 53118
62694 74511 79389 79617 82956
4th Prize Rs.200/-
1337 1664 2423 4754 6011
6826 7209 7770 8408 9716
5th Prize Rs.100/-
1509 1577 2059 4800 5548
6798 6822 6874 7832 8455
6th Prize Rs.50/-
0004 2679 4274 5378 6704 8765
0036 3055 4537 5574 6977 8796
0330 3156 4600 5712 7056 8855
0421 3160 4618 5746 7217 8927
0916 3179 4756 5759 7376 9195
0951 3184 4828 5776 7400 9248
1360 3519 4947 5791 7558 9330
1524 3541 5078 5986 7670 9342
1633 3610 5123 5997 7697 9374
2042 3686 5124 6110 8146 9557
2062 3690 5202 6192 8204 9613
2178 3758 5242 6396 8270 9791
2180 3876 5245 6422 8420 9833
2254 3934 5311 6473 8490 9865
2285 4029 5345 6619 8543 9931
2417 4223 5370 6626 8660
2629 4266 5377 6665 8717

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 989913
2nd Prize Rs.7000/- 48961
3rd Prize Rs.3500/-
07487 13044 24432 29000 35389
37281 52645 59348 59531 81015
4th Prize Rs.200/-
0422 0557 0642 1561 1704
2152 3426 5700 6678 6758
5th Prize Rs.100/-
1859 2379 2426 2679 4199
6007 7215 8417 8640 9423
6th Prize Rs.50/-
0041 1293 3203 5240 6282 7832
0062 1656 3387 5299 6500 7924
0119 1679 3496 5349 6529 8195
0286 1702 3922 5365 6550 8245
0309 1744 3934 5399 6690 8320
0344 1782 4027 5427 6834 8356
0350 2058 4125 5451 6884 8550
0389 2061 4224 5528 7152 8703
0480 2093 4263 5560 7173 8811
0543 2324 4285 5600 7257 9051
0628 2428 4480 5702 7320 9416
0767 2459 4740 5708 7342 9417
0784 2581 4759 5796 7440 9418
0840 2671 4871 5883 7571 9593
0902 2809 4933 6119 7595 9957
1023 3041 5000 6210 7739
1211 3057 5173 6222 7783

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 651732
2nd Prize Rs.7000/- 56336
3rd Prize Rs.3500/-
03707 17533 18604 25034 35006
45795 56543 64918 72298 82557
4th Prize Rs.200/-
0589 2523 3078 3448 4183
5226 5875 7084 8513 9372
5th Prize Rs.100/-
1210 1430 3821 4314 4753
6283 6362 7067 8414 8603
6th Prize Rs.50/-
0068 2388 4374 5785 6891 8496
0135 2728 4425 5982 6935 8610
0212 2801 4435 6019 7025 8613
0295 2890 4451 6045 7087 8665
0405 3058 4477 6117 7161 8668
0652 3069 4502 6139 7213 8809
0707 3072 4503 6152 7224 8872
0948 3157 4516 6157 7269 8902
1048 3186 4518 6401 7322 8946
1418 3256 4651 6580 7399 9062
1640 3325 4677 6598 7665 9135
1717 3641 4730 6602 7849 9279
1774 3912 4801 6621 8115 9456
1785 3913 5299 6752 8168 9821
1934 3917 5650 6772 8261 9860
2120 4236 5660 6847 8262
2258 4351 5673 6876 8399

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 237134
2nd Prize Rs.7000/- 42575
3rd Prize Rs.3500/-
28833 30642 42763 45775 45924
63655 64272 73289 84554 99541
4th Prize Rs.200/-
1414 1733 3818 5070 5632
5745 8234 8487 9191 9376
5th Prize Rs.100/-
0119 1424 4509 4829 6603
7804 8061 8607 8740 9550
6th Prize Rs.50/-
0315 1855 3369 5265 6928 8718
0385 1860 3471 5321 7171 8937
0440 1924 3625 5450 7203 8946
0762 1964 4078 5485 7239 9243
1015 2051 4102 5545 7389 9353
1042 2187 4158 5686 7426 9363
1145 2278 4289 5742 7648 9377
1221 2300 4347 5819 7781 9535
1247 2420 4396 5977 7802 9547
1340 2644 4480 5980 7965 9714
1430 2663 4615 6061 8040 9753
1509 2742 4650 6083 8057 9761
1527 2777 4935 6131 8101 9939
1590 2962 4997 6315 8195 9949
1708 3005 5068 6447 8389 9955
1745 3176 5109 6642 8529
1791 3364 5235 6643 8602

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 653628
2nd Prize Rs.7000/- 73148
3rd Prize Rs.3500/-
02208 03516 04374 10490 13090
39759 41098 47491 57651 92143
4th Prize Rs.200/-
0987 1326 2828 3092 5096
6799 6968 7353 7459 9077
5th Prize Rs.100/-
0258 0435 0479 0957 4720
5063 5621 6276 8693 9721
6th Prize Rs.50/-
0049 1528 3542 4892 6954 8975
0093 1530 3673 5166 6984 9014
0117 1675 3807 5301 7183 9235
0141 1707 3889 5745 7240 9242
0377 1987 3921 6154 7306 9318
0506 2105 3964 6160 7639 9323
0511 2119 4015 6247 7722 9343
0632 2153 4102 6253 7743 9347
0759 2192 4315 6399 7763 9629
0791 2368 4353 6448 8016 9630
0839 2649 4628 6611 8093 9784
0937 2863 4667 6615 8149 9825
1161 2985 4672 6748 8212 9862
1221 3043 4680 6770 8362 9925
1289 3080 4735 6787 8408 9996
1391 3293 4862 6815 8459
1403 3399 4874 6890 8673

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 572339
2nd Prize Rs.7000/- 42162
3rd Prize Rs.3500/-
03476 14200 17637 26587 43428
55498 63632 72497 77456 81793
4th Prize Rs.200/-
0951 1403 2943 3297 3691
5308 6576 7641 9228 9931
5th Prize Rs.100/-
2609 2878 3780 5027 5061
5306 6205 7501 8682 9338
6th Prize Rs.50/-
0036 2381 3693 5178 6574 8319
0085 2423 3728 5185 6747 8349
0100 2457 3873 5272 6781 8406
0293 2483 3874 5536 6869 8523
0323 2725 3947 5598 6903 8593
0384 2729 3952 5634 7136 8627
0623 2743 3966 5717 7508 8915
0824 2766 4056 5748 7573 9030
1010 2820 4382 5824 7710 9050
1144 2946 4517 5878 7733 9290
1270 2988 4590 5916 7826 9337
1471 3061 4784 6033 7905 9357
1508 3089 4902 6082 7929 9390
1528 3166 4984 6155 8028 9618
2210 3242 5081 6257 8059 9910
2311 3379 5105 6384 8078
2356 3412 5174 6498 8163

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 657399
2nd Prize Rs.7000/- 81482
3rd Prize Rs.3500/-
13496 24254 35334 46942 68259
68554 79108 81253 92280 92691
4th Prize Rs.200/-
1142 1320 5736 6918 7073
7145 7631 8056 8684 9621
5th Prize Rs.100/-
0495 0793 3510 3635 3995
5311 7334 9240 9585 9667
6th Prize Rs.50/-
0191 1647 2992 4663 6904 8501
0194 1669 3029 4690 6941 8510
0196 1677 3316 5208 7096 8531
0253 1706 3493 5253 7228 8749
0277 1719 3682 5521 7243 8752
0568 1756 3703 5568 7298 8759
0601 1766 3762 5777 7360 8824
0711 1875 4091 5837 7384 8984
0833 1919 4093 5912 7391 9365
0928 1926 4122 6051 7464 9372
1007 2091 4212 6176 7633 9448
1095 2181 4252 6241 7834 9557
1096 2199 4287 6279 8098 9574
1110 2275 4313 6376 8305 9670
1165 2285 4434 6387 8405 9854
1463 2373 4485 6474 8421
1626 2966 4560 6657 8436

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 523161
2nd Prize Rs.7000/- 67305
3rd Prize Rs.3500/-
12777 23526 34376 45236 45827
56413 56766 78420 78830 91264
4th Prize Rs.200/-
1228 2290 2391 3003 3917
4103 5221 5295 9519 9567
5th Prize Rs.100/-
3361 5475 6323 7050 7386
8043 8126 9161 9180 9865
6th Prize Rs.50/-
0131 1772 3471 4979 7361 8929
0364 1948 3562 4990 7408 8958
0455 2093 3603 5195 7410 9081
0479 2105 3663 5486 7416 9085
0553 2192 3669 5506 7463 9097
0635 2238 3760 5734 7595 9129
0679 2365 3840 5736 7666 9427
0683 2479 3977 6071 7753 9460
0894 2527 4098 6104 7954 9502
1112 2792 4421 6536 7988 9517
1120 2884 4514 6625 8131 9624
1137 2945 4773 6632 8181 9802
1202 2949 4813 6816 8192 9939
1212 3008 4900 6831 8228 9988
1296 3107 4910 6975 8264 9994
1372 3148 4922 7086 8840
1655 3348 4970 7248 8916

# చైనాలో పెళ్ళిళ్లు ఈజీ..విడాకులు కష్టం!

**బీజింగ్, ఆగస్టు 16 :** చైనాలో జనాభాను పెంచేందుకు వీలుగా వివాహ ప్రక్రియను సులభతరం చేసి, విడాకుల వ్యవహారం సంక్లిష్టం చేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. గణనీయంగా తగ్గుతున్న జనాభా వృద్ధిరేటుతో ఆందోళన చెందుతున్న చైనా ప్రభుత్వం వివాహవ్యవస్థను బలోపేతం చేయడానికి నడు బిగించింది. ఈ మేకు పెళ్లిళ్లకు సంబంధించిన చట్టాల్లో కీలక మార్పులతో ఓ ముసాయిదాను విడుదల చేసింది. పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్లకు ఇప్పటివరకు ఉన్న ప్రాంతీయ ఆంక్షలు తొలగించింది. హౌస్‌హోల్డ్ రిజిస్టర్ అవసరం లేదని పేర్కొంది. కుటుంబ వ్యవస్థకు అనుకూల సమాజం నిర్మించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. సమాజంలో విడాకులను తగ్గించేందుకు వీలుగా ఆముసాయిదా కొన్నిప్రతిపాదను చేశారు. విడాకులకు 30 రోజుల కూలింగ్ పీరియడ్ ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ లోపు జంటలో ఏ ఒక్కరు విడాకులు ఇష్టపడకపోయినా దరఖాస్తు వెనక్కి తీసుకోవచ్చు. దీంతో విడాకుల ప్రక్రియ నిలిపివేస్తారు.

# యేడాది చివరిలో మానవ రహిత గగన్‌యాన్

>> దులోని కులశేఖరపట్టణం వద్ద తూత్తుకుడిలో ఇంకో రాకెట్ ప్రయోగ కేంద్రం కోసం ఇప్పటికే పనులు ప్రారంభించామన్నారు. చిన్న రాకెట్లు, పెద్ద రాకెట్లు తేడా లేకుండా ఇస్రో తమ పరిశోధన వేగవంతం చేసిందన్నారు. అయితే ఇటీవల రాకెట్ ప్రయోగాల కోసం ఎక్కువ సమయం తీసుకుంటున్న విషయాన్ని మీడియా వారు ఆయన దృష్టికి తీసుకురాగా, ప్రతినెలా ప్రయోగాలు చేయలేము కదా అని జవాబిచ్చారు. తమ పరిశోధనకు ఇస్రోతో ప్రైవేటువారి భాగస్వామ్యం ఇటీవల పెరిగిందని సోమనాథ్ చెప్తూ పరిశ్రమల వారు కూడా ఇందుకు ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఐఎల్ ప్రోత్సాహంతో ఒక రాకెట్ ప్రయోగం జరపనున్నామని, శ్రీహరికోట నుంచి జియో శాట్, ఐడిఆర్ ఎస్ఎస్, రాడార్ ఇమేజింగ్ శాటిలైట్, మరో సాంకేతిక ఉపగ్రహాలను రూపొందించి ప్రయోగించనున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం షార్‌లో జరిగిన ఎస్ఎస్ఎల్‌వి డి3 ప్రయోగం ఖచ్చితమైన కక్ష్యకు దూసుకెళ్లిందని, అప్పుడే దాని పనితీరు సక్రమంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. పలువురు ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అంతరిక్షంలోకి బుల్లి రాకెట్లు

>> ఈ మూడు ప్రయోగాత్మక రాకెట్ల పనితీరు సక్రమంగా ఉండటంతో ఇకముందు ఈ సిరీస్‌లో జరిగే రాకెట్ల ద్వారా విదేశీ ఉపగ్రహాలను సైతం ప్రయోగించ కోవచ్చు. శుక్రవారం ఉదయం ముందుగా శాస్త్రవే త్తలు ప్రకటించినట్లే 9.17 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌ను ప్రయోగించారు. 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వెడల్పు, ప్రయోగ సమయాన 119 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్ అంతరిక్ష కక్ష్యలోకి వడివడిగా దూసుకెళ్లింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సహా ఇతర శాస్త్రవేత్తలు మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. శాస్త్రవేత్తలు నిర్ధారించినట్లే భూమికి 475 కిలోమీటర్ల తక్కువ దూరంలో కేవలం 16 నిమిషాల 30 సెకన్ల వ్యవధిలో రాకెట్ ఉపగ్రహాలను విడిచిపెట్టింది. శాస్త్రవేత్తలు ముందుగా పేర్కొన్న సమయాని కన్నా కొన్ని సెకన్ల ముందే ప్రయోగం పూర్తి కావడం విశేషం.

**ఎంతో ఉపయోగం.. ఈ ఉపగ్రహం**

ఇస్రో రూపొందించిన ఇఒఎస్ 08 ఉపగ్రహం ఎంతో ఉపయోగకరమైనది. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో దీన్ని రూపొందించారు. 175.5 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం ఏడాది పాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారు. ముఖ్యంగా భూపరిశీలన కోసం ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుందన్నారు. భూమికి తక్కువ ఎత్తులోనే ఉన్న కారణంగా భూ పరిశీలన నిశితంగా చేపట్టే అవకాశం దొరికింది. ప్రకృతి విపత్తులు, పర్యావరణ పరిరక్షణ, అడవులు గాలించడం వంటి ప్రయోజనాలు ఈఉపగ్రహంతో ఉన్నాయి. దీనితోపాటు కేవలం 0.2 కిలోల బరువు ఉన్న స్పేస్ కిడ్జ్ ఇండియా వారు రూపొందించిన ఎస్ఆర్-0 డెమోశాట్ కూడా అంతరిక్షంలోకి చేరింది. ప్రయోగం జరిగిన 800 సెకన్ల లోపే ఇఒఎస్ 08 ఉపగ్రహం, 950 సెకన్లకు డెమోశాట్ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి చేరిన దృశ్యాలు శాస్త్రవేత్తలు ఎంసిసిలోని తెరలపై వీక్షించారు. ప్రయోగం అనుకున్న స్థాయి కన్నా ముందుగానే విజయవంతం కావడంతో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఇతర శాస్త్రవేత్తలను కరచాలనం చేసి అభినందనలు చెప్పారు.

**షార్‌లో కోలాహలం**

శ్రీహరికోటలో శుక్రవారం రాకెట్ ప్రయోగ కోలాహలం కనిపించింది. ఇక్కడ వీక్షకుల గ్యాలరీకి తరలివచ్చిన చిన్న పిల్లలు ఎర్రటి ఎండను భరించి రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. ఈ ప్రయోగానికి మిషన్ డైరెక్టర్‌గా ఎస్ఎస్ వినోద్, శాటిలైట్ డైరెక్టర్‌గా ఎం. అవినాష్‌లు వ్యవహరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు వీరిద్దరు యువ శాస్త్రవేత్తలు కూర్చున్నారు. విఎస్ఎస్‌సి డైరెక్టర్ కె.ఉన్నికృ ష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారా యణన్, ఎస్‌డిఎస్‌సి డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకర్, గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాకెట్, ఉపగ్రహాల నమూనాలను మీడియాకు ప్రదర్శించిన తర్వాత ఇస్రో ఛైర్మన్ మరో రాకెట్ ప్రయోగం త్వరలో ఉందని, అప్పుడు కలుద్దామని చెప్పి వెళ్లిపోయారు.

## పలువురు ఐపిఎస్‌ల బదలీ

>>లు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నవారే! ఈ బదిలీలకు సంబంధించి రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమలరావు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 17-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.8.06,
త్రయోదశి తె.5.51,
పూర్వాషాఢ ఉ.11.48,
వర్జ్యం రా.7.17-8.46,
దు.ఉ.5.50-7.38
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉన్నత హోదాలు పొందుతారు.

**వృషభం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి.

**మిథునం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి.

**కర్కాటకం:** రుణబాధలు తీరి ఊరట చెందుతారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**సింహం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**తుల :** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాలలోని వారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** మీ ప్రతిభను గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ప్రయాణాలు.

**కుంభం:** స్థిరాస్తి విక్రయ యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**మీనం :** క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

**సెప్టెంబరు 18 నుంచి కాశ్మీర్ ఎన్నికలు** 2లో

**పిఎసి చైర్మన్‌గా కెసి వేణుగోపాల్**

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 199 పేజీలు: 12 వెల: 6.50

## అంతరిక్షంలోకి బుల్లి రాకెట్లు



### షార్‌లో ఎస్ఎస్ఎల్‌వి డి3 రాకెట్ ప్రయోగం సక్సెస్

### కక్ష్యలోకి ప్రవేశించిన ఇఒఎస్-08, మరో సూక్ష్మ ఉపగ్రహం

### ఈ విజయం చిన్నదైనా పెద్ద ప్రయోగం: ఇస్రో చైర్మన్ సోమనాథ్

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/ శ్రీహరికోట

వరలక్ష్మీ వ్రతం పర్వదినం రోజున భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు 'లక్ష్మీ' కటాక్షం లభించింది. విదేశీ రాకెట్లు ప్రయోగించుకోవడానికి శాస్త్రవేత్తలకు మరో అస్త్రం చేతి కొచ్చింది. ఇప్పటిదాకా పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, ఎల్‌విఎం3వంటి పెద్ద రాకెట్ల ద్వారా స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న ఇస్రో ఇకపై ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లను కూడా ప్రయోగించుకోవచ్చు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను మొదలుపెట్టిన తర్వాత శాస్త్రవేత్తలు ఇప్పటికి రెండు బుల్లిరాకెట్లు ప్రయోగించారు. శుక్రవారం ఉదయం మూడవ డెవలప్ మెంటల్ రాకెట్ శ్రీహరికోట నుంచి రివ్వున అంతరిక్షం బాట పట్టింది. >>2

# పరిశ్రమల అభివృద్ధికి 'టాస్క్‌ఫోర్స్'

### చైర్మన్‌గా సిఎం చంద్రబాబు, కో-చైర్మన్‌గా చంద్రశేఖరన్

### సిఐఐ బృందంతో కూడా సిఎం చర్చలు

### విజన్-2047 రూపకల్పనపై కీలక కార్యాచరణ



శుక్రవారం సచివాలయంలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక టాస్క్ పోర్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఇందుకు టాటా గ్రూప్ చైర్మన్ పరిపూర్ణ సహకారం అందించేందుకు అంగీకరించారని తెలిపారు.ఏపీ సీఎం చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ శుక్రవారం ఉదయం సచివాలయంలో భేటీ అయ్యారు. నటరాజన్ చంద్రశేఖర్‌తో ముఖ్యమంత్రి బేటీ అయ్యారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాం ధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. పారిశ్రామికాభివృద్ధికి సూచనలు,సలహాలు ఇచ్చేందుకు ప్రణాళికలు అందించేందుకు ప్రభుత్వపరంగా ప్రత్యేక టాస్క్‌పోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌కు వివరించారు.ఈ విషయంలో పరిపూర్ణ సహకారం అందించాలని కోరారు. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు,ఆయా రంగాల నిపుణులతో టాస్క్‌పోర్స్ ఏర్పాటు అవుతుంది.బేటీలో ఈ అంశంలో సహకారమందించేందుకు టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్ అంగీకరించారు.దాంతో టాస్క్‌పోర్స్ ఏర్పాటైంది,సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ టాస్క్‌పోర్సుకు చైర్మన్‌గా, టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్‌గా వ్యవహరిస్తారు.2047 నాటికి ఏపీని దేశంలో నెంబర్ -1 స్టేట్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో విజన్ 2047ని రూపొందిస్తుంది, అందులో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్‌పోర్స్ పనిచేస్తుంది. అందులో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్‌పోర్స్ పనిచేస్తుంది.విశాఖలో టీసీఎస్ డెవల్మెంట్ సెంటర్ ఏర్పాటు ఏపీలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్‌లైన్స్ విస్తరణంశాలపై .రాష్ట్రంలో సోలార్,టెలీ కమ్యూనికేషన్స్.ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై టాటా గ్రూప్ చైర్మన్‌తో సీఎం చంద్రబాబు చర్చించారు.అనంతరం భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రతినిధుల బృందం డీజీ చంద్రజిత్ బెనర్జీ నేతృత్వంలో సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ప్రభుత్వం తీసుకురానున్న నూతన పారిశ్రామిక విధానంపై సీఐఐ ప్రతినిధులతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఐఐ ప్రతినిధులతో సమీక్షించారు.అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్‌సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు బేటీలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సంస్థ ఏర్పాటులో టాటా గ్రూప్ భాగస్వామ్యం వహిస్తుంది. దేశంలోనే అయిదు అగ్రరాష్ట్రాలతో పోటీ పడేలా కొత్త పారిశ్రామిక విధానం తీర్చిదిద్దే దిశలో ఆలోచనతో ఉన్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పాలసీని రూపకల్పన చేసే సందర్భంలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోంటున్నట్లు పునరుద్ఘాటించారు..భారత దేశానికి ఏ పరిశ్రమ వచ్చినా అధి ఏపీకి వచ్చే రీతిలో ఉండాలన్నారు. 5శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేటు సాధన లక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలన్నారు.పరిశ్రమల స్దాపనలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగితీసుకుని రావాలన్నారు.100 రోజుల్లోగా >>2

## జాతీయ చలనచిత్ర పురస్కారాలు



మానసి పరేఖ్ రిషబ్ శెట్టి నిత్యా మీనన్

**ఉత్తమ నటుడు: రిషబ్ శెట్టి**
**ఉత్తమ నటి: నిత్యామీనన్, మానసి పరేఖ్**
**ఉత్తమ చిత్రం : ఆట్టం**







**ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రం: కార్తికేయ-2**
**ఉత్తమ ప్రాంతీయ కన్నడ చిత్రం: కెజిఎఫ్-2**

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కేంద్రప్రభుత్వం 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ చిత్రం అవార్డు మలయాళ సినిమా 'ఆట్టమ్'ను వరించింది. ఉత్తమ నటుడు పురస్కారం 'కాంతార' సినిమాకుగాను రిషబ్‌శెట్టికి దక్కింది. ఇక ఉత్తమ నటి పురస్కారానికి తిరుచిట్రంబళం చిత్రంలో నటించిన నిత్యామేనన్, కచ్ఎక్స్ ప్రెస్‌లో నటించిన మానసి పరేఖ్‌లను జ్యూరి సంయుక్తంగా ఎంపికచేసింది. >>7

## ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవం

### ధ్రువీకరణ పత్రం అందచేసిన ఆర్వో



శుక్రవారం ఎమ్మెల్సీ గా ధ్రువీకరణపత్రం అందుకుంటున్న బొత్స

**విశాఖపట్నం ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల కోటాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా అందులో షేక్ షఫీ ఉల్లా ఈనెల 14వ తేదీన నామినేషన్ ఉపసంహరించుకున్నట్టు అంగీకారపత్రం అందచేసారు. దీంతో వైకాపా నుంచి నామినేషన్ వేసిన బొత్స సత్యనారాయణ ఒకరే బరిలో నిలిచారు. 16వ తేదీ సాయంత్రం 3గంటలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎమ్మెల్సీ గా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పేర్కొంటూ సంబం >>2

# ఇసుకాసురులను వదలం



### రెడ్ బుక్ మ్యాన్‌డేటరీ..

### అగ్రిగోల్డ్ భూములను కాజేసిన జోగి కొడుకు

### మీడియాతో మంత్రి లోకేష్

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టాలను ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ఇందులో తప్పుడు ఆరోపణలు, అభియోగాలుండవన్నారు. మాకు ఎవ్వరితో వ్యక్తిగత కక్షలు,ద్వేషాలు లేవన్నారు.ఎవ్వరిపై కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమన్నారు. రెడ్‌బుక్‌పై జరుగుతోన్న చర్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. మీడియాతో ఆయన ఈ అంశంపై మాట్లాడుతూ రెడ్ బుక్‌పై మరోసారి క్లారిటీ ఇచ్చారు. రెడ్‌బుక్ మాకు మ్యాండేటరీ అన్నారు.మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకు ఫేక్ సిర్టిఫికెట్లతో అగ్రిగోల్డ్ భూములను కొట్టేశాడని ఆరోపించారు. అందుకు రుజువులున్నాయన్నారు. లిక్కర్ ఇసుక అక్రమార్కులపైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇది నేను ఊరూరా చెప్పా ప్రజల భూములు కొట్టేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా? అని నిలదీశారు.

ప్రజలు స్పష్టంగా తీర్పు ఇచ్చారు మాకు అధికారం ఇచ్చారు అన్నారు. గత ప్రభుత్వంలో చట్టాలని ఉల్లంఘించి, టీడీపీ కార్యకర్తలను ప్రజలను ఇబ్బంది పెట్టారు. వాళ్లని మాత్రం వదిలిపెట్టను అని వార్నింగ్ ఇచ్చారు మంత్రి నారా లోకేష్ జోగి రమేష్ కుమారుడు ఏం చేశారు? ప్రజలు తెలుసుకోవాలన్న ఆయన అగ్రిగోల్డ్ భూముల పత్రాలకు ఫేక్‌డాక్యుమెంట్ సృష్టించి ఆ భూములను అమ్మేశారు. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోకూడదా? అని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఇసుక పాలసీపై కూడా యాక్షన్‌తీసుకుంటాం అన్నారు. లిక్కర్ స్కాంపై కూడా చర్యలు తీసుకుంటాం అన్నారు. అడ్డగోలుగా ప్రజలు భూములు దోచేస్తూ ఉంటే , మేమేం పట్టించుకోకూడదా అని ప్రశ్నించారు .నేను పాదయాత్రచేసే సమయంలో రెడ్‌బుక్ పట్టుకుని, ప్రతి ఊర్లో తిరిగి మాట్లాడాను చట్టాలను ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకుంటానని అందుకే ప్రజలు మాకు అదుభతమైన విజయాన్ని ఇచ్చారని తెలిపారు. మరోవైపు జగన్ సైకోనే కాదు ఫేక్ కూడా అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్ విగ్రహందగ్గర ఏమైంది? అని ప్రశ్నించిన మంత్రి లోకేష్ అంబేద్కర్ పేరు కంటే జగన్ పేరు పెద్దదిగా ఉంది. బాధపడిన దళిత యువకులు జగన్ పేరును పీకేశారు. కానీ ఒక ఇటుక విరుగలేదు. ఇంకేం కాలేదు. దానికి గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టింది ఎవరు జగన్ మోహన్ రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. పేరు పెట్టుకుంది ఎవరు? జగన్‌కాదా? మంత్రి నారా లోకేశ్ అని నిలదీశారు. తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవన్నారు.
ఇప్పటికే ప్రజా కోర్టు వారిని గద్దెదించి శిక్షించిందన్నారు.ప్రభుత్వం అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించిందన్నారు. ఇందుకు ప్రజాదరణ లభిస్తోంది. పేదవారికి పట్టెడు అన్నం పెట్టాలన్నా మహానేత నందమూరి తారక రామరావు ఇందుకు స్పూర్తి అన్నారు.

## పలువురు ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదలీ చేసింది.నిఘా విభాగం ఎస్పీ సత్య ఏసుబాబును పోలీసు హెడ్ క్వార్టరులో రిపోర్టు చేయాలని ఆదేశించింది. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న గరుడ్ సుమిత్‌సునీల్‌కు గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా పోస్టింగ్ ఇచ్చింది. అనంతపురం ఎస్పీగా పి.జగదీశ్ నియమితులయ్యారు. ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా కేవీ మురళీకృష్ణను నియమించింది. విజయవాడ డీసీపీగా కేఎం మహేశ్వర్‌రాజు, గ్రౌహండ్స్ గ్రూపు కమాండర్‌గా సునీల్ షరాన్, గుంతకల్లు ఎస్ఆర్పీగా రాహుల్ మీనా,ఇంటిలిజెన్ ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్,చింతూర ఏఎస్పీగా పంకజ్ కుమార్ మీనా,పార్వతీపురం ఎస్‌డీపీవోగా అంకిత మహావీర్‌లను నియమించింది.మొత్తం 10 మంది ఐపిఎస్ అధికారులను ప్రభుత్వం బదలీ చేస్తే వారిలో అత్యధికు >>2

## 27న కేబినెట్ భేటీ

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం ఈ నెల 27న జరుగుతుంది. సచివాల యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉద యం జరిగే కేబినేట్ మీట్‌లో పలు అం శాలపై చర్చిస్తారు.అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభం,ఉచిత ఇసుకపాలసీ, అమరావతి పునః నిర్మాణం.పలు సంక్షేమపథకాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానం చేస్తారు.ఈ మంత్రిమండలి సమావేశానికి సంబంధించి ఆయా శాఖలనుంచి సమాచారాన్ని అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.

# సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ సీఎం చంద్రబాబునాయుడు రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో శుక్రవారం రాత్రి కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో కలుసుకున్నారు.ఈ సాయంత్రం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎయిర్‌పోర్టులో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కేంద్ర జలశక్తిశాఖా మంత్రి సీఆర్ పాటిల్‌ను అధికారిక నివాసగృహంలో కలుసుకున్నారు. పోలవరం నిర్మాణ పనులపై ఇరువురు మధ్య చర్చలు జరిగాయి.పోలవరం ప్రాజెక్టు వద్ద దెబ్బతిన్న దయాఫ్రం వాల్ స్దానే కొత్త వాల్ నిర్మాణానికి సంబంధించి విదేశీ నిపుణులు ఇచ్చిన నివేదికపై ఇరువురు మధ్య ప్రస్తావనకు వచ్చింది.డిజైన్ మార్చి దయాఫ్రం వాల్ నిర్మాణానికి సంబంధించి నిధుల కేటాయింపు, ప్రస్తుత అంచనాలకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్మాణానికి ఆర్థిక సహకారం గురించి కేంద్రమంత్రి పాటిల్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారు.రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం నిర్మాణంలో కేంద్రం అన్ని విధాలుగా చేయూతను ఇవ్వాలని కోరారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఏపీ,తెలంగాణాతో పాటు దక్షిణాది రాష్ట్రా లకు మంచి ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని కేంద్రమంత్రి పాటిల్ సీఎం చంద్రబాబుకు స్పష్టం చేసారు. ఈ జాతీయ ప్రాజెక్టును నిర్దిష్ట కాల వ్యవధిలో నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ బేటీలో కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు,అధికారులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో బేటీ అవుతారు.రాష్ట్ర రాజధాని అమరావతి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రంనుంచి మరింత సహకారాన్ని అందించే అంశాలతో పాటుగా ఇటీవల కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి రూ.15వేల కోట్లు కేటాయిం చినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలుపుతారు. ఆ తరువాత ఆయన కేంద్రహోంమంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కలు స్తారు. రాష్ట్రంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు నిధుల అభ్యర్ధించడంతో పాటు,ఈ రెండు నెలల్లో రాష్ట్రం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరిస్తారు.



### చంద్రబాబు నివాసంపై దాడి కేసు

## విచారణకు హాజరైన జోగి రమేష్

**మంగళగిరి,ఆగస్టు 16,ప్రభాతవార్త :** వైసీపీ నాయకులు జోగి రమేష్ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇంటిపై దాడికి సంబంధించిన కేసు విషయంలో విచారణకు శుక్రవారం గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ సర్కిల్ ఆఫీసుకు విచారణ నిమిత్తం వచ్చారు.సుమారు గంటసేపు పోలీసు అధికారులు ఆయన్ను పలుప్రశ్నలు వేసి కేసుకు సంబంధించిన విషయాలపై సమాచారం సేకరించారు.అనంతరం జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మాపై కక్ష సాధింపు చర్యలు సాగిస్తుందని అందులో భాగంగానే నాపైన నా కొడుకు పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలియజేశారు.ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహనరెడ్డిని తెదేపా నాయకులు దుర్భాషలా డుతుంటే నిరసన తెలియజేయడానికే వచ్చాను తప్ప మరో ఉద్దేశ్యంలేదని వివరించారు.ఫోన్ సిమ్ మార్చారని ఆరోపణపై ఆయన స్పందిస్తూ నేను యూత్ కాంగ్రెస్ నుంచి ఇదే ఫోన్‌నంబర్ >>2

# యేడాది చివరిలో మానవ రహిత గగన్‌యాన్




శుక్రవారం షార్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

### జి1 పేరుతో షార్ నుంచి ప్రయోగిస్తాం: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ భవిష్యత్‌లో ఎన్నో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు చేపట్టనుందని, అందులో భాగంగా ఈ ఏడాది చివర్లో గగన్‌యాన్ ముందస్తు ప్రయోగం జరుపుతున్నట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ చెప్పారు. శుక్రవారం ఆయన ఎస్ఎస్ఎల్‌వి డి3 ప్రయోగం తర్వాత శ్రీహరికోట సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో మీడియా సెంటర్లో మాట్లాడారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా మనుషులు అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేందుకు చేపట్టిన గగన్‌యాన్‌లో అంతకుముందు మానవులు లేకుండా కొన్ని ప్రయోగాలు జరిపి పరీక్షించాల్సి ఉందని, ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్‌లో ఈమానవ రహిత ప్రయోగం ఉంటుందన్నారు. శ్రీహరికోట నుంచే జి1 పేరుతో ప్రయోగం జరుపుతామన్నారు. అనంతరం మరిన్ని పరిశోధనల తర్వాత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపిస్తామని, ఇస్రో ప్రతి పరిశోధన వెనక శాస్త్రవేత్తల ఎనలేని కృషి ఉందని కితాబిచ్చారు. ఎన్నో మరెన్నో రాకెట్ల ప్రయోగాలు, కమర్షియల్ ఉపగ్రహాల ప్రయోగాలు చేపట్టడం కోసం ఇప్పటికే శ్రీహరికోటలో రెండు ప్రయోగవేదికలు ఉన్నాయని, తమిళనా >>2

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

-మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# పటిష్టమైన చట్టంతోనే కల్తీ కట్టడి

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలుఏమాత్రం ఫలించడం లేదు. దేశవ్యాప్తంగా రానురాను కల్తీ మాఫియా విజృంభించిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, కారంలో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందులో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ఇదిఅది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో, మందుల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కనపడుతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే కల్తీకి అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. దీన్ని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. చట్టాలను అమలు చేసి కల్తీ కాకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు జీతభత్యాల రూపంలో చెల్లిస్తున్నారు. కానీ నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కూడా లోపాలున్నాయి. ఈ కల్తీ మాఫియాదారులకు భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లో తగిన శిక్షలు లేవనే వాదనను కొట్టివేయలేం. కల్తీ చేసో, లేక నకిలీ వస్తువులు తయారుచేస్తూ పట్టుబడిన నిందితులను న్యాయస్థానాల ముందు హాజరు పరచకుండానే స్టేషన్ బెయిల్‌పై పంపించే వీలుండే సెక్షన్ 272 లాంటి వాటివల్ల నేరస్తుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఒకవేళ ఇవన్నీ తట్టుకొని నేరం రుజువైనా శిక్ష ఆరునెలలు జైలు, లేక యాభైవేల రూపాయల జరిమానాకుమించదు. దీనికితోడు ప్రత్యక్షంగా పట్టుబడినవారికి కూడా జైలుకు వెళ్లో, లేక జరిమానా చెల్లించో తిరిగివచ్చి మళ్లీ యధావిధిగా అదే కల్తీ దందాలను కొనసాగిస్తున్నారు. అయితే చట్టాల్లో మార్పులు తేవాలని, మరింత పదును పెట్టాలని ఏనాటి నుంచో చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. కల్తీల వల్ల మరణాలు సంభవిస్తే బాధ్యులకు యావజ్జీవ శిక్ష విధించాలని ఏడెనిమిది నెలల క్రితం కేంద్రానికి న్యాయసంఘం (లా కమిషన్) సిఫార్సు చేసింది. అయినా ప్రతిపాదనలు పరిశీలనలోనే కాలం గడిచిపోతున్నది తప్ప పటిష్టమైన చట్టంవైపు అడుగులు వేయలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీమానవ జీవనానికి సవాలుగా మారుతున్నది. భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. అంతా బహిరంగ రహస్యమే. అసలు స్వచ్ఛమైన సరుకులు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. ప్రధానంగా కల్తీ పాలద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధారిత సంస్థ సర్వేలో వెల్లడయింది. చక్కెర, గంజిపొడి, బియ్యం పిండి, గ్లూకోజ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్‌సోడా, వంటసోడా డిటర్జెంట్, మైలమన్ పొడి,నూనె తదితర పదార్థాలతో పాలను తయారు చేస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలంగా తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్ శాతం పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ పిండిని కలుపుతున్నారు. గతంలో 2008లో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలు తాగి మూడు లక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. అటు ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దేశ ప్రభుత్వం ఆనాడు పటిష్టమైన కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో మైలమన్ పిండి పొడిని కలిపినట్లు పరీక్షల్లో వెలవైంది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు టీకాలు ఇచ్చినపిదప పాలు పితకకూడదు.కానీ అవేమీ పట్టించుకోవడంలేదు. ఇలాంటి కారణాలెన్నో. పాలతో రకరకాల వ్యాధులబారిన పడుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులుకూడా ఏర్పడ్డాయి. దేశంలో విక్రయించే పాలల్లో అరవైశాతం పైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో దేశ సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏంచేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలెన్నో ఉన్నాయి. పాలే కాదు అన్నింటిలోనూ కల్తీ విస్తరించిపోతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలకు పదును పెట్టాల్సిన తరుణమిది. పొరుగునున్న చైనాతోపాటు బంగ్లాదేశ్, సింగపూర్ లాంటి దేశాల్లో పటిష్టమైన చట్టాలు అమలుపరుస్తున్నారు. నేర స్వభావం తీవ్రతను బట్టి చైనాలో మరణశిక్ష వేయడానికి కూడా వెనుకాడడం లేదు.యుకెలో ఆహార కల్తీ రుజువైన పక్షంలో విధించే జరిమానాలకు పరిమితిలేదు. ఇలా ఎన్నో దేశాలు ఈ కల్తీపై పటిష్టమైన చట్టాన్ని పెట్టి ఉక్కుపాదం మోపుతుంటే మనదేశంలో కాలం చెల్లిన పాత చట్టాలతో కల్తీకి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఇప్పటికైన పాలకులు ఈ విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. ఈ కల్తీకి మోకాలొడ్డకపోతే జాతి వినాశనానికే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది.

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు ఎమర్సన్

సంబంధి కాకపోయినప్పటికీ ఎవడు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు, అతడే గతి, అతడే ఆశ్రయం.



గిల్బర్ట్

# ఆచరణ సాధ్యంకాని చట్టాలెందుకు?

***భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారుతున్నది. ఇటీవల కాలంలో పదమూడు, పధ్నాలుగేళ్ల వయస్సులోనే ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. కేవలం ధూమపానం వల్లనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక రోగాల బారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి.***

**దామెర్ల సాయిబాబ**

మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాలను పారద్రోలే విషయంలో ఆరాటమే కానీ, త్రికరణశుద్ధిగా పోరాటం చేయడంలేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలకు మాదకద్రవ్యాలు తోడు కావడంతో దేశంలో కోట్లాది కుటుంబాలు చితికిపోతున్నాయని, లక్షలాది మంది మంచానికే పరిమితమై కృంగికృశించి మరణిస్తున్నారనే విషయంపాలకులకు తెలియంది కాదు. చట్టాలు చేస్తున్నారు, ఉపన్యాసాలు ఇస్తున్నారు కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. అందరిని ఎల్లకాలం మోసం చేద్దామనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజా అవసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చి ఆదరాభిమానాలు పొంది వారిహృదయాల్లో చోటు సంపాదించుకున్నవారు చిరస్థాయిగా మిగిలిపోతారు. మాదకద్రవ్యాల విషయంలో అటు కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎంత మంది అధికారులను నియమిస్తున్నా నిందితులను పట్టుకొని జైళ్లలో పెడుతున్నా అది ఏమాత్రం ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతున్నది. యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్లరూపాయల మత్తుపదార్థాలు పట్టుబడుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఏమాత్రం తక్కువ లేదు. ఇక మద్యం విషయంలో పాలకులు పైకి ఏమి చెప్తున్నా ఆదాయం కోసం ప్రోత్సహిస్తున్నారనేది కాదనలేని వాస్తవం. గతంలో దశలవారీగా తగ్గిస్తామని చెప్పుకున్న పెద్దలే అంచెలంచెలుగా పెంచుతున్నారు. ఒకనాడు కేవలం వందకోట్ల ఆదాయంతో ప్రారంభమైనమద్యం వ్యాపారం నేడు రెండు రాష్ట్రాల్లో కలిసి యాభై, అరవై వేల కోట్లకుపైగా చేరుకుంటున్నది. ఈ యేడాది తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం వస్తున్న ఇరవైఐదువేల కోట్లకు అదనంగా ఐదువేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయాన్ని పెంచుకోనున్నట్లు మొన్నటి బడ్జెట్ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా పరిణమించింది. ఇక మద్యం సరే. సారాను నిషేధించారు.కానీ ఏమాత్రం అమలవుతున్నది? మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండొచ్చు.కానీ సారా దొరకని గ్రామంలేదు.గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. ఈ అక్రమ సారాను నియంత్రించేందుకు పాలకులే చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యానికి అత్యంత హాని చేస్తున్నది ఈ చీప్ లిక్కరే. ముఖ్యంగా పేదల జీవితాలు ఈ చీప్ లిక్కర్‌తో చితికిపోతున్నాయి. లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. మద్యనిషేధం గురించి ఒకసారి గతంలోకి వెళ్లితే మద్యానికి బానిసై అనారోగ్యంపాలై కుటుంబాలకు కుటుంబాలే బజారునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచిమద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగానే స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత1947 అక్టోబరు ఒకటోతేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యాన్ని నిషేధించింది. అందులో భాగంగానే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మద్యనిషేధాన్ని విజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించడంలో, మరోకపక్క అక్రమ మద్యాన్ని తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారు. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటే ప్రజల్లో ఒక హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి ప్రభుత్వాలు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించాయి. కానీ 1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్య నిషేధం అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్య నిషేధం వల్ల రాష్ట్రప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయం కోల్పోతుందనే వాదనను లేవనెత్తి దశలవారీగా మద్యం వ్యాపారాన్ని విస్తరించారు. మధ్యలో ఒకటి,రెండు సందర్భాల్లో సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టినా అది ఎక్కువ రోజులు నిలువలేదు. మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యా నియంత్రించలేకపోతున్నారనేది అందరికీ తెలిసిందే. ధూమపానాన్ని నియంత్రించే విషయంలో కూడా పాలకులు విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్,గుండె జబ్బులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో వెల్లడయింది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారుతున్నది. ఇటీవల కాలంలో పదమూడు, పధ్నాలుగేళ్ల వయస్సులోనే ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. కేవలం ధూమపానం వల్లనే దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగు వేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయి. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లోఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం వివేకం అనిపించుకోదు. కానీ పాలకపెద్దలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోకుండా పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు ప్రయత్నాలకు దాదాపు మూడు దశాబ్దాల క్రితం నుంచే శ్రీకారం చుట్టారు. దీంతో బీడీ కార్మికులు, కాంట్రాక్టర్లు, అందరూ ఏకమై ఎదురుతిరగడం, ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సివచ్చింది. మళ్లీ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించారు. బహిరంగ ప్రదేశాలు అంటే ఏమేమీ వస్తాయో విశదీకరించారు. హోటళ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ఆడిటోరియంలు, ఆస్పత్రులు,ఆరోగ్య సంస్థలు వినోదకేంద్రాలు, న్యాయస్థానాలు, విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు, కాఫీ హౌస్‌లు, తదితరాలు బహిరంగ ప్రదేశాల పరిధిలోకి వస్తాయని వివరించారు. హోటళ్లు, కార్యాలయాలలో పొగ తాగేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసుకోవాలని కూడా స్పష్టం చేశారు. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యం కాదని అప్పట్లో బీహార్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు తేల్చి చెప్పేశాయి. మరికొన్ని రాష్ట్రాలు గడువును పొడిగించుకున్నాయి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నట్లు విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్దలోపంగా కొట్టొచ్చినట్లు కనపడింది. హోటళ్ల ముందు, కార్యాలయాల ముందు రోడ్లపైకి వచ్చి తాగితే ఈ చట్టం ఏమీ చేయలేదని ధూమపాన ప్రియులు అంటున్నారు. చట్టం అయితే చేశారు కానీ దాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. అంతా అయోమయ పరిస్థితి. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకుసాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధి ఉండే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను,వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒక పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఆచరణ సాధ్యంకానీ అమలు చేయలేని చట్టాలు చేస్తే పాలకులు నవ్వులపాలౌతారు. ●

## ఒక్క మాట

# అధిక ధరలతో అప్పులపాలవుతున్న ప్రజలు

**జోస్యుల వేణుగోపాల్**

బియ్యం, పప్పు,ఉప్పులతోపాటు నిత్యావసర వస్తువుల ధరలన్నీ చుక్కలనంటుతున్నాయి. కూరగాయలు కొనే పరిస్థితి లేదు. నలుగురు ఉన్న కుటుంబానికి నెలకు వెచ్చాలకే సుమారు పదివేల రూపాయలు ఖర్చుపెట్టాల్సివస్తోంది. ఇంకా అద్దె, కరెంటు, వగైరా ఖర్చులు అదనం. సంవత్సర కాలంలోనే జీవన వ్యయంరెట్టింపు అవుతోంది. ఇది ఏ ఒక్క దేశానికి పరిమితమైనది కాదు. ప్రపంచవ్యాప్తంగా ఇదేపరిస్థితి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలకు అనుబంధంగా పెరుగుతున్న రవాణా ఛార్జీలు, ముఖ్యంగా వంటగ్యాస్‌పైన మిగతా అన్ని సరుకులపైన ప్రభావాన్ని చూపుతున్నాయి. కొవిడ్ సమయంలో అనేక ఉత్పత్తి సంస్థలు మూతపడడం, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల్లో మెయింటినెన్స్ పెరుగుదలతో వారి ఉత్పత్తుల రేటు పెరుగుతున్నాయి. చాలాదేశాల్లో వాతావరణ అసమతుల్యంతో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాలలో ఆర్థిక వనరులన్నీ నాశనమై ఆ ప్రభావం మిగతా వాటిపై పడి అది ధరల దుర్భరమవుతోంది. మన దగ్గర ఉత్పత్తికాని విదేశీ వస్తువులపై విపరీతంగా పెరుగుతున్న దిగుమతి సుంకాలు మనకు భారం అవుతున్నాయి.అన్ని దేశాల్లో పెరిగిన ప్రభుత్వ యంత్రంగాల నిర్వహణ ఖర్చు సామాన్య ప్రజలకు గుదిబండలా మారింది. జీతాలు పెంచమని, ఉద్యోగాలు కల్పించమని జరిగే ఉద్యమాలు ఆస్థాయిలో ధరలు తగ్గించమనేందుకు జరగడం లేదు. అధిక ధరలవల్ల దేశఅభివృద్ధి రేటు మందగిస్తుంది. దేశ రాజకీయ భౌగోళిక పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఇనుము, ఉక్కు, ప్లాస్టిక్, వ్యవసాయం, ఇతరత్రా అన్ని రంగాల్లో పెరిగిన ఉత్పత్తి వ్యయంతో చిన్న పరిశ్రమల లాభాలు హరించుకుపోయి మూతపడుతున్నాయి. మనదేశంలో కూడా ఓడరేవులు, రైల్వేలు, రోడ్ల నిర్వహణ కోసం అధిక నిధులు కేటాయిస్తున్నా నిర్వహణ అమలులో అలసత్వంతో ఏయేటి కాయేడు నిర్మాణ వ్యయం పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని చోట్ల యుద్ధ వాతావరణం, మరికొన్ని చోట్ల ప్రకృతి విధ్వంసాలు, రాజకీయ ప్రేరేపిత కారణాలతోను, నష్టాలను చవిచూస్తున్న ప్రైవేట్‌రంగ వాళ్లు, పెట్టుబడులకు ముందుకు రాకపోవడం,డిమాండు సరిపడా ఉత్పత్తి జరగకపోవడం కూడా అధిక ధరలకు కారణం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ కారణంగా ఆగిపోయిన ప్రపంచవ్యాప్త సరఫరా ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.అంతర్జాతీయ మార్కెట్ల హెచ్చుతగ్గులవుతున్న బంగారం, వెండిధరలు,దేశాల్లోని రాజకీయ అధికార మార్పిడి సందర్భంలోను, విపరీతమైన హెచ్చుతగ్గులకు లోనవుతున్న షేర్ మార్కెట్లు దేశాల ఆర్థికవ్యవస్థను కృంగదీస్తున్నాయి.మొత్తం కలిపి సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారడానికి కారణమవుతున్నాయి. ఉత్పత్తి పెంచడానికి ధరలు తగ్గించడానికి ప్రభుత్వాలుఅంకుశంలా పనిచేసినప్పుడు మాత్రమే సామాన్యుడు బతగ్గలుగ్గుతాడు.టమాటాలు,ఉల్లిపాయల పప్పులు, నూనెలు,మాంసాహారాల ధరలకు నియంత్రణేఉండదు. ప్రపంచం మొత్తం ఆహారసంక్షోభం దిశగాపయనిస్తోందేమోననిపిస్తోంది. చాలాచాలనీ జీతాలతో నెట్టుకొస్తున్నవారు కొందరైతే ఆహారం కోసంఆకలికేకలు వేస్తున్నవారు మరికొందరు.ప్రభుత్వాలు ధరలు నియంత్రణ చేయలేనిఅశక్తతతో ఉన్నంతకాలం ఈ బ్లాక్ మార్కెటింగ్‌రేట్లతో జనమంతా భూలోక నరకంలోఉన్నట్లే. ●

# ప్రజావాక్కు



## దేవుని దర్శనాలు అందుబాటులో ఉండాలి

దేశవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిన దేవాలయాల్లో సామాన్యులు దైవదర్శనార్థం గంటల తరబడి లేదా రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. పేరుకు స్వయం పాలక వ్యవస్థలుగాకనపడుతున్నా మొత్తంవ్యవహారమంతా ప్రభుత్వాల కనుసన్నలలోనే జరుగుతుంది. 1933 దశకంలో సదుద్దేశ్యంతో ప్రారంభమైన ఈ పాలక మండళ్లు విస్తరించి దేవస్థానాల్లో అనేక మంది ఇఒలు, ఛైర్మన్‌లు, మెంబర్లు అధికారులు ఇలాఎన్నోవేల మందికిపూజాద్రవ్యాలు, ప్రసాదాల కొనుగోలు,హుండీలో సమర్పణల ఆదాయం ద్వారానే ఉపాధి కల్పిస్తున్నా సామాన్యుడికి మాత్రం దర్శనాన్ని ఒక పద్మవ్యూహంలా కఠినతరం చేస్తున్నారు. చాలా దేవాలయాల్లో ఆదాయం నుండి విద్య, వైద్యం కోసం సహాయ కార్యక్రమాలు చేపడుతున్నా దానికి కారణమైన భక్తులకుదైవ దర్శనభాగ్యానికి మాత్రం ప్రాధాన్యత లేదు. ఈ విషయాలన్నీ ఆలయ పాలకవర్గాలు గుర్తించకపోతే 'దేహమేరా దేవాలయం జీవుడే సనాతనదైవం' అని భక్తులు భావిస్తే దర్శనానికి వచ్చే పని ఉండదు.

-జి. వేణు, హైదరాబాద్

## గురువులకు బోధనేతర పనులొద్దు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గురుకులాలలో ఆధునిక సంస్కరణలను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. గురుకులాలలోని గురువులకు రాత్రి డ్యూటీలు, ఆదివారం డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలి. వీళ్లను కేవలం విద్యాబోధనకు మాత్రమే ఉపయోగించాలి. బోధనేతర పనులలోవార్డెన్, ఫిజికల్ డైరెక్టర్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఇతర పనులు చూసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. గురుకులాలలోపరిసరాలశుభ్రత, తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, తదితర వసతుల కల్పన గురించి పర్యవేక్షించాలి.

-రాపాక రవీందర్, జనగార్

## చర్యలు తీసుకోవాలి

వాయుకాలుష్యానికి, ఆత్మహత్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు అమెరికా పరిశోధకులు చైనాలో చేపట్టిన అధ్యయనంసూచిస్తుంది.చైనాప్రభుత్వ వాయుకాలుష్య నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడటం వల్లే బలవన్మరణాలుతగ్గుముఖం పట్టాయని పరిశోధకులు విశ్లేషించారు.ఇకనైనా ప్రభుత్వాలు మేల్కోవాలి.

-ఎన్. నాగేంద్ర, నాగర్ కర్నూల్‌జిల్లా

## నిరాశపరిచిన అథ్లెట్లు

తాజాగా ముగిసిన ఒలింపిక్స్‌లో పతకాలపరంగా చూస్తే నిరాశ కలిగిస్తోంది. కానీ ప్రదర్శన మాత్రం ఏమంత తీసికట్టుగా లేదు. పతకాలు అనుకున్నన్ని సాధించలేకపోయినా ప్రదర్శన మాత్రం గతంకంటే మిన్నగా ఉందని చెప్పొచ్చు. ఏడు ఈవెంట్‌లలో భారత అథ్లెట్లు నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతకాలు సాధించే అవకాశాలను కోల్పోయారు. గత ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన వారుఈసారి పతక వేటలో వెనుకబడ్డారు. ఈసారి కచ్చితంగా పతకాలు సాధిస్తారని అనుకున్న వారు కూడా నిరాశపరిచారు. దేశంలో 150కోట్లమంది జనాభా ఉన్నప్పటికీ పతకాలు సాధించలేకపోతున్నారు. వాస్తవానికి 150 కోట్లమందిలో ప్రతిభ ఉన్నవ్యక్తులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించలేకపోతున్నాయన్నది పలువురి అభిప్రాయం. ఈ విషయంలో మాత్రం చైనా,అమెరికా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలు భారత్ కంటే చాలా మెరుగ్గా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాన్, శ్రీకాకుళం

## ఆలోచించి మాట్లాడాలి

ఒక సీనియర్ నాయకుడు మాజీ మంత్రి కెటిఆర్ మహిళలను అవమానించడం దారుణం. ఆయన భారాసా ఓటమి నుండి చాలా ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. అందుకే ఆయన ఆవేశంలో నోరు జారారు. బస్సులో బ్రేక్ డాన్స రికార్డింగ్ డాన్సులు చేయండి అని మహిళలను ఉద్దేశించి నోరు జారారు. ఇది ఒక ఆవేశంలో వెలువడిన మాటనో లేదాఅహంకార ధోరణిలో అనడమో ఆయనకే తెలియాలి. దీనివల్ల మహిళల మనసులు గాయపడతాయి. పెద్ద పదవిలో ఉన్నవారు కూడా నోరు అదుపులో పెట్టుకోలేకపోవడం ఇటీవల కాలంలో పెరుగుతున్నాయి. ఈ విషయాన్ని మహిళ కమిషన్ సీరియస్‌గా తీసుకొని ఆయనపై సుమోటోగా ఆదేశించడం జరిగింది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్ల వినియోగం అసలు తగ్గడం లేదు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉన్నప్పటికీ వాటినే యధేచ్ఛగా వాడుతున్నారు. ఈ ప్లాస్టిక్ కవర్లను తిన్న మూగజీవాలు మృత్యువాతపడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో బట్టసంచులు, జూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియోగించే అలవాటు చేసుకోవాలి. ఈ తరహా బ్యాగుల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి.

-ఎం.రాజేష్‌కుమార్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆడపిల్లలపై ఆగడాలను ఆపేదెలా?

**డి.జె.మోహన్‌రావు**

మొన్న ఈ మధ్యన ఇరాక్ బాలికల వివాహ వయస్సును తగ్గించింది. ఇజ్రాయిల్ పిల్లలు చదివే పాఠశాల మీద బాంబుల దాడి జరిపింది. ఉక్రెయిన్ దేశంలో రష్యా కొనసాగిస్తున్న మారణహోమంలో ఎంతో మంది పిల్లలు అసువులు బాస్తున్నారు. మనదేశంలో పసిమొగ్గలపై అత్యాచారం జరిపి హత్య చేస్తున్నారు. మొన్న అన్నమయ్య జిల్లాలో బాలిక పరువు హత్యకు గురికాబడింది. ఇవన్నీ పిల్లలపై జరుగుతున్న ఆకృత్యాలే. ఈ దేశం, ఆ దేశం అనే బేధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా పిల్లలు హానికి, వివిధ రకాల హింసకు,అనేక రకాలుగా శారీరక, మానసిక హింసకు గురవుతున్నారు. ఇవి చూస్తే మనమున్నది ఆధునిక సమాజంలోనేనా? లేదా ఆటవిక సమాజంలోనా? అనే సందేహం కలుగుతుంది. నేటి పిల్లలే భవిష్యత్ నిర్మాతలని మనకు తెలియదా? లేదా తెలిసే చేస్తున్నామా? దేశాల మధ్య ఆధిపత్యపోరులో ఎక్కువగా బలవుతున్నది పిల్లలనేది కాదనలేని నిజం. లైంగిక వేధింపులు, దోపిడీ, అక్రమ రవాణా, అపహరణ ఇవి నేడు ప్రపంచవ్యాప్తంగా పిల్లలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రమాదాలు. ఈ మధ్యన ఇజ్రాయిల్ దేశం గాజా నగరంలో ఉన్న చాలా పాఠశాలల మీద దాడులు జరుపుతూనే ఉంది. దీని కారణనా అభమూ శుభమూ ఎరుగని పిల్లలు బలైపోతూనే ఉన్నారు. ఇది అంతర్జాతీయ యుద్ధ నియమాలను ఉల్లంఘన కిందకే వస్తుంది. 7అక్టోబరు 2023 నాటి నుండి నేటి వరకూ పాలస్తీనాలో సుమారు 21వేల మంది పిల్లలు చనిపోయారు. వందల మంది పిల్లలు భవనాల దిగువన శిథిలమైపోయారు. అనేకమంది గాయాలపాలయ్యారు. ఎంతో మంది వారి తల్లిదండ్రులకు దూరమయ్యారు. అలాగే ఉక్రెయిన్ మీద రష్యా కొనసాగిస్తున్న యుద్ధంలో కూడా సుమారు రెండు వేలకుపైగా పిల్లలు మరణించారు. ఇంకా సూడాన్ లాంటి దేశాల్లో అంతర్గత పోరులో చాలా మంది పిల్లలు బలైపోతున్నారు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణ ప్రాంతాలలో నివసిస్తున్న సుమారు మూడు కోట్లకుపైగా పిల్లలు అధికస్థాయి ఒత్తిడిని అనుభవిస్తున్నారు. తేలికపాటి నుండి మితమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉన్నారని, అదనంగా ఏడు లక్షల మంది పిల్లలు తీవ్రమైన మానసిక ఆరోగ్య రుగ్మతలకు గురవుతున్నారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. వీటి మూలాన వారు పాఠశాలలకు దూరమైపోతున్నారు. అనేకరోగాలకు దగ్గరవుతున్నారు.గాజాలో విద్యపూర్తిగా లేకపోవడంతో 625,000 మంది పిల్లలు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరూ పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఆహార అభద్రత లేదా అధ్వాన్నమైన సంక్షోభ స్థాయిలను ఎదుర్కొంటున్నారు. నిరంతర బాంబుదాడులు, ఆంక్షలు ఆహారం, నీటికి అత్యంత పరిమితమైన ప్రాప్యతతో పోషకాహార లోపం విపరీతమైన పెరుగుదలకు పరిస్థితులను సృష్టించాయి. గాజాలో దాదాపు అందరు పిల్లలు కరవు బారిన ఉన్నారు. ఈ జూన్ నాటికి ఉక్రెయిన్‌లో పిల్లలు నాలుగు విద్యాసంవత్సరాలు కోల్పోయారని దేశవ్యాప్తంగా దాదాపు ఒక పది లక్షలకుపైగా పిల్లలు అభద్రత కారణంగా



వ్యక్తిగతంగా నేర్చుకోలేకపోతున్నారని యూనిసెఫ్ తెలిపింది. ఉక్రెయిన్‌లోని దాడులు పిల్లల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును హానికరంగా ప్రభావితం చేశాయి. పిల్లల్లో సగం మంది నిద్రలేమి సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఐక్యరాజ్యసమితి బాలల హక్కులు పుస్తకాల్లో తప్ప నిజజీవితంలో మాత్రం అమలవడం లేదు. అంతర్జాతీయ స్థాయిలో పిల్లల కోసం అనేక సంస్థలు ఉన్నా ఏమి లాభం? కేవలం చర్చించడానికి నీతులు చెప్పడానికి మాత్రమే ఉన్నాయా? ఈ విషయాలన్నీ పెద్దన్న దేశానికి తెలియదా? లేదా వాళ్లకు తెలిసే జరుగుతుందా?నిజాలు బహిరంగ రహస్యాలే. ఇరాక్ దేశంలో బాలికల కనీస వివాహ వయస్సును తొమ్మిది సంవత్సరాలకు తగ్గించాలని అక్కడ ప్రభుత్వం భావిస్తోంది. దేశ పర్సనల్ స్టేటస్‌లాను సవరించాలని ఇరాక్ న్యాయ మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన ఈ వివాదాస్పద బిల్లు ప్రయత్నిస్తోంది. జులై చివరిలో చట్టసభల సభ్యుల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు రావడంతో ప్రతిపాదిత మార్పులను పార్లమెంటు ఉపసంహరించుకుంది. ఛాంబర్లో గణనీయమైన ఆధిపత్యం ఉన్న ప్రభావవంతమైన షియా కూటముల మద్దతు పొందిన తరువాత ఆగస్టు 4న జరిగిన సెషన్లో ఈ బిల్లు తిరిగి కనిపించింది. ప్రస్తుతం 1959 పర్సనల్ చట్టం ప్రకారం బాలికల చట్టబద్ధ వివాహ వయస్సు 18యేళ్లుగా ఉంది. ఇరాక్‌లో రాచరికం పతనమైన తరువాత ఈ చట్టం కుటుంబ విషయాలను నిర్ణయించే అధికారాన్ని మత పెద్దల నుండి ప్రభుత్వానికి, దేశంలోని న్యాయవ్యవస్థకుమార్చింది. ఇరాక్‌లో 28శాతంమంది అమ్మాయిలకు 18 యేళ్లు నిండకముందే పెళ్లిళ్లు అయ్యాయని యూనిసెఫ్ తెలిపింది. ప్రతిపాదిత బిల్లులో వివాహం,విడాకులు, పిల్లల సంరక్షణవంటి కుటుంబ విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని మతపరమైన అధికారులు లేదా పౌర న్యాయ వ్యవస్థలో ఒకదాన్ని ఎంచుకోవడానికి పౌరులను ఈ బిల్లు అనుమతిస్తుంది. ఈ ప్రతిపాదిత బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఇప్పటికే నిరసనలు చేపట్టారు.ఇది వారసత్వం, విడాకులు, పిల్లలసంరక్షణ వంటిరంగాలలో హక్కులను వారిస్తుందని విమర్శకులు ఆందోళన చెందుతున్నారు. మహిళా హక్కుల న్యాయవాదులు ఈ బిల్లు ఆమోదించినట్లయితే 'బాలఅత్యాచారాలను చట్టబద్ధం చేసినట్లేనని' మహిళా హక్కుల న్యాయవాదులు ఆందోళనచెందుతున్నారు. ఈ మార్పు మహిళల హక్కులకు భంగంకలిగిస్తుందని, దేశంలోని పితృస్వామ్య సమాజంలో బాల్యవివాహాలు పెరగడానికి దారితీస్తుందని హక్కుల న్యాయవాదులు హెచ్చరిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈ చట్టాన్ని సమర్థించే పురుష ఎంపిలు మైనర్‌ని పెళ్లి చేసుకోవడంలో తప్పుఏముందని అడుగుతున్నారు. మనదేశంలో జాతీయ నేర గణాంక సంస్థ ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం గతరెండేళ్లలో భారతదేశంలో పిల్లలపై నేరాలు62శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా 2020లో చిన్నారులపై నేరాలకు సంబంధించి 1.28 లక్షల కేసులు నమోదు చేయగా 2022లో 1.62 లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. ప్రతిలక్ష మంది పిల్లల జనాభాకు నమోదైన నేరాలరేటు 2021లో 33.6తోపోలిస్తే 2022లో 36.6గా ఉంది.నివేదిక 2022లో 83,350 మందిపిల్లలు తప్పిపోయారు.వీరిలో 20,380మంది బాలురు, 62,946 మంది బాలికలు కాగా 24మంది ట్రాన్స్‌జెండర్లు.ఇప్పటికీ 2,946మంది బాలికల ఆచూకీతెలియడం లేదు. 2021లో తప్పిపోయిన పిల్లల సంఖ్య 77,535 నుండి 2022లో 7.5 శాతం పెరిగింది. పోక్సో చట్టం అమలులో ఉన్నా నేరాలు తగ్గడం లేదు. బాలికలపై జరుగుతున్న హత్యాచారాల కారకులను తక్షణమే శిక్షించాలి. శిక్షలు ఎలా ఉండాలంటే పిల్లలపై హింస జరపాలంటే భయం వేయాలి. ●

# ఆందోళనలతో బెంగాల్ ఉక్కిరి బిక్కిరి

## లేడీ డాక్టర్ హత్యాచారంపై రోడ్డెక్కిన అధికార, ప్రతిపక్షాలు

**కోల్‌కతా, ఆగస్టు 16:** కోల్‌కతాలోని ఆర్‌జికర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై జరిగిన దారుణ ఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి ఆ తర్వాత హత్య చేయడంపై బెంగాల్ నుంచి ఢిల్లీ వరకు నిరసనలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలికి న్యాయం చేయాలని ఎక్కడికక్కడ సమ్మెలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలని ఎక్కడికక్కడ సమ్మెలు, భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. బాధితురాలికి న్యాయం చేయాలనే డిమాండ్ ప్రతి ఒక్కరి నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తోంది. మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారపక్షంతో పాటు ప్రతిపక్షాలు, వైద్యులు ఆందోళనబాట పట్టారు. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో బాధితురాలికి న్యాయం జరగాలనేది మొదటి డిమాండ్‌గా వినిపిస్తోంది. అన్ని ఆసుపత్రుల్లో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు భద్రత కల్పింఆచలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. చనిపోయిన వైద్యురాలి కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించి ఈ విషయంలో సత్వరమే న్యాయం






చేయాలనే డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. మరోవైపు సెంట్రల్ హెల్త్‌కేర్ ప్రొటెక్షన్ యాక్ట్‌ని తీసుకురావాలని వైద్యులు కోరుతున్నారు. కోల్‌కతా ఆసుపత్రిలో జరిగిన దారుణ ఘటనపై ప్రతిపక్షాలు మమత ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నాయి. మమత ప్రభుత్వంపై బిజెపి నిరంతరం నిరసనలు తెలుపుతోంది. మరోవైపు నిందితులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే ఆసుపత్రిని ధ్వంసం చేశారని బెంగాల్ బిజెపి అంటోంది. ఇక్కడ అక్కాచెల్లెళ్లు, కూతుళ్లకు భద్రత లేదని, సాక్ష్యాలను తారుమారు చేయకుండా ఆర్‌జికర్ ఆసుపత్రిలో కేంద్ర బలగాలను మోహరించాలని బిజెపి నాయకుడు సువేందు అధికారి కేంద్ర హోంకార్యదర్శి అజయ్ భల్లాకు లేఖ రాశారు. ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ సిఎం మమత మాట్లాడుతూ తాను సిఎంగా విద్యార్థులను నిందించడంలేదన్నారు. సిపిఎం, బిజెపి కలిసి బెంగాల్‌లో విధ్వంసం సృష్టిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన చాలా దురదృష్టకమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ బెంగాల్‌లో జరిగిన ఘటన మానవత్వానికి సిగ్గుచేటని అభివర్ణించారు. ఆయన ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తాను విన్నది చూశానని చెప్పాడు. చట్టాన్ని కాపాడే వారే ఈ కుట్రలో భాగస్వాములయ్యారన్నారు.

బెంగాల్‌లో తల్లులకు, కూతుళ్లకు రక్షణలేదని, దీనిని మొదటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ జరుపుతోంది. గతంలో ఈ కేసును కోల్‌కతా పోలీసులు విచారించారు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ మొత్తం కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించారు. కోల్‌కతా పోలీసుల నుంచి అన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్న తర్వాత, సిబిఐ తన దర్యాప్తును ప్రారంభించింది. బాధితురాలికి న్యాయం చేసేందుకు సిబిఐ మూడు వేర్వేరు బృందాలను ఏర్పాటు చేసి, వివిధ కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తోంది.





### హిందూ మైనార్టీల రక్షణ, భద్రతకు

# కట్టుబడి ఉన్నాం

### ప్రధాని మోడీకి హామీ ఇచ్చిన బంగ్లా సారథి యూనస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** తమ దేశంలో నివసిస్తున్న హిందువులు ఇతర అన్ని మైనార్టీ వర్గాలప్రజల రక్షణ,భద్రతకు ఆదేశ చీఫ్ అడ్వయిజర్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ హామీ ఇచ్చారు. శుక్రవారం ప్రధానిమోడీతోజరిగిన టెలిఫోన్ సంభాషణలో ఆయన మాట్లాడుతూ తమ దేశంలో నివసిస్తున్న అందరూ సమానమేనని, వారుకూడా తమ ప్రజలేనని, వారి భద్రత, రక్షణకు పూర్తి హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ముందురోజు జరిగిన పంద్రాగస్టు సందేశంలో ప్రధానిమోడీ బంగ్లాదేశ్‌లో హిందువులు, మైనార్టీలపట్ల జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తంచేసారు. 140కోట్ల భారతీయులు బంగ్లాదేశ్‌లోని మైనార్టీ వర్గాల భద్రతపై ఆందోళన చెందుతున్నారని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై పీఎంఒ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రొఫెసర్ మహ్మద్‌యూనస్ నుంచి టెలిఫోన్ కాల్ అందుకున్నాం. ఇరువురు ప్రస్తుత పరిస్థితిపై చర్చలు జరిపాం. ప్రజా స్వామ్యయుతమైన, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని కూడా మోడీ హామీ ఇచ్చారని పిఎంఒ కార్యాలయం ప్రకటన జారీచేసింది. అంతేకా కుండా మహ్మద్‌యూనస్ కూడా బంగ్లాదేశ్‌లోని మైనార్టీల రక్షణకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారని ప్రధానిమోడీ తన ఎక్స్‌పోస్ట్‌లో వివరించారు. ఇటీవలి జరిగిన హింసాకాండలో మైనార్టీల ఆస్తులు ధ్వంసం, వారిపై దాడులు చేసిన వారిని ఉపేక్షించబోమని కఠినంగా శిక్షిస్తామని యూనస్ కూడా అన్నారు. హిందూస్ ఉంటున్న ప్రాంతాలను పర్యటించి ఢాకేశ్వరి దేవాలయానికి వెళ్లినయూనస్ హిందువులతో చర్చలు జరిపారు. హిందువులు, ఇతర మైనార్టీలపై ఇప్పటికీ దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఈసందర్భంగా వారు యూనస్‌కు వివరించారు. భారతీయ సాంస్కృతిక కేంద్రాన్ని ధ్వంసం చేసారని, అనేక హిందూ సంస్థలను విధ్వంసానికి గురిచేసారని ఇస్కాన్ మందిరం కూడా ధ్వంసం అయిందన్నారు.

రెండు రోజులక్రితమే బంగ్లాదేశ్ ఆర్మీ సిబ్బంది, మైనార్టీ హిందూ వర్గాలమధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఒక హిందూ కుటుం బం తమ కుటుంబసభ్యులు అదృశ్యం అయ్యా రని పోస్టర్లతో నిరసన ప్రదర్శన చేసింది. జమునా ప్రభుత్వ అతిథిగృహం బయట ఈ ధర్నాలు నిర్వహించింది. 15 ఏళ్లపాటు బం గ్లాదేశ్‌ను యధేచ్ఛగా పాలించిన హసీనా ఉవ్వె త్తున ఎగిసిన కోటా మంటలతో రాజీనామా చేసి వైదొలిగారు. రిజర్వే షన్ల ఆందోళన ముసుగులో ఉగ్రవాదులు చొర బడ్డారని ఇప్పటికీ ఆమె ఆరోపిస్తూనే ఉన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పాల్గొన్న అమ రులు, సైనికుల కుటుంబాలకు 30శాతం రిజర్వే షన్లు ప్రకటించడంపైనే విద్యార్థులు ఆందోళన లేవనెత్తారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్లు కుదించినా కూడా ఆందోళన ఎక్కడా సద్దుమణగలేదు.



# మూడు విడతల ఎన్నికల నిర్వహణ విడ్డూరం

## ఎన్నికల సంఘం నిర్ణయంపై మాజీ సిఎం ఓమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించడంపై మాజీ సీఎం ఓమర్ అబ్దుల్లా తీవ్ర ఆక్షేపణ వ్యక్తంచేసారు. 1987-88 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తోందని, అయినా కూడా మేం ఎన్నికలకు సిద్ధమేనని పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీచేసేందుకు సమాయత్తం అయిందని ఆయన అన్నారు. దశాబ్దకాలం తర్వాత అయినా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తున్నారని, ఈనిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్నదని కనీసం ఇప్పటికయినా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండురోజుల ముందు ఇంటెలిజెన్స్ చీఫ్ దగ్గర్నుంచి సీనియర్ పోలీస్ అధికారులు అందరినీ బదిలీలు చేయడంతో ఎన్నికల నిర్వహణపై ఓమర్ అబ్దుల్లా సందేహాలు వ్యక్తం చేసారు. ఈ బదిలీలు కేవలం బిజెపి ప్రయోజనాల కోసమేనని అన్నారు. జమ్ముకాశ్మీర్ పాలనాయంత్రాంగం స్వాతంత్ర్య దినోత్సవం రోజున విధులకు రావాలని ఉత్తర్వులు జారీ చేసినపుడే తనకు అనుమానం వచ్చిందని, సామూహిక బదిలీలపై ఎంతమాత్రం బయటకు పొక్కకుండా లీక్ అవకుండా అంతా గోప్యంగా చేసారని అన్నారు. బిజెపి నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ తన పార్టీ,ఎన్డీయే మిత్ర పక్షాల మేలు కోరి ఇదంతా చేసారని ఆయన ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బదలీలు జరిగాయని, వాటిని వెంటనే నిలిపివేయాలని కోరారు. ప్రధాన పార్టీలకు సెక్యూరిటీ కల్పించడంపైనా ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. కొన్నింటికి తొలగించారని, మరికొన్ని పార్టీలకు తగ్గించారని వెంటనే యధావిధిగా పునరుద్ధరించాలనికోరారు. గడచిన నాలుగునెలల్లో ఉగ్రవాదం మరింతగా పెరిగిందని, ఇపుడు ఎన్నికల తరుణంలో కేంద్రం మరింతగా భద్రతను పెంచాల్సినఅ వసరం ఉందని అన్నారు.

**ఎన్నికలు స్వాగతించిన జమ్ముకాశ్మీర్ బిజెపి**

జమ్ముకాశ్మీర్ బిజెపి ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్ మాట్లాడుతూ ఎన్నికల తేదీలు స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్‌షాల ఆధ్వర్యంలో జమ్ముకాశ్మీర్ ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రజలకు ప్రధాని మోడీపై ఎంతో నమ్మకం ఉందన్నారు. బిజెపి ఈ ఎన్నికల్లో పోటీచేసి గెలుస్తుందన్న ధీమాను వ్యక్తం చేసారు. కాగా గత ఏడాది డిసెంబరులోనే సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి డెడ్‌లైన్ విధించింది. సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 370వ అధికరణం రద్దును సవాల్‌చేస్తూ ఒకటి, జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం మరో పిటిషన్ దాఖలయిన సంగతి తెలిసిందే. ఎక్కువ సంఖ్యలో దాఖలయిన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.అలాగే కొన్ని వారాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన తరుణంలో లడక్‌కు కేంద్ర పాలితప్రాంతం చేసే నిర్ణయాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్థించింది.

## మహావికాస్ అఘాడి సిఎం అభ్యర్థిని ప్రకటించాలి

### శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే

**ముంబయి, ఆగస్టు 16:** ఈ యేడాది చివరిలో జ రిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష మహా వికాస్ అఘాది (ఎంవిఎ) సన్నద్ధమవుతున్నది. ఏక్‌నాథ్ షిండే సర్కారుపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను సొమ్ముచేసుకొని అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు సిఎం అభ్యర్థిని ప్రకటించి




ఆపై ప్రచా రానికి శ్రీకారం చుట్టాలని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే విపక్ష కూటమికి పిలుపు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపి ప్రకటించే సిఎం అభ్యర్థికి తమ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని ఠాక్రే స్పష్టం చేశారు. ఎంపిఎ సమావేశంలో ఠాక్రే ఈ విషయాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ ఎన్నికల్లో ఎంవిఎ పోరాడుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎంవిఎ సిఎం అభ్యర్థిని ప్రకటించాలని, పృథ్వీ రాజ్ చవాన్ లేదా శరద్‌పవార్ సిఎం పదవికి వారి ప్రతిపాదనలు ప్రకటిస్తే వారికి తాము బేషరతుగా మద్దతిస్తామని ఠాక్రే స్పష్టం చేశారు. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి సిఎం అభ్యర్థిని ప్రకటించాలనే పద్ధతిని గతం నుంచి అనుసరించడం జరుగుతున్నదని చెప్పారు. గత కూటముల్లోనూ తాము ఇదే ఫార్ములా అనుసరించామని గుర్తు చేశారు. పార్టీ గుర్తును ఏక్‌నాథ్ షిండే శివసేన దక్కించుకోవడంపై ఠాక్రే స్పందిస్తూ వారు నా 'విల్లుబాణం' చిహ్నాన్ని దొంగిలించినా, నేను వారి వెన్నులో మంట పెట్టడానికి 'లైటింగ్ టార్చ్'ను గుర్తుగా తీసుకున్నానని చెప్పారు.



# మహారాష్ట్రలో మహిళల ఖాతాల్లోకి రూ.1500

## 'లడ్కీ, బహెనా యోజన' కొత్త పథకం ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

**ముంబయి, ఆగస్టు16:** మహారాష్ట్రలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి శివసేన ఎన్సీపి కూటమి ప్రభుత్వం మహిళలకు శుభవార్తను చెప్పింది. ముఖ్యమంత్రి లడ్కీ బహెన యోజన కింద నెలకు రూ.1500 అకౌంట్లలో వేసే కొత్త పథకాన్ని శనివారం నుంచే అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా ప్రకటించారు. అయితే అర్హులైన మహిళలు ఇప్పటికే బ్యాంక్ అకౌంట్ వెరిఫై చేయించుకున్నవారికి రెండు నెలలకు కలిపి ఒకేసారి ఖాతాల్లో రూ.3 వేలు వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కోటిమందికిపైగా మహిళలకు ఆర్థిక సహకారం అందించేందుకు షిండే సర్కార్ ఈ ముఖ్యమంత్రి లడ్కీ బహీన్ యోజనను తీసుకువచ్చింది. మహారాష్ట్రలో నివసించే మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే మహిళల శాశ్వత నివాసం మహారాష్ట్ర అయిఉండాలి. ఈ పథకం కింద 21 ఏళ్ల నుంచి 65ఏళ్ల వయసు మధ్య ఉన్న మహిళలు అర్హులు. పెళ్లి అయిన మహిళలు, పెళ్లికాని వారు, భర్త విడిచిపెట్టిన వారు, విడాకులు తీసుకున్న వారు, నిరుపేద మహిళలు అర్హులు. దరఖాస్తుదారుల పేరు మీద ఏ బ్యాంకులోనైనా అకౌంట్ కలిగి ఉండాలి. దరఖాస్తుదారుల కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.2.5 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదు. పథకం దరఖాసునతకు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, బ్యాంక్ అకౌంట్, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, వయసు ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రం, ఓటర్ ఐడి కార్డు ఉండాలి. కుటుంబ ఆదాయం రూ.2.5 లక్షలకు మించి ఉండకూడదు. మహిళ కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే అర్హతకు అనర్హులు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి రిటైర్మెంట్ పెన్షన్లు పొందేవారు ఇందుకు అర్హులు కారు. ప్రస్తుత, మాజీ ఎంపి, ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు కూడా ఈ పథకం కిందకు రారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్, బోర్డు మెంబర్ కుటుంబసభ్యులు, ట్రాక్టర్ మినహా ఇతర 4 చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకం కిందకు రారు. ముఖ్యమంత్రి లడ్కీ బహీన్ యోజన కింద అప్లై చేసుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒక యాప్‌ను తీసుకువచ్చింది. నారీ శక్తి దూత్ యాప్‌లో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. ఆండ్రాయిడ్, ఐఒఎస్ డివైజ్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్లే స్టోర్, యాప్ స్టోర్‌లలో ఈ నారీ శక్తి దూత్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చారు.

## ఇక ప్రతి నెలా 'కిసాన్ కీ బాత్' శివరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించేందుకు ఇకపై ప్రతి నెలా రేడియోలో కిసాన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. జాతీయ తెగుళ్ల నిఘా వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. కిసాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా వ్యవసాయ మంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరిస్తారని తెలిపారు. తగు అవగాహన లేకపోవడంతో రైతులు ఇష్టం వచ్చినట్లు క్రిమిసంహారక మందులు వాడుతున్నారని, దీనిపై చైతన్యం కలిగించాల్సి ఉందని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రాల నిర్వహణను మరింత మెరుగుపరిచి రైతులకు అందుబాటులోకి తేవాల్సి ఉందన్నారు.




## పాలస్తీనియన్ల వీసాలు తిరస్కరించిన ఆస్ట్రేలియా..

**సిడ్నీ, ఆగస్టు 16:** పది వేలమంది పాలస్తీనియన్లు గత 10నెలలుగా వీసాకు దరఖాస్తు చేసుకున్నారని ఆ దేశ హోంమంత్రి టోని బుర్కో పేర్కొన్నారు.ఇజ్రాయెల్-గాజా మధ్య జరుగుతున్న యుద్ధంలో వేలాదిమంది పాలస్తీనీయులు మరణించారు.కొంతమంది శరణార్థులుగా పునరావాసం కోరుతూ పలు దేశాలకు వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాకు చేరుకున్న వీసా దరఖాస్తులు ఎక్కువ తిరస్కరణకు గురవుతు న్నాయని తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ పౌరులు వీసాలు ఆమోదం పొందటం గమనార్హం. ఇప్పటివరకు 10 వేల మంది పాలస్తీనియన్లు ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకున్నారని ఆ దేశ హోం శాఖ మంత్రి టోనీ బుర్కో పేర్కొన్నారు. మీడి యా సంస్థ కథనం ప్రకారం 10,033 మంది పాలస్తీనియన్లు ఆస్ట్రేలియా వీసాకు దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 2,922 వీసాలు ఆమోదంపొందగా 7,111తిరస్కరణకుగురయ్యాయి. ఇక ఇజ్రాయెల్ పౌరుల వీసాల్లో 235 తిరస్కరించగా, 8,646 ఆమోదం పొందాయి. ఇటీవల ఆస్ట్రేలియా సంకీర్ణ పార్లమెంటు సభ్యులు నిర్వహించిన సమావేశంలో హమాస్‌కు మద్దతు ఇవ్వటంలేదని నిర్ధారించాలనుకున్నారు. గాజా నుంచి వచ్చే వీసా దరఖాస్తుల మూల్యాంకనాన్ని కఠినతరం చేయాలని నిర్ణయించారు. పాలస్తీనియన్ల ప్రవేశం జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని ఆ దేశ ప్రతిపక్షనాయకుడు పీటర్‌డటన్ ఆ సమాశంలో పేర్కొన్నారు.

## కెబిసిలో 'సంజూ శాంసన్‌పై ప్రశ్న.. రెండు లైఫ్‌లైన్‌లు వాడినా నిష్ఫ్రయోజనం

**ముంబయి, ఆగస్టు 16:** 'కౌన్ బనేగా కరోడ్ పతి' కార్యక్రమం ఎన్నో సీజన్లుగా ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొంటుంది. వ్యా ఖ్యాతగా అమితాబ్ బచ్చన్ తనకంటూ ప్రత్యే కముద్ర వేసుకున్నారు. కాగా 'కౌన్ బనేగా కరోడ్‌పడి 16' తాజా ఎపిసోడ్‌లో పోటీదారు రామ్‌కిషోర్ పండిట్‌ను అమితాబ్ రూ. 80,000 విలువైన క్రికెట్ సంబంధిత ప్రశ్న అడిగారు. దీనికి ఆయన రెండు లైఫ్‌లైన్లు విని యోగించుకున్నప్పటికీ సమాధానం చెప్ప లేక పోవడంతో పోటీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. '2024లో ఐపిఎల్ కెప్టెన్‌లుగా ఉన్న ఈ ఆట గాళ్లలో భారత్ కోసం ఎన్నడూ టెస్ట్ మ్యాచ్ ఆడనివారుఎవరు? అని అడిగారు. ఆప్షన్ గా ఎ-శ్రేయస్ అయ్యర్,



బి-హార్దిక్ పాండ్య, సి- సంజు శాంసన్, డి-రిషబ్ పంత్ ఇచ్చారు. దీనికి రామ్ కిషోర్ ఆడియన్స్ పోల్ ఉపయో గించు కున్నా సమాధానం చెప్పకపోవడంతో అమితాబ్ మరో లైఫ్‌లైన్ ఫోన్ ఎ ఫ్రెండ్, డబుల్ డిప్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పోటీదారు ఇందులో స్నేహితుడికి కాల్ చేసే ఆప్షన్‌ను ఎంచుకున్నారు. అయినా సమాధానం తెలియకపోవడంతో డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఎం చుకొని ఎ-శ్రేయస్ అయ్యార్ పేరును స మాధానంగా ఎంచుకున్నారు. కానీ కంప్యూటర్ స్క్రీన్ అది తప్పుడు సమాధానం అని చెప్ప డంతో అతడు రూ.80వేలను కోల్పోవాల్సి వచ్చింది. రెండు లైఫ్‌లైన్లు ఉపయోగించుకున్నా ఫలితం లేకుండాపోయింది. సరైన సమాధానం సి-సంజు శాంసన్ అని బిగ్ బీ తెలిపారు. ఐపిఎల్‌లో రాజ స్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న సంజు టీమ్ ఇం డియా తరఫున ఇంకా టెస్టు ల్లోకి అరంగేట్రం చేయలేదని వివరించారు.

## థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా పేటోంగ్టార్న్ ఎన్నిక

**బ్యాంకాంక్,ఆగస్టు 16 :** మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర కుమార్తె పేటోంగ్టార్న్ థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్ పదవి నుంచి దిగిపోవడంతో 37 ఏళ్ల పెటోంగ్టార్న్ అభ్యర్థిత్వానికి పాలక ఫ్యూ థాయిపార్టీ నేతలు, సంకీర్ణ భాగస్వాములు మద్దతు ప్రకటించాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్లమెంట్ ఓటింగ్ ద్వారా ఆమె అభ్యర్థిత్వం ఖరారైంది. దీంతో థాయ్‌కి రెండో మహిళా ప్రధానిగా ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. అదే విధంగా షినవత్ర కుటుంబం నుంచి మూడో ప్రధానిగా, దేశంలో అతిపిన్న ప్రధానిగా కూడా పెటోంగార్న్ రికార్డు యుంగ్లక్ షినవత్ర ప్రధాని బాధ్యతలు నిర్వర్తిం చారు. వారి తర్వాత ఆ కుటుంబం నుంచి తక్సిన్ కుమార్తె థాయ్‌లాండ్ ప్రధానిగా ఎన్నికయ్యారు.

కాగా, థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం తీర్పు ఈ దేశ రాజ కీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. నైతిక ఉల్లం ఘనలకు పాల్పడిన 62ఏండ్ల ప్రధాని స్రెట్టా థా విసిన్‌ను తక్షణం పదవి నుంచి తొల గిస్తూ న్యాయస్థానం ఇప్పుడు మరో సంచలన తీర్పును ప్రకటించింది.

# ట్రంప్ ప్రచారానికి సీక్రెట్ సర్వీసెస్ ప్రత్యేక భద్రత

**వాషింగ్టన్, ఆగస్టు 16 :** అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై ఇటీవల జరిగిన దాడి నేపథ్యంలో సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు అంతర్జాతీయ మీడి యాలో కథనాలు వచ్చాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు భద్రత పెంచినట్లుగా అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆయన బహిరంగ సభలపై సీక్రెట్ సర్వీసెస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఫ్లోరిడా, వాషింగ్టన్‌లో ఉన్న ట్రంప్ కార్యాలయాల వద్ద కూడా సాయుధ



భద్రతను పెంచినట్లుగా అధికారులు పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాల దృష్ట్యా అధ్యక్షుడు బైడెన్‌తో సహా ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారి భద్రతను సైతం పెంచినట్లు ఇతర అధికారులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ సమావేశానికి ఆయన భారీ భద్రతతో వచ్చారు. ట్రంప్‌నకు అభిమా నులు కరచాలనం ఇవ్వడానికి, సెల్ఫీలు దిగడానికి అధికారులు అనుమతించలేదు. చుట్టూ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ వలయం ఏర్పాటు చేశారు. సెక్యూరిటీని బలోపేతం చేశారు. దీనిపై ప్రచార ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ మీడియా ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ భద్రతా వ్యవ హారాల వివరాలను వెల్లడించడం కుదరదన్నారు.

## మంత్రి జెపి నడ్డా ఎదుట వైద్యుల 'ఆరు డిమాండ్లు'

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ ఆసు పత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచార ఘ టన దేశవ్యాప్తంగా సంచలనం సృ ష్టించింది. దీంతో దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళనబాట పట్టారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డాతో వైద్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి ఎదుట వైద్యులు తమ ఆరు డిమాండ్లను ఉం చారు. ఈ డిమాండ్లను వెంటనే అమ లు చేయాలని వారు ఈ సందర్భంగా మంత్రి జెపి నడ్డాను డిమాండ్ చేశారు. ఆగస్టు 9వతేదీ కోల్‌కతాలో వైద్యురాలి హత్యా చార కేసుపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలన్నారు. అలాగే ఆరోగ్యరంగంలో విధులు నిర్వహిస్తున్న వారి సంరక్షణ కో సం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు.అందుకు సంబంధించిన ఆర్డినెన్స్ 48 గంటల్లో తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్డినెన్స్ బిల్లును వచ్చే పార్లమెంట్ శీతాకాలసమావేశాల్లో ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి సూచించారు.

రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల గమనిక కోసం ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన

స్కూటర్స్ ఇండియా లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ) CIN: L25111UP1972GOI003599

3/481 యొక్క 1వ అంతస్తు, వికల్ప్ ఖండ్, గోమ్తీ నగర్, లక్నో UP 226010, ఇండియా, టెలిఫోన్ నం.0522-3119593

ఇ-మెయిల్: csscootersindia@gmail.com, వెబ్‌సైట్: www.scootersindialimited.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన **("Exit Offer PA")** నిబంధన 26 మరియు SEBI (ఈక్విటీ షేర్‌ల యొక్క డిలిస్టింగ్) నిబంధనలు 2021 యొక్క వర్తించే ఇతర ఏర్పాట్లు, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వ, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా భారత రాష్ట్రపతిచే ఎప్పటికప్పుడు SEBIచే మంజూరు అయిన మినహాయింపులు అనుగుణంగా జారీ చేయబడుతోంది. ప్రస్తుత కంపెనీ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నవీన్ కౌల్ **("Acquirer")** ప్రాతినిధ్యంతో కంపెనీ యొక్క ప్రొమోటర్ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ **("Company")** యొక్క మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్స్ **("Residual Shareholders")**కు, BSE లిమిటెడ్ **("BSE")** అనగా స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి ఒక్కొక్క- రూ.10/- యొక్క ముఖ విలువతో (ఈక్విటీ షేర్లు) కంపెనీ యొక్క పూర్తి పెయిడ్-అప్ ఈక్విటీ షేర్స్ యొక్క స్వచ్ఛంద డీలిస్టింగ్ సంబంధించి, ఈ ఎగ్జిట్ ఆఫర్ PA, మే 03, 2023 తేదీ గల ఇనీషియల్ పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ **("IPA")** డిసెంబర్ 06, 2023 తేదీ గల పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ డిసెంబర్ 08, 2023న మరియు డిసెంబర్ 09, 2023 **("PA")** ప్రచురింపబడినది. మరియు డిసెంబర్ 20, 2023 తేదీ గల లెటర్ ఆఫ్ ఆఫర్ **("Letter of Offer")** వాటికి కొనసాగింపు అయివున్నది. ఈ ప్రకటనలో నిర్వచించబడకుండా ఉపయోగించబడిన నిబంధనలు IPA, PA మరియు లెటర్ ఆఫ్ ఆఫర్‌లలో ఉద్దేశించబడిన విధంగానే అవే అర్థాలు కలిగి ఉంటాయి.

BSE దాని నోటీస్ నంబర్ 20240605-51 తేది: జూన్ 05, 2024 ప్రకారం, 12.06.2024 నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్‌ల ట్రేడింగ్ (Scrip Code: 505141) నిలిపి వేసిందని మరియు జూన్ 20, 2024 నుండి పైన పేర్కొనబడిన స్క్రిప్ BSE నుండి డిలిస్టెడ్ చేయబడిందని సమాచారం వెల్లడి చేసింది.

డిలిస్టింగ్ ఆఫర్ తర్వాత కూడా ఈక్విటీ షేర్స్ కలిగి ఉండటం కొనసాగిస్తున్న రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు, వారి ఈక్విటీ షేర్స్‌ను ఒక్కొక్క ఈక్విటీ షేర్ **("Exit Price")** రూ.31.78/- వద్ద ఎక్వైరర్‌కు టెండర్ చేయడం SEBIచే **("Exit Window")** అనుమతింపబడిన అటువంటి ముందు తేదీ లేదా 20.06.2024 నుండి 19.06.2026 వరకు చేయవచ్చును. రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లకు, ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ ఎగ్జిట్ దరఖాస్తు ఫారం **("Exit Letter of Offer")**తోసహా పంపబడుతోంది.

రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్‌లు అవసరమైన డాక్యుమెంట్‌లతో సహా వారి ఎగ్జిట్ దరఖాస్తు ఫారంను ఎటువంటి ఆలస్యం లేకుండా దాఖలు చేయవచ్చును. ఎక్వైరర్‌చే ఎగ్జిట్ దరఖాస్తు ఫారం అందుకొన్న సంబంధిత క్యాలెండర్ నెల ముగింపు నుండి 10 పని రోజులలోగా నెలవారీ ప్రాతిపదికపై ఎక్వైరర్ చెల్లింపు చేస్తారని గమనించ కోరుతున్నాము. **("Monthly Payment Cycle")** ప్రథమ నెలవారీ చెల్లింపు సైకిల్, ఆగస్టు 31, 2024 నుండి 10 పని రోజులలోపుగా చేయబడుతుంది.

ఒకవేళ ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ అందకపోయినా లేదా తదుపరి ఏవైనా వివరాలు లేదా విచారణకైనా, రిజిస్ట్రార్‌కు రాయవచ్చు లేదా కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద లేదా క్రింద పేర్కొనబడిన మేనేజర్/రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ నుండి సాఫ్ట్ కాపీ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| ఎగ్జిట్ ఆఫర్‌కు మేనేజర్ | ఎగ్జిట్ ఆఫర్‌కు రిజిస్ట్రార్ |
|---|---|
| Corporate Professionals | Skyline Financial Services Pvt. Ltd. |
| కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ | స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| D-28, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్-1, న్యూఢిల్లీ-110049, ఇండియా | D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రీయల్ ఏరియా, ఫేజ్-1, న్యూఢిల్లీ-110020, ఇండియా |
| సంప్రదించవలసిన వ్యక్తి: Ms. అంజలీ అగర్వాల్ | సంప్రదించవలసిన వ్యక్తి: Mr. పవన్ సింగ్ బిష్ట్ |
| ఫోన్: 011-40622230/40622209, ఇ-మెయిల్: mb@indiacp.com, | ఫోన్: 011-26812682/83 & 64732681 నుండి 88 |
| వెబ్‌సైట్: www.corporateprofessionals.com | ఇ-మెయిల్: admin@skylinerta.com, వెబ్‌సైట్: www.skylinerta.com |
| SEBI రిజిస్ట్రేషన్ నెం.: INM000011435 చెల్లుబాటు కాలం: శాశ్వతం | SEBI రిజిస్ట్రేషన్ నెం.: INR000003241 చెల్లుబాటు కాలం: శాశ్వతం |
| కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: U74899DL2000PTC104508 | కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్: U74899DL1995PTC071324 |

ప్రదేశం : లక్నో
తేది : ఆగస్టు 17, 2024

ఎక్వైరర్ తరపున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత చేవ్రాలుదారుడు)

# పద్మావతిఅమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా సామూహిక వరలక్ష్మీవ్రతం



**తిరుపతి,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు శుక్రవారం రోజు వరలక్ష్మీవ్రతాన్ని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించింది. అమ్మవారి ఆలయంలోని ఆస్థాన మండపంలో శుక్రవారం ఉదయం అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి ఆలయఅర్చకులు వేంచేపుచేశారు. అక్కడ పద్మపీఠంపై ఆశీనులను చేసి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీసహస్ర నామార్చన, అష్టోత్తరశతనామావళి నిర్వహించారు. ఈసందర్భంగా పద్మావతిఅమ్మవారిని చామంతి, మల్లె, సంపంగి, తులసీ, పన్నీరు ఆకు, మరువం, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో ఆరాధించారు. అమ్మవారిని తొమ్మిదిగ్రంధులతో ఒక్కో గ్రంధిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. 12 రకాల నైవేద్యాలను నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీవ్రతం ముగిసింది. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా వ్రతమండపాన్ని 15మంది సిబ్బంది 2టన్నుల సంప్రదాయ పుష్పాలు, పదిరకాలు 20వేల కట్‌ఫ్లవర్స్‌తో ,పండ్లుతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సామూహిక వరలక్ష్మీవ్రతం ఆలయ అర్చకులు నిర్వహించారు. భక్తులందరికీ శుభాలు కలగాలని, మహాలక్ష్మీవరలక్ష్మీదేవి అనుగ్రహం లభించాలని ప్రార్థించారు. మహిళా భక్తులకు అమ్మవారి కంకణాలు, పసుపుదారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని దంపతులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, టిటిడి జెఇఒలు గౌతమి దంపతులు,వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ ,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒ నందకిశోర్, ఆలయ ఎఇఒ రమేశ్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ వాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, గృహస్థ భక్తులు పాల్గోన్నారు. సాయంత్రం సిరులతల్లి పద్మావతిఅమ్మవారు స్వర్ణరథంపై విహరించి భక్తులను కటాక్షించారు. వరలక్ష్మీవ్రతం పర్వదినాన స్వర్ణరథంపై అమ్మవారు వేంచేపుచేసి తిరుమాఢవీధుల్లో ఊరేగడం పరిపాటి.

# మళ్లీ 'ఫోన్ పే' ద్వారా విద్యుత్ బిల్లులు

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కరెంట్ బిల్లుల చెల్లింపు విషయంలో టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫోన్ పే ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ప్రకటించారు. ఇటీవల, ఫోన్‌పే గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులకు డిస్కమ్‌లు గుడ్‌బై చెప్పాయి. కానీ నెల రోజుల్లోనే సీన్ మొత్తం రివర్స్ కరెంట్ బిల్లుల చెల్లింపులు భారీగా తగ్గిపోవడంతో అధికారులు అవాక్కయ్యారు. దీంతో ఫోన్‌పే చెల్లింపులను పునరుద్ధరించినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్‌తో పాటు ఫోన్‌పే ద్వారా ప్రస్తుత చెల్లింపులు చేయవచ్చని అధికారులు తెలిపారు. గతంలో వినియోగదారులు ప్రతినెలా విద్యుత్ కార్యాలయాలకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడి బిల్లులు చెల్లించేవారు. ఆ తర్వాత డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించారు. వినియోగదారులు ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా కూడా చెల్లించవచ్చు. అంతా సజావుగా సాగుతున్న తరుణంలో ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఫోన్‌పే, గూగుల్‌పే చెల్లింపులు కుదరదని నెల రోజుల క్రితమే డిస్కమ్‌లు నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటి వరకు వినియోగదారులు తమ కరెంట్ బిల్లులను ఫోన్‌పే గూగుల్ పే సహాయంతో సులభంగా చెల్లించేవారు. కొత్త టీజీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా చెల్లింపులు చేయడంపై ప్రజలు కొంత గందరగోళానికి గురవుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు, కరెంట్ బిల్లులు చెల్లింపు కేంద్రాల దగ్గర మళ్లీ క్యూలైన్లు దర్శనమిచ్చాయి. ఫోన్‌పే, గూగుల్ పే చెల్లింపుల సస్పెన్షన్ కారణంగా సీపీడీసీఎల్‌లో చెల్లింపుల బకాయిలు భారీగా ఉండటంతో ఫోన్‌పే ద్వారా కూడా చెల్లింపులు పునరుద్ధరించినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. రానున్న నాలుగైదు రోజుల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు కూడా గూగుల్ పేతో అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

# తిరుమల సమాచారం

## నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి కలియుగవైకుంఠం శేషాచలంలోని నారాయణగిరిశిఖరంపై తొలిసారి పాదం మోపిన శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలకు శుక్రవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంనుండి మంగలవాయిద్యాల నడుమ పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో ఆలయ మాఢవీధుల మీదుగా అర్చకులు మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడ నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో అభిషేకం చేశారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబందశాత్తుమొర వినిపించారు. భక్తులకు ప్రసాద వితరణ చేయడంతో పాదాలకు ఛత్రస్థాపనోత్సవం ముగిసింది. ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి కావున పాదాలకు రక్షణ కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గోన్నారు.

# మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకుంటాం

### మంగళగిరి పాతబస్టాండ్ వద్ద అన్న క్యాంటీన్లను ప్రారంభించిన మంత్రి లోకేష్



**మంగళగిరి,ఆగస్టు 16,ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి ఫుల్‌స్టాప్ పెట్టింది తెలుగుదేశం,జనసేన,బిజేపి ప్రభుత్వం అని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని నులకపేట, మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటిన్లను కూటమి నేతలతో కలసి ప్రారంభించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రిబ్బన్ కట్‌చేసి అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.అన్న క్యాంటిన్లలో ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన మంత్రి నారా లోకేష్..అన్న క్యాంటిన్ వెబ్‌సైట్ వివరాలను సిబ్బందని అడిగి తెలుసుకున్నారు.టోకేన్ జారీ ప్రక్రియ,వివరాల కోసం రూపొందించిన వెబ్ సైట్ ను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోపే అన్న క్యాంటీన్ల హామీ నిలబెట్టుకున్నాం. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. 2024ఎన్నికల సమయంలో బాబు సూపర్-6 హామీలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోనికి వచ్చిన వంద రోజుల్లోనే అన్న క్యాంటిన్లు ఏర్పాటు హామీని నిలబెట్టుకున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉండగా మంళగిరి నియోజకవర్గ ప్రజల కోసం నారా లోకేష్ 4అన్న క్యాంటీన్లు నిర్వహించారు. మంగళగిరి పట్టణం, తాడేపల్లిలోని నులకపేట,దుగ్గిరాల్లోని రైలుపేట, రేవేంద్రపాడులో సొంత నిధులతో అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేశారు.రూ.2కే మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు.వందలాది మంది పేద ప్రజల ఆకలి తీర్చారు. మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ప్రారంభించిన అన్న క్యాంటిన్‌లో సామాన్యులతో కలసి మంత్రి నారా లోకేష్ టిఫిన్ చేశారు.ఈ సందర్భంగా తనతోపాటు టిఫిన్‌చేస్తున్న అజయ్‌నగర్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు జోసఫ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.రోజుకు ఎంత కూలీ వస్తుందని,గతంలో రాజధాని పనులు ఉన్నప్పుడు ఎలా ఉండేదని ఆరా తీశారు.ప్రస్తుతం తనకు రోజుకు రూ.700లు కూలీ వస్తుందని, భార్యాపిల్లలు ఉన్నారని జోసఫ్ తెలిపారు.మరో నెలరోజుల్లో అమరావతి పనులు ప్రారంభమవు తాయని,అప్పుడు ఖాళీ ఉండదని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటుపై వైకాపా ఎమ్మెల్యే పేదవారిని ఎగతాళి చేసేలా మాట్లాడటం బాధాకరం,మీరు చేతగాని వాళ్ళు,నిరుపేద కుటుంబాలకు మూడు పూటలా భోజనం పెట్టలేని అసమర్థులు,నిరుపేద కుటుంబాలను అవమానించే హక్కు మీకు ఎవరిచ్చారు? దీనిపై ఫేక్ జగన్ ఎక్కడా స్పందించరు,ఖండించలేదు.ఏ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల గురించి ఆలోచిస్తుందో,ఎవరు పెత్తందార్ల గురించి ఆలోచిస్తున్నారో ప్రజలందరూ గమనించాలి. మంగళగిరి ప్రజలు నన్ను భారీ మెజార్టీతో ఆశీర్వదించారు.నాపై బాధ్యత చాలా పెరిగింది.ఎన్నికల ప్రచారంలో నేను మంగళగిరి ప్రజలకు అనేక హామీలు ఇచ్చా.పద్ధతి ప్రకారం ఆ హామీలన్నీ నెరవేరుస్తాం.మొదటి మూడేళ్ళలోనే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా.దశాబ్దాలుగా మంగళగిరి ప్రజలు ప్రభుత్వ, రైల్వే,కొండ,వాగు పోరంబోకు భూముల్లో నివసిస్తున్నారు. వారికి శాశ్వత భూ హక్కులను కల్పించే ప్రక్రియ ప్రారంభించాం. చేనేత సోదరులకు జీఎస్టీ రద్దుపై కేంద్రంతో సంప్రదించడం జరిగింది.

## వెంకన్న మూలవిరాట్టుకు పవిత్రమాలలు



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆనంద నిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు పవిత్రమాలలు సమర్పించారు. ఆలయంలోని ఉప ఆలయాల్లో స్వామివార్లకు, ఉత్సవ మూర్తులకు, బేడి ఆంజనేయస్వామికి పవిత్రాలు సమర్పణ జరిగింది. ప్రతి ఏడాది మూడు రోజులుపాటు జరిగే పవిత్రోత్సవాల్లో శుక్రవారం రెండవరోజు ఉదయం ఆనందనిలయంలోని సంపంగిప్రాకారంలో వేడుకగా శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు యాగశాలలోహోమాలు వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేదఘోష,మంగళవాయిద్యాల నడుమ వెంకన్న మూలవిరాట్టుకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామికి, విశ్వక్సేనులకు, యోగనరసింహస్వామికి, వకుళమాత అమ్మవారికి, భాష్యకార్లకు ,పోటుతాయారుకు ,ధ్వజస్తంభం, బలిపీఠంకు పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం ఉభయదేవేరులతో మలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ నెట్టం తులసీ వెంకటరామ్‌కుమార్, విఎస్ఒ అల్లం సురేంద్ర,ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం రుచి,నాణ్యత బావుంది:స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులకు ఆకలితెలియకుండా రుచిగా,శుచిగా టిటిడి తిరుమలలో అందిస్తున్న అన్నప్రసాదం నాణ్యత బావుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు అభినందించారు. స్పీకర్ హోదాలో తొలిసారిగా శుక్రవారం సాయంత్రం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన అన్నప్రసాదం స్వీకరించి సేవలను అభినందించారు.

## గోవిందరాజుని ఆలయంలో తులసి మహత్యం ఉత్సవం



**తిరుపతి,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తులసి మహత్యం ఉత్సవం ఘనంగా జరిగింది. స్వామివారికి తులసిదళం అత్యంత ప్రీతికరం. శ్రావణశుద్ధ ద్వాదశిరోజు తులసి ఆవిర్భావం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి విశ్వరూప దర్శనం కల్పించారు. ఉదయం 7.30గంటల నుండి 9గంటల వరకు గోవిందరాజస్వామి గరుడవాహనాన్ని అధిరోహించి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగారు. శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి బంగారువాకిలిలో సింహాసనంపై వేంచేపుచేశారు స్వామివారికి ఆస్థానం ఘనంగా జరిపించి, తులసి మహత్యం పురాణ పఠనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణజరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ అర్చకులు పాల్గోన్నారు.

## ఎస్.ఎస్.ఎల్.వి-డి3 విజయం దేశానికి గర్వ కారణం: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇస్రో చేపట్టిన ఎస్.ఎస్.ఎల్.డి-3కి ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన స్వయంగా విడుదల చేసారు. ఈ వాహక నౌక నింగిలోకి దూసుకుపోయి ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. మన అంతరిక్ష రంగ నిపుణులు దేశం కోసం ఎంతగానే తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపూ ఈ ఉపగ్రహం పర్యవేక్షించడం సమాజానికి ఎంతో ప్రయోజనకరం. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియ చేస్తున్నాను. అంతరిక్ష రంగంలో దేశానికి గర్వకారణమయ్యే విజయాలతో మన కీర్తిని ఎప్పటికప్పుడు ఇనుమడింపచేస్తున్నారు. ఎక్స్ వేదికగాను ఎస్.ఎస్.ఎల్.వి-డి3 విజయంపై తన సంతోషాన్ని పవన్ కల్యాణ్ పంచుకున్నారు.

## దేవినేని అవినాశ్ విదేశీ ప్రయాణాన్ని అడ్డుకున్న శంషాబాద్ విమానాశ్రయ అధికారులు

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాశ్ విదేశీ ప్రయాణాన్ని శంషాబాద్ (హైదరాబాద్) ఎయిర్‌పోర్టు సిబ్బంది అడ్డుకున్నారు.ఆయనపై లూక్ అవుట్ నోటీసు ఉన్నందున విదేశీ ప్రయాణానికి అనుమతి ఇవ్వడం కుదరదని స్పష్టం చేసారు.దీంతో ఆయన తిరిగి విజయవాడలోని తన నివాసగృహానికి బయలుదేరినట్లు సమాచారం,లోకేష్‌పై టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి ఘటనతో సహా పలు కేసులున్నాయి.పలు కేసుల్లో నిందితునిగా ఉన్నందున ఆయనను విదేశాలకు అనుమతించవద్దని మంగళగిరి పోలీసులు అన్ని విమానాశ్రయాలకు నోటీసులిచ్చారు.దీంతో గురువారం అర్ధరాత్రి సమయంలో దుబాయ్ వెళ్ళేందుకు విమానం ఎక్కుతున్న తరుణంలో ఆయన ప్రయాణాన్ని అక్కడి అధికారులు అందుకున్నారు.వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలిపారు. ప్రస్తుతం అవినాశ్ తనపై ఉన్న కేసుల్లో ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టు ఆశ్రయించారు. న్యాయస్థానంలో ఈ కేసు విచారణ పరిధిలో ఉంది.ఆయన అరెస్ట్ నిలుపుదల చేస్తూ తాత్కలిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ క్రమంలో పోలీసులు ఆయన దేశం విడిచిపెట్టకుండా వెళ్ళకుండా నియంత్రించేందుకు అన్ని పోలీసు స్టేషన్లకు లూక్ అవుట్ నోటీసులు ఇచ్చారు.

# వెయిటింగ్ లిస్టులో ఉన్న ఐపిఎస్ అధికారుల వరుస సెలవులు

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బదిలీ అయిన తరువాత, పోస్టింగ్ లేకుండా వెయిటింగ్ లిస్టులో ఉన్న 16 మంది ఐపిఎస్ అధికారులు వరుసగా శెలవులకు దరఖాస్తు చేసుకుంటున్నారు.ఐపిఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు(డీజీ),పీవీ సునీల్‌కుమార్(డీజీ), ఎస్.సంజయ్(ఎ.డీజీ) కాంతి రాణా తాతా(ఐజీ),జి.పాలరాజు(ఐజి).కొల్లిరఘురామిరెడ్డి(ఐజీ),ఆర్ఎన్ అమ్మిరెడ్డి(డిఐజీ), సిహెచ్ విజయరావు(డీఐజీ), విశాల్ గున్ని(డీఐజీ),కెకెఎన్ అన్బురాజన్(ఎస్పీ), వై.రవిశంకర్(ఎస్పీ), వై.రిషాంత్‌రెడ్డి(ఎస్పీ), కె,రఘువీరారెడ్డి(ఎస్పీ), పి,పరమేశ్వర్‌రెడ్డి(ఎస్పీ) ,పి.జాషువా(ఎస్పీ), కృష్ణకాంత్ పటేల్(ఎస్పీ) గత ప్రభుత్వంలో పలు విమర్శలు ఎదుర్కొన్నారు.ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారిని బదిలీ చేసి,డీజీపీ కార్యాలయ పరిధిలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.వారికి పోస్టింగ్ ఎక్కడా ఇవ్వలేదు.అయితే ఈ అధికారులు నిబంధనలు అనుసరించి డీజీపీ కార్యాలయానికి ఉదయం 10గంటలకు వెళ్ళి హాజరుపట్టిలో సంతకాలు చేయాలి.వారి నిర్దేశిత పనిగంటలు ముగియగానే సంతకాలు చేసి మళ్ళీ బయటకు రావాల్సి ఉంది.వారు ఈ నిబంధనలను పాటించడం లేదనే అభియోగంపై వారికి డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమోలు ఇచ్చారు.దాంతో వారు కార్యాలయానికి హాజరై మూకుమ్మడిగా శెలవు పెట్టారు.వీరు ప్రభుత్వం మారిన తరువాత కుడా గత ప్రభుత్వానికి అనుకూలరీతిలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వారు వ్యవహరించడమే కాకుండా తమ దిగువస్థాయి అధికారులను ప్రభావితం చేస్తున్నారని ఎన్‌డిఏ నాయకులు ఆరోపిస్తున్నారు.

## తిరుపతి రూరల్ పోలీసుల అదుపులో విజయవాడ ప్రేమజంట

**తిరుపతి,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** యువతీయువకులు ఇష్టపూర్వకంగా ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. రెండిళ్ళలో ఇబ్బందులు ఉన్నాయనే కారణంతో తిరుపతి రూరల్ తిరూచానూరుకు చేరారు. వీరిని తిరుచానూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం మేరకు విజయవాడకు చెందిన పొట్లూరి అలేఖ్యచౌదరి(26), మందడంకు చెందిన సాంబశివరావు గత 11ఏళ్ళుగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో అలేఖ్య తల్లిదండ్రులు పెళ్లికి అభ్యంతరం తెలిపారు. దీంతో ఇంట్లో తెలియకుండా ఇద్దరూ బయటకు వచ్చి గురువారం పెళ్ళిచేసుకున్నారు. తిరుమలేశుని దర్శనం కోసం వస్తుండగా తిరుపతి పోలీసులుకు అందిన సమాచారంతో తిరుచానూరు పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. తన తల్లిదండ్రులతో ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని అలేఖ్య వీడియో మెసేజ్ చేయడం మరింతగా చర్చనీయాంశంగా మారింది. తిరుచానూరు పోలీసులు యువతీయువకుల కుటుంబాలకు సమాచారం అందించారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం:పూజలతో పునీతం -వెల్లి విరిసిన భక్తి భావం



**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసం.భక్తి భావంతో పునీతం. శ్రావణ మాసం మహిళలకు ప్రత్యేకం. నెల నెలా ఓ ఉత్సవాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించటం ఆనవాయితి. శ్రీకాళహస్తీశ్వరాల యానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద వేదికను చక్కగా ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు ,దీపావళి నోముల్ని ఆలయంలో నిర్వహించటం ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితిగా వస్తుంది. ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సహాచరులతో ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి పర్యవేక్షణలో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాయం శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం తమ అను బంధ ఆలయమైన బ్రహ్మగుడి వద్ద సంప్రదా యబద్ధంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.మహిళా భక్త జనులతో నిర్వహించటం వేలాది మంది మహిళలు నోములు నోచుకున్నారు. సుమారు 5వేల మంది నోములు నోచుకున్నారు. వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. కానీ సూర్యభగవానుడు తమ ప్రతాపం చూపాడు. పట్టణ నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా మహిళా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. గతం కన్నా ఈ ఏడాది మహిళ సంఖ్య బాగా పెరిగింది. శ్రావణ మాసం మహిళలు నియమనిష్టలతో నిర్వహించే వ్రతం 'వరలక్ష్మీ వ్రతం' ఇందుకు ప్రతి ఏడాది శ్రీకాళహస్తీశ్వ రాయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితి. ఇక్కడి కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ అనుబంద ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డిల పర్యవేణలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు, చిన్న ఆలయాల ఇన్‌చార్జిలు పర్యవేక్షించారు. అధికారుల పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు కాబట్టి మహిళలకు సంబంధించి ఎలాంటి విమర్శలు ఆరోపణలు ఆరోపణలు లేకుండా ఏర్పాట్లును చేపట్టారు. ఎన్ వియస్ ఎన్ మూర్తి స్వయంగా పర్యవేక్షించారు. చిన్న ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి,సహచరులు ఏర్పాట్లు చేపట్టారు.

## గుంతకల్లు-కాచిగూడ,బోధన్ పాసింజర్ రైళ్ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో అందుబాటులో ఉండే గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే పాసింజర్ రైలు సర్వీసులను శుక్రవారం నుంచి పునరుద్దరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం కారిడార్ పనుల కారణంగా రద్దు చేసిన గుంతకల్లు-కాచిగూడ-బోధన్-కాచిగూడ-గుంతకల్లు మధ్యతిరిగే పాసింజర్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 16 శుక్రవారం నుంచి పునరుద్దరించామన్నారు. రాయలసీమలోని అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల మీదుగా గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07671 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 16 నుంచి 31 వరకు, బోధన్ నుంచికాచిగూడ వెళ్లే నెంబర్ 07275 ప్రత్యేక పాసింజర్‌తోపాటు, కాచిగూడ నుంచిగుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 01 వరకు నడుపుతున్నట్లు తెలిపారు.

## తప్పుడు కేసులు పెట్టి నా కొడుకును ఇబ్బంది పెడుతున్నారు : మాజీ మంత్రి జోగి రమేష్



**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు నాయుడు ఇంటిపై ఆయన విపక్షనేతగా ఉన్న సమయంలో జోగి రమేష్ దాడి చేసిన ఘటనపై కేసులో ఆయనను పోలీసులు విచారిస్తున్నారు.మంగళగిరి రూరల్ పరిధి పోలీసు స్టేషన్ లో మాజీ మంత్రి జోగి రమేష్‌ను పోలీసులు విచారించారు.పలు అంశాలపై జోగి రమేష్‌ను వారు ఆరా తీసారు. ప్రస్తుతానికి విచారణ ముగిసిందని అవసరమైతే విచారణకు రావాలని పోలీసులు జోగి రమేష్‌ను కోరారు.పోలీసు విచారణ ముగిసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడు అప్పటి సీఎం జగన్ పై అసభ్య పదజాలంతో తిట్టారు అందుకే నేను చంద్రబాబు దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేయాలని వెళ్లాను నిరసన తెలుపుతున్న నాపై దాడి చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వస నీయత అవసరం ప్రజలు మంచి విజయాన్ని ఇచ్చారు.
పాలకులు కక్షపూరిత వాతావరణంలో రాజకీయాలు చేస్తే ప్రజలు అన్ని గమనిస్తూనే ఉంటారు అని ఆయన పేర్కొన్నారు. వివాదాస్పద భూములు కొనాలని ఎవరై అనుకోరు. అభం శుభం తెలియని నా కొడుకుపై తప్పుడు కేసులు పెట్టి ఆనంద పడుతున్నారు అంటూ మాజీ మంత్రి జోగి రమేశ్ వెల్లడించారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

7 | 17 ఆగస్టు 2024 | శనివారం

## డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో
# వైద్యురాలి అత్యాచారం ఘటనపై నిరసన..



**ప్రత్తిపాడు,ఆగష్టు16 ప్రభాతవార్త:** కోల్ కతాలో ఆర్ జి కర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9వ తేదీ రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యులు డాక్టర్ ఆర్ఆర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఆర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ట్రైనీ వైద్యురాలిపై నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని,ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు,వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో వైద్య సిబ్బంది టి.వీరన్న,సీత,మాగాపు అజయ్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిజెబి శ్రేణులకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే ' గిడ్డి



**అంబాజీపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త..** తోడుగా (తెలుగుదేశం), జంటగా (జనసేన),బాధ్యతగా (భారతీయ జనతా పార్టీ)ల శ్రేణులకు అందుబాటులో ఉంటానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు,పద్మజా టవర్స్ అధినేత మైపాల తాతాజీ పుట్టినరోజు వేడుకను శుక్రవారం రాత్రి జనసైనికులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసైనికులు ఏర్పాటుచేసిన భారీ కేకును ఎమ్మెల్యే గిడ్డి కట్ చేసి, తాతాజీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవతో పాటు పరోపకారానికి మించిన మార్గం లేదని, వీటిని తూచ తప్పకుండా పాటిస్తున్న తాతాజీ అభినందనీయుడన్నారు. మీలో ఒకడిగా భావించి కూటమి శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అందరి సహకారంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్దామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను జన సైనికులు, కూటమి శ్రేణులు మంగళ వాయిద్యాలు బాజా భజంత్రీల నడుమ పుష్పాలు చల్లుతూ ఘనంగా సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను జన సైనికుడు మైపాల తాతాజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అలాగే టిడిపి, జనసేన, బిజెపి, వైఎస్సార్సీపీ, కాంగ్రెస్ పార్టీల శ్రేణులు తాతాజీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ లు నాగాబత్తుల శాంతకుమారి, పేరాబత్తుల రామలింగరాజు, మద్దింశెట్టి దొరబాబు, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,గణపతి వీర రాఘవులు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, దొమ్మేటి సాయికృష్ణ, బొంతు పెదబాబు,అరిగెల సూరిబాబు, వాసంశెట్టి కుమార్,కొర్లపాటి గోపి,నాగాబత్తుల సుబ్బారావు, కల్వకొలను తాతాజీ, ఏదిద శ్రీను, నేదునూరి పెద్దిరాజు,దిగుమర్తి చిట్టిబాబు,సుంకర పేరయ్య నాయుడు, కొర్లపాటి ఢిల్లీ, వాసంశెట్టి చినబాబు, దొమ్మేటి సత్యమోహన్, వాకపల్లి దొరబాబు, విత్తనాల శేఖర్, ఉందుర్తి నాగబాబు,నందెపు వెంకటేశ్వరరావు, చిన్నం బాల విజయరావు, జల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దాసరికి రాష్ట్రపతి అవార్డు రావటం పట్ల సర్వత్రా హర్షం



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 16 (ప్రభాతవార్త):** సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన దాసరి దండు గంగరాజు (బుజ్జి) 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం పట్ల గ్రామం అంతా సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు.తమ గ్రామ ముద్దుబిడ్డ దేశ అత్యుత్తమ సేవా పురస్కారం రాష్ట్రపతి ఉత్తమ సేవా పురస్కారం ఎంపిక కావడం గర్వంగా ఉందని అంటున్నారు. తమ గ్రామం నుండి రాష్ట్రపతి అవార్డు అందుకోనున్న దాసరి రెండవ వాడని అంతకు ముందు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ మొదటివాడని గ్రామ నాయకులు,పెద్దలు సంతోషం వ్యక్తం చేసారు. 1998 బ్యాచ్ లో పోలీసు శాఖలో చేరిన గంగరాజు అంకిత భావంతో పనిచేస్తూ ఏ పదవిలో ఉన్నా పదవికి వన్నె తెచ్చారు.ఉన్నత అధికారుల నాయకుల మన్ననలు పొందారు.ఈ సందర్భంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి,మండల టి డి పి అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ,దాసరి సోదరులు సాయిరాం,చిట్టిబాబు, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, శ్రీ కేదారేశ్వర ఉత్సవకమిటీ సభ్యులు నరాలశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు అభినందనలు తెలిపారు.

# పొలంబడి తో రైతులకు మేలు

**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):** గండేపల్లిలో శుక్రవారం మండలం వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి మంచి వ్యవసాయ పద్దతులు తో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మంచి దిగుబడి తో పాటు ఆరోగ్యకరమైన పంట పండించడమే ఈ గాప్(మంచి వ్యవసాయ పద్దతులు తో పొలంబడి) ముఖ్య వుద్దేశ్యంమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కరరావు, రమ్య, విఏఏ అంజలి, విహెచ్ఏ సాయికిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిలో యువకుడు గల్లంతు

**కె గంగవరం ఆగస్టు 16(ప్రభాత వార్త):** స్నేహితుడితో గోదావరి స్నానానికి వచ్చిన యువకుడు గోదావరిలో గల్లంతైన విచారక ఘటన కోనసీమ జిల్లా కె గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం ద్రాక్షారామం తోటపేట ప్రాంతానికి చెందిన కంచిమూర్తి అంజి,కందుల నరేంద్ర ద్రాక్షారామం నుండి కోటిపల్లి గోదావరి పుష్కరఘాట్ కు వచ్చారు.స్నేహితుడు అంజితో కలసి గోదావరిలో స్నానానికి దిగిన నరేంద్ర(26)నీటిలో మునిగిపోయాడు.తన స్నేహితుడు నీటిలో మునిగిపోతున్న తానేమీ చేయలేకపోయానని అంజి కన్నీరు పెట్టుకున్నాడు.



# పంచాయతీ రాజ్ ఈఈ రాంబాబుకు ఉత్తమ సేవా పురస్కారం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 16 (ప్రభాతవార్త):** పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్ డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు కు జిల్లా స్థాయిలో ఏఐఐబి, పిఎమ్.జిఎస్.వై నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి ఉడిముడి బ్రిడ్జి నల్లవంతెన బైపాస్ రోడ్డు, సమనస సిసి రోడ్డు బోడసకుర్రు ఏటిగట్టు రోడ్డు మొదలైన తలమాణికమైన పనులు చేసినందుకు సేవలు గుర్తించి 78 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,మెట్ల రమణ బాబు,ఎస్ఈ కె చంటిబాబు అభినందించారు.

# అన్న క్షేత్ర ఆహార తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**రావులపాలెం, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు పాఠశాలలతో పాటు అన్నా క్యాంటీన్లకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఆహార సరఫరాకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్న రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలోని అన్నా క్షేత్రాను శుక్రవారం స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 6 అన్నా క్యాంటీన్లకు రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో హరే కృష్ణ ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్షేత్రా నుంచి ఆహారం సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సంస్థను సందర్శించిన కలెక్టర్ ఇక్కడ నుంచి సరఫరా చేస్తున్న ఆహారం, ముడి సరుకుల నాణ్యత,వంట గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఈ అన్నాక్షేత్రా నుంచి ఒక రోజుకు ఎంతమందికి ఆహారం సరఫరా చేయవచ్చని సంస్థ జనరల్ మేనేజర్ ను ఆరా తీయగా రోజుకు 30 వేల మందికి ఆహారం సరఫరా చేయగల సామర్థ్యం ఉన్న కిచెన్ అందుబాటులో ఉందని మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రపురం, మండపేట పట్టణాల్లో పునః ప్రారంభమైన అన్నా క్యాంటీన్లకు పొడగట్లపల్లి అన్నా క్షేత్ర నుంచే ఆహారం సరఫరా అవుతుందని చెప్పారు. ఆహారం ముడి సరుకుల నాణ్యత, వంట గదుల శుభ్రత తదితర అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ అన్న క్షేత్రా నుంచి ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆహారాన్ని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని పొడగట్లపల్లి అన్నా క్షేత్రా నుంచి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణ ఉద్యమం జోన్ వన్ జనరల్ మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్, రావులపాలెం తహసిల్దార్ ముక్తేశ్వరరావు, ఎస్.ఎం.సి ఛైర్మన్ జాలాది సహదేవుడు, గ్రామ కార్యదర్శి నిమ్మకాయల బ్రహ్మాజీ, గంధం అన్నవరం, గోపిశెట్టి సత్తిపండు, వెలుగొట్ల త్రిమూర్తులు తదితర గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వంతోనే
# గ్రామాల అభివృద్ధి ..

### ప్రజలు తనపై చూపించిన ప్రేమాభిమానాలను మరిచిపోలేను
### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
### గోపాలపురం సిద్దార్ధ నగర్ లో సి.సి రోడ్డుకు శంఖుస్థాపన



**రావులపాలెం, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.30 లక్షల అంచనా విలువతో రావులపాలెం మండలం గోపాలపురం సిద్దార్థ నగర్ ఏరియాలో సిసి రోడ్డు డ్రైన్ నిర్మాణానికి శుక్రవారం అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ తో కలిసి ఎమ్మెల్యే సత్యానందరావు శంఖుస్థాపన చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మౌళిక సదుపాయాల కల్పన కోసం అందించే నిధులను సైతం సద్వినియోగం చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్నా కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. ఈ రూ.30 లక్షలు మాత్రమే కాకుండా మరో రూ.40 లక్షల వరకూ పెండింగ్ లో ఉన్నాయని, త్వరలోనే విడుదల అవుతాయని, మూడు నెలల్లోనే గోపాలపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బీజం వేయడం జరిగిందన్నారు. గోపాలపురం గ్రామస్తులు గత ఎన్నికల్లో తనపై చూపించిన ప్రేమాభిమానాలను ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. గ్రామంలో గతంలో పీహెచ్సీ, ఎస్సీ,కాపు కమ్యూనిటీ భవనాలు, వాటర్ ట్యాంకు తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఈ గ్రామంలో దళితులపై అక్రమ కేసులను బనాయించి ఎన్నో ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. గ్రామ అభివృద్ధితో పాటు అక్రమ కేసులను ఎత్తివేస్తామని ఇచ్చిన హామీ కి కట్టుబడి ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలన ఎంత అధ్వానంగా జరిగింది అనేది అందరికీ తెలిసిందే అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి.సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ మోహనరావు, గుత్తుల పట్టాభిరామారావు, బండారు సంజీవ్, అధికారి నాగేశ్వరరావు, మైగపుల గురవయ్య, జి రాజేంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ అన్వర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం..



**అంబాజీపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త..**

శ్రావణమాసం రెండవ శుక్రవారంను పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించుకునే వరలక్ష్మి వ్రతమును సువాసినులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నిత్య సుమంగిళిగా జీవితాన్ని ప్రసాదించమని సముద్రరాజ తనయ, శ్రీ రంగుని అర్ధాంగిగా విష్ణువు మనసులో ప్రతిష్టింపబడిన లక్ష్మీదేవిని వరలక్ష్మిగా పూజించడం ఆనవాయితీగా వస్తోంది. అంతులేని ఐశ్వర్యానికి, సిరి సంపదలకు, పుత్ర పౌత్రాభివృద్ధికి, కీర్తి ప్రతిష్టలకు, వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు నందించాలని వరలక్ష్మి దేవిని వేడుకుంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతమును నిర్వహించుకున్నారు. ఉదయం సమయంలో వారి వారి స్వగ్రాహాల వద్ద వ్రతమును ఆచరించి, సాయం సమయంలో సమీపంలోని ఆలయాలకు చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక పశువుల సంత మార్కెట్ ఆవరణలో కొలువైన శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారిని ముత్తయిదువలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు కామేష్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## పద్మావతి అమ్మవారికి మట్టి గాజులతో అలంకరణ



**మామిడికుదురు.ఆగస్టు16 ప్రభాతవార్త.**

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బాల బాలాజీ స్వామి వారి నూతన ఆలయం నందు శ్రీమతి పద్మావతి అమ్మవారికి పాశర్లపూడి బాడవ గ్రామం వాస్తవ్యులు గంధం గోపాల్,లహరి దంపతుల సహాయంతో శ్రావణ శుక్రవారం(2వ.వారం )సందర్భంగా మట్టి గాజులతో ఆలయ అర్చకులు విశేష అలంకరణ చేశారు.మహిళల సౌభాగ్యం కోరుతూ లోక కళ్యాణార్ధం సహస్ర కుంకుమార్చనలు పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారిణి గ్రంధి మాధవి ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.స్వామివారి దేవస్థానం నందు శుక్రవారం రోజున లడ్డు ప్రసాద విక్రయం ద్వారా రూ.2,03,820లు,నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.69,367లు వెరశి మొత్తం రూ.2,73,187 లు ఆదాయం వచ్చినట్టు ఆలయ సహాయ కమీషనర్ జి.మాధవి తెలిపారు. స్వామివారిని 3,582మంది భక్తులు దర్శించుకోగా వారిలో2,896 మంది అన్నప్రసాదం స్వీకరించారని ఎ.సి.పేర్కొన్నారు.

## నరసింహుని ఆలయంలో సామూహిక వరలక్ష్మి కుంకుమ పూజలు..



**సఖినేటిపల్లి ఆగస్టు 16, ప్రభాత వార్త:**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామములో వేంచేసియున్న నవనారసింహ క్షేత్రాలలో ప్రముఖమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం నందు శ్రావణ మాసం రెండవ శుక్రవారం శ్రీ రాజ్యలక్ష్మి తాయారు అమ్మవారి సన్నిధిలో సాముహిక వరలక్ష్మి కుంకుమ పూజలు ఆలయ అర్చక స్వాముల ఆద్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించినారు. అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, సహస్ర నామార్చన, ప్రతిమ ప్రతిష్ఠ, ఆశీర్వచనం లు నిర్వహించారు. ఈ సాముహిక వరలక్ష్మి కుంకుమ పూజల యందు పాల్గొన్న ముత్తైదువులకు పూజా సామాగ్రి దాతల సహాయంతో అమ్మవారి రూపు, పూజ సామాగ్రి, ఉచితముగా పంపిణి చేయుటమైనది. శ్రీ స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలు వితరణ, నిత్యాన్నదానము నందు భోజన వసతి ఏర్పాటు చేయుటమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ పరివేక్షకుల విజయ సారధి, ఆలయ అర్చక స్వాములు, సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## వాడపల్లి అభివృద్ధి మనందరి బాధ్యత: బండారు



**ఆత్రేయపురం ఆగస్టు 16, ప్రభాతవార్త**

కోనసీమ తిరుపతిగా ప్రఖ్యాతి వహించిన వాడపల్లి ఆలయాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావులు వ్యాఖ్యానించారు. వారు ఇరువురు శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, పవిత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన అర్చక స్వాముల క్వాటర్స్, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులను అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట శాసనసభ్యులు సత్యానందరావు లు ప్రారంభించారు. గ్రామంలోని ఏటి గట్టు వద్ద లోల్ల వరకు నిర్మిస్తున్న రహదారికి శంకుస్థాపన చేసి,శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఎందరో భక్తులు స్వామి వారి మీద అచంచల విశ్వాసంతో వాడపల్లి వచ్చి ఏడు శనివారాల మొక్కులు చెల్లించుకుంటున్నారని అన్నారు. తిరుమల తరువాత కోనసీమ తిరుపతిగా వాడపల్లి అంతటి ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్రం మీద ఉండాలన్నారు. వాడపల్లి ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో వాడపల్లిని ఐకానిక్ ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఆకుల రామకృష్ణ,ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం, కరుటూరి నరసింహారావు,గుత్తుల పట్టాభి,చిలువూరి సతీష్ రాజు,ధరణాల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శి సాయిరాంకు ప్రశంసా పత్రం



**రావులపాలెం, ఆగస్టు 16 (ప్రభాతవార్త) :**

విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలకు గాను రావు మండలం వెదిరేశ్వరం గ్రామ కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం జిల్లా కలెక్టర్ నుంచి ప్రసంశా పత్రం అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం అమలాపురంలోని కలెక్టరేట్ లో గురువారం జరిగిన వేడుకల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేసారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా సాయిరాం ప్రశంసా పత్రాలు అందుకోవడం ఇది ఆరోసారి.ఈ సందర్భంగా ఆయనను అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ సేవలకు సత్కారం




**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండల విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న ఆర్. రాంబాబుకు ఉత్తమ సేవలకు జగ్గంపేట డివిజన్ పరిధిలో ఉత్తమ సేవా సత్కారం దక్కింది. 78వ స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకుని రాజమండ్రి సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో జరిగిన సత్కారంలో భాగంగా సూపరింటెండింగ్ ఇంజనీరింగ్ కె.తిలక్ కూమార్ చేతుల మీదుగా అత్యుత్తమ సేవలకు గాను గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని రాంబాబు అందుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబును జిల్లా అధికారులు,డివిజన్ అధికారులు,మండల అధికారులు , లైన్మెన్లు, ఫీల్డ్ సిబ్బంది ఆయనను అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి దేవి వ్రతం

రౌతులపూడి, ఆగస్టు 16( ప్రభాతవార్త): మహిళలు భక్తిశ్రద్ధలతోలక్ష్మీదేవి వ్రతాన్ని ఆచరించారు. శ్రావణమాసంలో పౌర్ణమి కు ముందు వచ్చే శుక్రవారం న వరలక్ష్మి దేవి పూజలు చేస్తారు. ఈ విధంగా ప్రతి ఇంట తమ శక్తి కొలది నైవేద్యాలు సమర్పించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. వరలక్ష్మి దేవి పూజ చేయడంతోఅష్టైశ్వర్యం, సౌభాగ్యం కలుగుతుందని పురాణ గాథలు చెబుతున్నాయి. పూజ అనంతరం ముత్తైదువులకు వాయనం ఇచ్చి ఆశీర్వాదం పొందారు.

## పెద్దిపాలెం ఎంపీహెచ్ఎస్ రాంబాబుకు ఉత్తమ అవార్డు.



**ప్రత్తిపాడు ఆగస్టు 16 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎంపీహెచ్ఎస్ గా విధులు నిర్వహిస్తున్న రామిశెట్టి రాంబాబుకు ఉత్తమ సేవ అవార్డు ప్రశ్నంస పత్రం అందుకున్నారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఆయనకు కాకినాడ డిఎం అండ్ హెచ్ ఓ నరసింహ నాయక్ చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబుకు తోటి వైద్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ లైన్మెన్ అవార్డు అందుకున్న ప్రసాద్



**రాజమహేంద్రవరం రూరల్ ఆగస్టు 16, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలుకు రాజమహేంద్రవరం టౌన్ డివిజన్ ఆపరేషన్ సెక్షన్ కొంతమూరు లైన్మెన్ డి ఆర్ వి వి ప్రసాద్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ లైన్మెన్ అవార్డును అందుకున్నారు. ఆగస్టు 15వ తేదీ గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లైన్మెన్ డి ఆర్ వి వి ప్రసాద్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఇచ్చిన ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచుతుందని నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పని చేస్తూ ఉంటానని ఆనందం వ్యక్తం చేశారు.

### అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా

# కూటమి ప్రభుత్వ పాలన



**కొత్తపేట టౌన్ ఆగస్టు 16 (ప్రభాతవార్త)**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట గ్రామంలోని కేదార్లంక ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి కైలాస భూమికి వేళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఎంపీ, ఎమ్మెల్యేలు శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, ఎంపీటీసీ పల్లి శాంతి, కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి భాస్కరరావు,ఆకుల రామకృష్ణ, నంబూరి రెడ్డియ్య,ధరణాల రామకృష్ణ,చిలువూరి సతీష్ రాజు,చింతం కృష్ణ, బండారు బుల్లితాత , యాళ్లమెల్లి జగన్ మోహన్, చోడపనీడి భాస్కరరావు, బీర ఇస్సాక్, కముజు వెంకటేశ్వరావు, రెడ్డి రామకృష్ణ, అద్దింకి చంటి బాబు, విళ్ళ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి ఎంపిడిఓ గా రామన్



**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

గండేపల్లి ఎంపిడిఓ గా బి.కె.ఎస్.ఎస్.వెంకట్ రామన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సార్వత్రిక ఎన్నికల్లో బదిలి పై వెళ్ళిన ఆయన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు యధా స్థానానికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయనకు ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చంద్రరావు,సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్ లు శుభాకాంక్షలు తెలిపారు.

## పొలంబడి తో రైతులకు మేలు

**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

గండేపల్లిలో శుక్రవారం మండలం వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి మంచి వ్యవసాయ పద్దతులు తో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మంచి దిగుబడి తో పాటు ఆరోగ్యకరమైన పంట పండించడమే ఈ గాప్(మంచి వ్యవసాయ పద్దతులు తో పొలంబడి) ముఖ్య వుద్దేశ్యంమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కరరావు, రమ్య, విఏఏ అంజలి, విహెచ్ఏ సాయికిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అప్పన్న దొర పుట్టినరోజు వేడుకలు

### -ఎమ్మెల్యే నెహ్రూ దంపతులు,నవీన్



**జగ్గంపేట/గండేపల్లి ఆగస్టు16 (ప్రభాతవార్త):**

జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల(దివ్యాంగుల) అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల జ్యోతుల నెహ్రూ,జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు.ప్రముఖ పారిశ్రామిక కర్రి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు.అప్పన్న దొరకి నియోజవర్గం ప్రముఖులు,తెలుగుదేశం, జనసేన,బిజెపి నేతలు,జర్నలిస్ట్ మిత్రులు ప్రత్యక్షంగానూ,పరోక్షంగానూ వివిధ సామాజిక మాధ్యమాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి,కొత్త కొండబాబు,అనుకుల శ్రీకాంత్, బుర్రి సత్తిబాబు,దాపర్తి సీతారామయ్య,రేఖా బుల్లిరాజు,వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ సత్యనారాయణకు డాక్టరేట్



**గండేపల్లి ఆగస్టు 16 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం, సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ మేనేజ్మెంట్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న పి.ఎన్.వి.వి. సత్యనారాయణకు "భారతీయ విశ్వవిద్యాలయం", కోయంబత్తూరు డాక్టరేట్ ప్రధానం చేసారని కళాశాల డైరెక్టర్ డాక్టర్. ఎన్. సుగుణ రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ పుచ్చకాయల ఎన్. వి.వి.సత్యనారాయణ సమర్పించిన థీసిస్ విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డాక్టర్ వి. రామానుజన్ పర్యవేక్షణలో అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. ఎన్. సుగుణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో జరుగుతున్న నూతన ఇన్సాల్వెన్సీ (దివాలా చట్టం ) ద్వారా ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను ఎంతవరకు సాధించింది భవిష్యత్తు అవకాశాలు ఎంతవరకు ఉన్నాయి లోటు పాటులు అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలపై తులనాత్మకంగా విశ్లేషణ గావించారని తెలిపారు.డాక్టర్ సత్యనారాయణ భవిష్యత్తు తరాల వారు ఆదర్శంగా తీసుకొని మానెజ్మెంట్ విభాగంలో పరిశోధనలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి,మేనెజ్మెంట్ విభాగాధిపతి ఎం. గోవర్ధన్ రెడ్డి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది డాక్టరేట్ తీసుకున్న పుచ్చకాయల ఎన్. వి. వి. సత్యనారాయణ నిఅభినందించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



మారుతోన్న కాలానికి అనుగుణంగా మనలో చాలామంది ఇళ్లలో ఫ్రిజ్ వాడకం పెరిగింది. తాజా పండ్లూ, కూరగాయలూ, పాలు, మిగిలిన కూరలేవైనా సరే.. మొదట వెళ్లేది ఫ్రిజ్‌లోకే కదా! ఆహారం పాడవ కుండా ఉంటుందనుకుంటాం కానీ, దానివల్ల కలిగే నష్టాలూ బోలెడు.. వండిన ఆహారమైనా, వండనిదైనా సరే.. ఫ్రిజ్‌లో పెడితే అందులోని పోషకాలు ముఖ్యంగా విటమిన్-సి, బి లు నాశనమవుతాయట. చల్లని వాతావరణంలో బ్యాక్టీరియా వృద్ధిచెందే అవకాశమూ ఎక్కువే. తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిపోయి జలుబు, దగ్గు, జ్వరం..లాంటి వైరల్ వ్యాధుల బారినపడతాం. మొదట రుచిలో మార్పు కనిపిస్తుంది. ఆ తరవాత వాసన కూడా మారిపోతుంది. దీర్ఘకాలం ఇలానే తింటుంటే అనారోగ్యం పాలవుతామని చెబుతున్నారు నిపుణులు. ఎలా భద్రపరచామనననదీ ముఖ్యమే.. నిజానికి ఒక్కో ఆహార పదార్థాన్నీ ఒక్కో ఉష్ణోగ్రత వద్ద భద్రపరచాలి. వండినవీ, వండకుండా ఉన్నవీ, పాల ఉత్పత్తులు.. వంటివన్నీ వేటికవే వేరుగా ఉంచాలి. వండిన ఆహారాన్ని గ్లాస్ లేదా మెటల్ డబ్బాల్లో ఉంచడం శ్రేయస్కరం. పచ్చి కూరగాయలూ, పండ్లలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. ఎక్కువగా ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం తినే వాళ్లు తరచూ అనారోగ్యాలకూ గురవుతున్నారట. కమర్షియల్ కంటే ఇంట్లో రిఫ్రిజిరేటర్ వల్ల ఆహారం కలుషితం అయ్యే అవకాశాలు మూడురెట్లు అధికంగా ఉన్నాయని పరిశోధనలూ చెబుతున్నాయి. కాబట్టి, ఫ్రిజ్‌లోని ఆహారానికి సరిగా మూతలు పెట్టడంతోపాటు ఎక్కువరోజులు ఆహారం నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఫ్రిజ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. డైరీ ఉత్పత్తులూ, వండిన ఆహారం, వండని కూరగాయలూ, పండ్లూ వంటి వాటిని విడివిడిగా సర్దుకోలి. అన్నింటికంటే ముఖ్యంగా ఫ్రిజ్‌లో అవసరముననవీ, లేనివీ పెట్టేసి నింపేయ కూడదు. దానివల్ల పోషక విలువలు తగ్గిపోవడమే కాక, నాణ్యతా తగ్గుతుంది. కాబట్టి, అవసరమై నంత మేరకే వండుకోవడం అలవాటు చేసుకోవాలి. ఒక్కోసారి మిగిలినా, వెంటనే తినడానికి ప్రయత్నించాలి. అప్పుడే

## ఫ్రిజ్‌ను ఎలా వాడుతున్నారు?

# ఎర్రకోటలో తెలుగు మహిళలు

ఊరి బాగుకోసం, జిల్లా అభివృద్ధి కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించారు. సొంత డబ్బునీ ఖర్చుపెట్టారు. అందుకే ఈ రోజున ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ప్రధాని ఎగరవేయడం మనమంతా టివిల్లో చూసి ఆనందిస్తే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ మహిళలు నేరుగా పాల్గొనే అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.

**మన్యం మెచ్చిన సర్పంచ్..!** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు సమీపంలో ఉంది మినుములూరు పంచాయతీ. 2021 ఫిబ్రవరిలో లంకెలి చిట్టెమ్మ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అప్పటికి కొవిడ్ భయం ఇంకా తగ్గలేదు. దీంతో చిట్టెమ్మ సొంత డబ్బులతోనూ, మన్యంలో సేవలందిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్' సహకారంతోనూ 10 టన్నుల నిత్యావసర సరకులు అందజేశారు. ఆ సంస్థ సహకారంతోనే 350 మంది రైతులతో పాడేరు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసి అన్నదాతలకు అండగా నిలిచారు. గ్రామంలో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేసి స్థానిక యువతకు శిక్షణ ఇప్పించారు. దాతల



సహాయంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు సదుపాయాలు కల్పించారు. రైతులకు విత్తనాలు, మొక్కలు పంచిపెట్టారు. మహిళలకు కుట్టు మిషన్లపై శిక్షణ ఇప్పించారు. చిట్టెమ్మ పట్టుదల కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల నక్రితం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ అవార్డును రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. రాష్ట్ర ప్రభుత్వం మినుములూరును ఉత్తమ పంచాయతీగా గుర్తించింది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు హాజర వ్వాల్సిందిగా పిలుపు రావడం చిట్టెమ్మను ఆనందంలో మునిగి తేలేలా చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు సర్పంచులకు ఈ గౌరవం దక్కగా ఉత్తరాంధ్ర నుంచి చిట్టెమ్మకు ఈ అవకాశం దక్కింది.

**నమ్మకాన్ని నిలబెడతాను..** చదువుకున్నా.. ఉద్యోగం వైపు కాకుండా, గ్రామాభివృద్ధికి అడుగులు వేశారు కవిత. ఈమె అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మండలం, గోళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్. ఎంఎ తెలుగు పూర్తిచేశారు. భర్త బొజ్జన్న వ్యవసాయం చేస్తారు. 2021లో



సర్పంచ్‌గా గెలుపొందిన కవిత, గ్రామంలో సొంత నిధులతో బోరు మోటర్లు, పైప్‌లైన్ల లీకేజీల మరమ్మతులు, పారిశుద్ధ్య పనులను చేయించారు. కేరళలో 2022 జులైలో దేశ స్థాయిలో జరిగిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమానికి గోళ్ల పంచాయతీ కార్యదర్శి హేమలత హాజరయ్యారు. 2022-23 సంవత్సరంలో ఉత్తమ పంచాయతీగానూ ఈ గ్రామం ఎంపికైంది. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వం రూ.50వేలు నగదు బహుమతినీ అందించింది. ఈ నెల 15న న్యూఢిల్లీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు కవిత 20 నెలల బిడ్డ రుద్విన్‌తో సహా పాల్గొన్నారు. సర్పంచ్‌గా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నాను. ఈ ఆహ్వానం రావడం ఎంతో సంతోషంగా ఉంది అంటున్నారు. 34 ఏళ్ల కవిత.

**చిన్ననాటి కోరిక.....**

విశాఖకు చెందిన వడిసెల లిఖిత సెయింట్ జోసఫ్



కళాశాలలో బిఎ చివరి ఏడాది చదువుతోంది. అమ్మ భాగ్యలక్ష్మి, నాన్న ఉమామహేశ్వర కొండలరావు కారు డ్రైవర్. తాతయ్య ప్రొఫెసర్ బి.ప్రసాదరావు ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచి చదువుతో పాటు సామాజిక, సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉండేది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకెఎస్) ఆధ్వర్యంలో ర్యాలీలు, తీరప్రాంత పరిశుభ్రతతో పాటు నేవీ, ఇతర మారథాన్‌లలో వలంటీర్‌గా ఉండేది. ఇటీవల విశాఖలో నిర్వహించిన జిల్లా యూత్ పార్లమెంట్‌లో తొలి స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో విశాఖ తరఫున పాల్గొని మేకిన్ ఇండియా.. విశ్వగురు అనే అంశంపై మాట్లాడి అందరి ప్రశంసలు పొందింది లిఖిత. చిన్నప్పటి నుంచీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనే కోరిక ఉండేది. ఎన్‌వైకెఎస్ ద్వారా మైభారత్ పోర్టల్ లో నమోదు చేసుకున్నా. అనూహ్యగా స్వాతంత్య్ర వేడుకలకు ప్రత్యేక అతిథిగా ఆహ్వానం అందింది. వేడుకల్లో నేరుగా పాల్గొంటానని ఎప్పుడూ ఊహించ లేదు. చాలా సంతోషంగా ఉంది అంటోంది 20 ఏళ్ల లిఖిత.

**మాకు దక్కిన గౌరవం...**



దేశరాజధాని ఢిల్లీలో జరిగే స్వాతంత్య్రవేడుకలకు పంచాయతీరాజ్ విభాగం నుంచి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా పాల్గొన్నారు. గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా పలు అభివృద్ధి పనులు చేపట్టాం. గత రెండేళ్లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పేరుతో అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన కీలకమైన అంశాలతో తయారు చేసిన పుస్తకాల్ని జడ్పీ నిధుల ద్వారా అందించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డాం. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో జిల్లా పరిషత్ ఆస్తులు, భూములు అన్యాక్రాంతమైన వాటిని స్వాధీనం చేసు కోవడంతో పాటు రక్షణ చర్యలు చేపట్టాం. ఇలా పల్లెప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టడంతో రాష్ట్రంలో మాకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో మాట్లాడే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా అంటున్నారు హెనిక్రిస్టినా.

**మారుమూల ఉన్నా గుర్తించారు...**



గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరగడం, వ్యవసాయ కుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచి స్థానిక, రైతు సమస్యలపై అవగాహన పెంచుకున్నారు పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ. అమ్మాయిలకు చదువు ఎందుకనే సమయంలోనూ తన తల్లిదండ్రులు ఆమెను బిఎ వరకు చదివించారు. పెళ్లయిన తర్వాత భర్త వీరవల్లి చంద్రశేఖర్ తోడ్పాటుతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలో చెరువుల తవ్వకం, పూడికలు తీయించడం, పైపులైను ద్వారా మంచినీటిని అందించారు. మండలంలో ఆయా గ్రామాల్లో అక్షరాస్యత, పరిశుభ్రత, మద్యపాన నిషేధం, మౌలిక వసతుల కల్పన కోసం కృషిచేశారు. ఎక్కడో మారుమూల గ్రామమైన తోలేరు నుంచి నన్ను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉంది అంటున్నారు దుర్గాభవానీ. □

# కుర్తీపై పూల అందం



సీజన్‌ని బట్టి సౌకర్యవంతమైన దుస్తుల్ని ఎంచుకుంటాం. వాటికి అనుగుణంగానే ట్రెండ్‌లూ పుట్టుకొచ్చేస్తాయి. మొన్నటివరకూ జర్దోసీ మెరుపులు జిగేల్ మంటే, ఆపై సీక్విన్‌లు సందడి చేశాయి. ఇప్పుడు ఫ్లోరల్ ప్రింట్ల వంతు వచ్చేసింది. అలాగని పూల ఫ్యాషన్ కొత్తది కాకపోయినా బ్లూమింగ్ ప్రింట్స్ అంటూ వచ్చిన ఈ ఫ్లోరల్ డ్రెస్‌లు మాత్రం యువతరం మనసు దోచేస్తున్నాయి. కుర్తీలు, కో ఆర్డ్‌సెట్స్.. ఇలా అమ్మాయిలు ధరించే ప్రతి డ్రెస్‌పైనా కనిపిస్తున్నాయి. అలాగని, దుస్తులపై అక్కడకనచిన్నచిన్నగా ఈ పూలు కనిపిస్తాయనుకుంటే పొరపాటే. ఆర్టిస్టల ఆబ్‌స్ట్రాక్ట్ ఫ్లోరల్ పెయింట్‌ని తలపిస్తూ పెద్ద పెద్ద పూలతో కనికట్టు చేస్తున్నాయని.. పూలంటే అమితంగా ఇష్టపడే అమ్మాయిలను కట్టిపారేస్తున్నాయి. మీకూ నచ్చాయి కదూ!







## పదవవాడు

పూర్వకాలంలో ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాతానికి వెళ్లాలంటే చక్కటి రహదారులుకాని, వాహనాలు కానీ ఉండేవి కావు. చాలా కొద్దిమంది ధనవంతులు రథాలు, బండ్లు కలిగి ఉండేవారు. అటువంటి రోజులల్లో ఒక అరణ్యంలో పదిమంది ప్రయాణికులు వెళుతున్నారట. వారు కొంతదూరం ప్రయాణం చేసిన తరువాత వారికి ఒక నది అడ్డంగా వచ్చింది. వారిలో ఏ ఒక్కరికి కూడా ఈతరాదు. అందరు ఆ భగవంతుని మీద భారం వేసి జాగ్రత్తగా నదిని దాటాలని నిర్ణయించుకున్నారు. ఒకరి చేయి ఒకరు పట్టుకొని లోతయిన నదిని దాటారు. అవతలి తీరం చేరగానే అందరికి ప్రాణం లేచివచ్చినట్లు అయ్యింది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే తాము పదిమంది క్షేమంగా చేరామా లేక ఎవరైనా నదిలో మునిగి పోయారా, అని అనుకొని అందులో వారిని అందరిని లెక్కించమని చెప్పారు. అతను లెక్కించి తొమ్మిది మందే ఉన్నారు అని చెప్పాడు. అప్పుడు ఇంకొకడు లెక్కించాడు అతనికి తొమ్మిది మందే వచ్చారు. అట్లా ప్రతి ఒక్కరు లెక్కించారు. కానీ పదవవాని జాడ తెలియలేదు. అప్పుడు అందరు కలిసి తమలో ఒకడు నదిలో మునిగినట్లు నిర్ధారణ చేసుకొని ఏడవటం మొదలు పెట్టారు. ఆ సమయంలో నది ఒడ్డున వెళుతున్న ఒక బాటసారి వారిని చూసి విషయం కనుక్కొని తన ముందు మళ్లీ లెక్కించమని అన్నాడు అందులో ఒకడు తిరిగి లెక్కించి తొమ్మిదిమందే అని తేల్చాడు. విషయం తెలుసుకున్న ఆయన ఈ సారి మీరంతా వరుసలో ఉండండి నేను లెక్కిస్తాను అని చెప్పి గణిస్తే పదిమంది తేలారు. అప్పుడు వారంతా సంతోషించి తమకు ఒకడు తక్కువ ఎందుకు వస్తున్నాడు అని అడిగారు. నాయనలారా మీలో లెక్కించే వాడు తనను తాను లెక్కించుకోలేదు అందుకే ఒకడు తగ్గాడు అని చెప్పి వారికి వివరణ ఇచ్చాడు.

సరిగ్గా ఈ కథలోలాసే మనంకూడా పదవ వాడిని తెలుసుకోవటం లేదు. ఎంతసేపు బయట తొమ్మిది మందిని లెక్కిస్తూ పదవ వానిని లెక్కించకుండా పదవవాడు దొరకటం లేదని బాధపడుతున్నాము. నిజానికి ఆ పదవవాడిని నేనే అనే ఎరుక కలగటమే వేదాంత రహస్యంగా మనకు మన అద్వైత గురువుగారు శ్రీ ఆదిశంకరాచార్యులవాడు వారి అనేక గ్రంథాలద్వారా తెలియ చేశారు. మనం మనలో వున్న భగవంతుని తెలుసుకోక బయట గుడులలో గోపురాలతో వెతుకుతూ అజ్ఞానంలో జీవనాన్ని సాగిస్తున్నాము. క్షేత్రాలు, తీర్థాలు, కేవలం నీకు తాత్కాలిక మానసిక ఆనందాన్ని ఇచ్చే సాధనాలు మాత్రమే. నిజానికి శాశ్వత ఆనందం కేవలం తనలోని పదవవాడని తెలుసుకున్నప్పుడు మాత్రమే కలుగుతుంది.

పై కథలో ఒడ్డున ఉండి వాళ్లను లెక్కించినవాడు ఎవడో కాదు అతనే సత్గురువు. ఆయన సాన్నిద్యంలోనే మనకు సాధనకు ఊతం లభిస్తుంది. ఆది శంకరాచార్యుల వంటి సద్గురువు మనకు లభించటం మనం చేసుకున్న పూర్వ జన్మ సుకృతం. ఆచార్యుల వారి బాటలో నడుద్దాం. మన జన్మ తరింపచేసుకుందాం. దయచేసి నేనే సద్దురువును నన్ను కొలవండి. ఆరాధించండి అని ఈ రోజుల్లో అనేకమంది తారసపడుతున్నారు. వారి వెంట వెళ్లి మీ అమూల్య జీవిత కాలాన్ని, ధనాన్ని వృధా చేసుకోకండి. ముక్తికి మార్గం కేవలం అద్వైతం ఒకటే. శంకరులను మించిన గురువు లేరు. ప్రతి సాధకుడు ముందుగా శ్రీకృష్ణ భగవానులు మనకు ఇచ్చిన అమూల్య సంపద ఐన శ్రీ భగవత్ గీతను పఠించి అర్థం చేసుకొని గృహస్థాశ్రమాన్ని చక్కగా నిర్వహించి తరువాత ఆది శంకరుల వేదాన్త గ్రంథాలను పఠించి పాఠించిన ముక్తి కలగటం తథ్యం.

**- సి. భార్గవ శర్మ**



ఆధ్యాత్మికం

## రోజ్ కోకోనట్ బర్ఫీ



**కావలసినవి :** కొబ్బరి తురుము-3 కప్పులు, పంచదార-2 కప్పులు, పాలు-అర కప్పు, పాలపొడి-అర కప్పు, రోజ్ సిరప్-పావు కప్పు, నెయ్యి 2 చెంచాలు, యాలకుల పొడి-అర చెంచా, డ్రైఫ్రూట్స్ పలుకులు- చారెడు.

**తయారీ :** కొబ్బరి తురుమును ఒక పాత్రలోకి తీసుకుని పాలు, రోజ్ సిరప్‌లు వేసి బాగా కలపాలి. చివరోల్ల నెయ్యి యాలకుల పొడి వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పల్లెంలో వేసి సమంగా సర్ది, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. కొంచెం అదిమినట్లు చేసి, ఫ్రిజ్‌లో ఉంచాలి. ఓ అరగంట తర్వాత ముక్కలుగా కట్‌చేసుకోవాలి. ఇలా సులువుగా తయారైపోతుందన్నమాట రోజ్ కోకోనట్ బర్ఫీ. □

**చెలి చిట్కా**

✦ మిక్సీలో ఎండుద్రాక్ష వేసేటపుడు కొద్దిగా నిమ్మరసం కలిపితే ద్రాక్షలు బ్లేడ్‌కు అంటుకోకుండా వుంటాయి.

✦. కొత్తిమీర పొడికి కొద్దిగా ఉప్పు నిల్వవుంచితే ఎక్కువకాలం తాజాగా వుంటుంది.

✦ ఆమ్లేట్ లావుగా రావాలంటే సొన గిలకొట్టాక కొద్దిగా నీరు కలపాలి. □

**ఆరోగ్య భాగ్యం**

## జీర్ణక్రియ మందగించడం




**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

జీర్ణక్రియ ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఆహారం సరిగా జీర్ణం కాక, జీర్ణశక్తి పూర్తిగా తగ్గిపోవడాన్ని జీర్ణక్రియ మందగించడం అంటారు.

**కారణాలు :** అధిక ఆహారం, ఒకే రకమైన ఆహారం తీసుకోవడం, రుచి లేదని తినకపోవడం, టైమ్ ప్రకారం తినకపోవడం పనిలో పడి గబగబ తినడం, సరిగా నమలకపోవడం, కార్బోహైడ్రేట్స్, జంక్‌ఫుడ్, షుగర్, ఉప్పు, మసాలాలు ఎక్కువగా తినడం, హానికరమైన అలవాట్లు, చెడిపోయిన ఆహారాన్ని తినడం, నీళ్ళు సరిగా త్రాగకపోవడం, వత్తిడి, నిద్రలేమి, జీర్ణకోశ ఎంజైమ్స్ లోపం వల్ల, జఠర రసం ఉత్పత్తి ఎక్కువైనా, పండ్లు, కూరగాయలు తినకపోవడం, ఇన్ఫెక్షన్స్, కేన్సర్స్, ఇరిటబుల్ బవల్‌డిసీజ్, సీలియాక్ డిసీజ్ వంటి జీర్ణకోశ వ్యాధులున్న, ప్రేవుల్లో గట్ బ్యాకీరియా సరిగా లేకపోయిన, జీర్ణకోశంలోని జిగురు పొరల సామర్థ్యం లేకపోయిన, తగ్గిన, డైజేషన్ తగ్గి అనేక జీర్ణకోశ సమస్యలు ఉత్పన్నమవుతాయి.

**లక్షణాలు :** కడుపు త్వరగా నిండిపోతుంది. తిన్న తర్వాత పొట్ట ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, అనీజీగా ఉండడం, వికారం, వాంతులు ఎసిడిటీ, ఆసిడ్ రిఫ్లెక్స్, తిన్న ఆహారం తిన్నట్లే మలంలో రావడం మలం జిడ్డుగా, బంకగా, లూజ్‌గా కావడం, మలబద్ధకం వంటి జీర్ణ కోశ వ్యాధులు వస్తాయి, ఐరన్, జింక్, మెగ్నీషియం, బి కాంప్లెక్స్ లోపం ఏర్పడుతుంది. చర్మంపై మంట ఇరిటేషన్, దద్దుర్లు, దురదలు వంటి ఎలర్జీలు ఏర్పడతాయి. ఫుడ్ ఎలర్జీ, నీరసం, అలసట నిద్ర పట్టకపోవడం, మైగ్రేజ్ తలనొప్పి, బరువు పెరగడం లేదా తగ్గడం, రోగ నిరోధక శక్తి తగ్గడం, మూడ్ ఛేంజ్స్, నోరు దుర్వాసన, శరీరం నుండి చెడు వాసన రావడం, రుమాటాయిడ్ అర్థ్రయిటిస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు సంభవిస్తాయి. ఏదైనా ఆహారాన్ని ఎక్కువగా తినాలనిపించడం, అజీర్తి, పుల్లటి త్రేన్పులు, అపాన వాయువు లెక్కువగా పోవడం వంటి అనేక లక్షణాలు ఆహారం సరిగాఅరగకపోవడం వల్ల వస్తాయి.

**జాగ్రత్తలు :** ✦ సాధారణంగా శీతాకాలంలో, వర్షా కాలంలో జీర్ణక్రియ కొంత మందగిస్తుంది. కాబట్టి ఆయా సీజన్‌ల్లో దొరికే పండ్లు, కూరగాయల్ని తీసుకోవాలి.



✦. ఎడమ వైపు పడుకోవడం వల్ల జీర్ణమైన ఆహారం చిన్న ప్రేగు నుండి పెద్ద ప్రేగుకు గురుత్వాకర్షణ శక్తి వల్ల సులభంగా కదులుతుంది. కడుపు ఎడమవైపే ఉండడం వల్ల వత్తిడి పెరిగి త్వరగా జీర్ణం కావడానికి అవకాశముంది.

✦ ఎక్కువగా పెయిన్ కిల్లర్స్, ఆంటి బయాటిక్స్ మందులు వాడరాదు.

✦ భోజనానికి మధ్య ఎక్కువ, తక్కువ సమయం ఉండరాదు.

✦. భోజనం చేసిన తర్వాత స్నానం చేయరాదు. □

## ఈ పెరటి తోటలు ప్రత్యేకం !



బాల్కనీ లోనో, పెరట్లోనో కాస్తంత చోటుంది కదా.. నాలుగు పూల మొక్కలో, పండ్ల మొక్కలో పెంచేద్దాం.. అనుకోవడం పాత ట్రెండ్. మహిళల ఆలోచనలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాము చేసే పని ఇతరులకన్నా భిన్నంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే పెరటి తోటల పెంపకంలో రకరకాల కాన్సెప్టులూ వచ్చేశాయి. ఒకసారి వాటిని చూసేయండి.

**సలాడ్ గార్డెన్:** మనమంతా కాయగూరలను సలాడ్‌లుగా చేసుకుని తింటాం కదా. అందులో ఎక్కువగా ఉపయోగించే ముల్లంగి, చెర్రీ టమాటా, పాలకూర, క్యారెట్, కీరదోస వంటివి ఒకేచోట పెంచేస్తారు. ఇక వాటి కోసం వెదుక్కునే పని ఉండదన్నమాట.

**హెర్బల్ గార్డెన్:** ఔషధ గుణాలుననన మొక్కలనీనన ఒకే వేదికపై పెంచడం కొత్త ట్రెండ్. తులసి, అరిగానో, వాము, పుదీనా, మెంతులు, రోజ్‌మేరీ వంటివన్నీ పెరట్లో పెంచేస్తున్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఏవైనా వచ్చాయనుకోండి పెరట్లోని మొక్కలను ఉపయోగించి చిట్కాలు పాటిస్తే చాలు. ఇంకా వంటల్లోనూ వాటిని వాడుకోవచ్చు.

**సాస్ గార్డెన్:** రకరకాల సాస్‌లు, సూప్‌లలో సాధారణంగా వాడే పదార్థాలను పెరట్లోనే పండించేస్తున్నారు. బుష్ టమాటా, తులసి, ఉల్లి, అరిగానో వంటివి ఈ గార్డెన్ ఉంటాయి.

**ఎడిబుల్ ఫ్లవర్ గార్డెన్ :** కొన్ని పువ్వులు ఇంటికి అందాన్నే కాదు.. ఒంటికి ఆరోగ్యాన్నీ ఇస్తాయి. అలాంటి పూల మొక్కలను ఒకే తోటలో పెంచేస్తే.. కాలెండ్యులా, నాస్టూరియం వంటి పూల మొక్కలు ఈ జాబితాలో ఉన్నాయి. □

# 'హరి హర వీర మల్లు' షూటింగ్ షురూ



పవన్ స్టార్ పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రం ప్రకటించిన నాటి నుంచే అంచనాలు ఉన్నాయి. అయితే అనుకోని కారణాలతో గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న చిత్ర బృందం ఇప్పుడు వరుస అప్డేట్లను ప్రేక్షకుల కోసం విడుదల చేస్తూ వస్తోంది. అందులో భాగంగా ఒక కీలకమైనా అప్డేట్‌ని తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రానికి సంబం ధించిన రెగ్యులర్ షూటింగ్‌ను ఆగస్టు 14న తిరిగి ప్రారంభించినట్లు తాజాగా చిత్ర బృందం వెల్లడించింది. అలాగే ప్రముఖ యాక్షన్ దర్శకుడు స్టంట్ సిల్వ ఆధ్వర్యంలో ఒక భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరణ ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ భారీ యుద్ధ సన్నివేశ చిత్రీకరణలో సుమారు 400-500 మంది ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారు. పవన్‌కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో బీజీగా ఉన్న సంగతి తెలిసిందే. జనసేనపార్టీ అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా ఆయన ప్రజాసేవకు తన సమయాన్ని కేటాయిస్తున్నారు. అదే సమయంలో తాను అంగీకరించ సినిమాలను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. పవన్ కళ్యాణ్ కూడా మరికొద్ది రోజుల్లో 'హరి హర వీరమల్లు' చిత్రీకరణలో పాల్గొంటారని చిత్ర బృందం వెల్లడించింది. మునుపెన్నడూ చూడని విధంగా పవన్‌కళ్యాణ్‌ని ఒక అద్భుతమైన యోధుడిగా ప్రేక్షకులు ముందుకు తీసుకువచ్చేలా ఈ యుద్ధ సన్నివేశాలు చిత్రీకరించేందుకుగాను నిర్మాణ సంస్థ భారీ షెడ్యూల్‌ను ప్లాన్ చేసింది. పవన్‌కళ్యాణ్ తన నటన జీవితంలో మొదటిసారిగాచారిత్రాత్మక యోధుడుగా కనిపించనున్నారు. త్వరలోనే 'హరహర వీరమల్లు పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్‌తో ప్రేక్షకులందరికీ ఒక సరికొత్త అనుభూతిని పంచుకునేందుకు సిద్ధమవుతున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ ఈ చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకున్న తరువాత, ఇటీవల విడుదలైన టీజర్ అభిమానులతో పాటు, సినీ ప్రేమికులలో ఈ చిత్రంపై భారీ అంచనాలను ఏర్పడేలా చేసింది. ఇక ఈ ప్రతిష్టా త్మక చిత్రంలో బాలీవుడ్ సంచలనం నటుడు బాబీడియోల్, లెజెం డరీ నటుడు అనుపమ్ ఖేర్ సహా అనేక మంది ప్రముఖ నటీనటులు కూడా భాగమయ్యారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, లెజెండరీ కళా దర్శకుడు తోటతరణి ఈ చిత్రం కోసం అద్భుతమైన సెట్‌లను రూపొందిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. లెజెండరీ నిర్మాత ఏఎం రత్న సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్‌రావు ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' త్వరలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# ఎంజాయ్ చేసే మూవీ 'ఆయ్'

నార్నే నితిన్, నయన్ సారికలు హీరో హీరోయిన్లు జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా వచ్చిన చిత్రం 'ఆయ్'. ఈ సినిమాకు అంజికే మణిపుత్ర దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేశారు. సినిమా సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సందర్భంగా నిర్మాత బన్నీవాస్ మీడియాతో మాట్లాడుతూ 'ఆయ్' సినిమా సంబంధించిన విశేషాలను తెలియజేశారు.

అనీల్ రావిపూడి డైరెక్షన్ టీమ్‌లో డైరెక్టర్ అంజిగారు చాలా సినిమాలకు వర్క్ చేశారు. మా కో ప్రొడ్యూసర్స్ రియాజ్, భాను ఈ స్క్రిప్ట్‌ను నా దగ్గరకు తీసుకొచ్చారు. అమలాపురం కుర్రాడు కథ వినాలని కో ప్రొడూసర్స్ చెప్పారు. వాళ్లేమో నాకు మంచి మిత్రులు కావటంతో సరే విందామని కూర్చున్నాను. రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా నవ్వాను కూకట్‌ల రెండున్న గంటలు నాన్‌స్టాప్‌గా నవ్వాను. కూకట్‌పల్లిలో విశ్వనాథ్‌లో సినిమా రిలీజ్ తర్వాత ఆడియెన్స్ తో కలిసి చూస్తున్నప్పుడు నా ఎదురు సీట్‌లో ఉన్న వ్యక్తి నవ్వలేక నిలుచున్నాడు. అప్పుడర్థమైంది. నేను కథ విన్నప్పుడు నేను ఏదైతే ఫీలయ్యానో అది నిజమైందనిపించింది. నేను కథ విన్నప్పుడు ఎలాగైతే ఎంజాయ్ లచేశానో దాన్ని స్క్రీన్‌పై చూసి ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాలో పాత్రలంతా డిజైన్ చేసింది అంజిగారే. తనది అమలాపురం దగ్గర్లలోని చిన్నపల్లెటూరు అందువల్ల అక్కడి పాత్రలను సహజంగా ఉండేలా రాసుకున్నారు. నేను కూడా అదే ప్రాంతంలో పుట్టి పెరగటం వల్ల ఆయన చెప్పగానే కనెక్ట్ అయ్యాను. సాధారణంగా మనం సినిమాల గురించి మాట్లాడుకునేటప్పుడు మాట్లాడుకునేటప్పుడు మలయాళం వాళులన చాలా నేచురల్‌గా చేస్తారని అంటుంటాం. అలాంటి సినిమా మనం ఎందుకు చేయకూడదనుకున్నాను అందుకనే అంజి ఈ కథ ఫిబ్రవరిలో చెబితే ఎండాకాలంలో షూట్ చేస్తే ఎండ ఎక్కవగా ఉంటుందిన, వర్షాలు పడే వరకు.. ఆగాను.. ఆగస్టులో షూటింగ్ స్టార్ట్ చేశాం. సినిమాలో ఎండ ఉంటే అది సినిమాకు కరెక్ట్ కాదని షూటింగ్‌ను ఆపేసిన రోజులు కూడా ఉన్నాయి. చాలా ఎఫర్ట్ పెట్టి చేశాం. సినిమాలో ఎండ ఉంటే అది సినిమాకు కరెక్ట్ కాదని షూటింగ్‌ను ఆపేసిన రోజులు కూడా ఉన్నాయి. చాలా ఎఫర్ట్ పెట్టి చేశాం. సినిమా పక్కా ఎంటర్‌టైనర్. కథ కన్నా ఎంటర్‌టైన్మెంట్, గుడ్ మూమెంట్స్ అన్నీ ఉన్నాయి. అయితే ఈ రోజున్న ట్రెండ్ అవి మాత్రమే సరిపోవు. అమలాపురం వంటి ఏరియాలో సినిమాను చేసేటప్పుడు చిన్న క్లాస్ టచ్ ఉండాలని అందరం అనుకున్నాం. అందుకోసం వర్షం ఉంటే బావుంటుందని నిర్ణయించుకున్నాం. దాన్ని ఒక సబ్జెక్ట్‌గా యాడ్ చేసుకుంటూ వచ్చాం. దీని షూటింగ్‌కు కాస్తా ఎక్కువ రోజులు పట్టింది. మబ్బులో షూటింగ్ చేయాల్సి ఉంటుంది. ఎండ ఎక్కువగా ఉంటే షూటింగ్ వాయిదా వేసుకుంటూ వచ్చాం.

ఆయ్ సినిమా షోస్ పెంచాలని డిమార్ చేస్తున్నారు. మేం కూడా పెంచుతున్నాం. డిస్కషన్స్ జరుగుతున్నాయి.

నాలైఫ్‌లో గ్రేట్ రిలేషన్స్ ఉన్నాయంటే ఫ్రెండ్‌షిప్. నేను ఈ స్టేజీలో ఉన్నానంటే నా స్నేహితులే కారణం. బన్నీకాదు. చాలామంది స్నేహితులు. ఎస్‌కెఎన్. మారుతి వంటి వారున్నారు. చిన్న సినిమా తీసిపెద్ద సక్సెస్ కొట్టినప్పుడు ఈ కిక్ వేరే ఉంటుంది. నార్నే నితిన్ పెద్ద ఫ్యామిలీ నుంచి వస్తున్న హీరో. ఈ సినిమా చేయడానికి ముందు మ్యాడ్ రిలీజ్ కాలేదు. హీరోగా తను చేస్తున్నారంటే వాళ్లకు కమర్షియల్‌గా కొన్ని ఆలోచనలుంటాయని అనుకున్నాను. కానీ తనకు ఏ సినిమా వర్కవుట్ అవుతుందనే విషయం బాగా తెలుసు. గ్రౌండెడ్ పర్సన్. జడ్జ్‌మెంట్ బావుంది.

కథ, జోనర్ బట్టి సినిమా చేయాలి. సినిమా పెద్దదైనా, చిన్నదైనా రెండింటికి కష్టమొకటి. తండేల్ సినిమా షూటింగ్ జరుగుతుంది. డిసెంబర్‌లో రిలీజ్ అనుకున్నాం. తండేల్ సినిమాకు సంబంధించిన సీజీవర్క్ మీద ఫోకస్ చేయాల్సి ఉంది. అన్నీ చూసుకుని రిలీజ్ డేట్ మీద క్లారిటీ వస్తుందనుకుంటున్నాను.


నిర్మాత బన్నీ వాస్

# 23న 'డీమాంటీ కాలనీ 2'

బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్ 'డీమాంటీ కాలనీ2' ఈ నెల 23న తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమా అరుల్ నిధి, ప్రియ భవానీశంకర్ జంటగా నటించారు. అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్ పాండియన్ ఇతర పాండియన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని జ్ఞానముత్తు పట్టరై, వైట్ నైట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజ్‌వర్మ ఎంటర్‌టైన్‌మెంట్, శ్రీ బాలాజీ ఫిలింస్ నిర్మిస్తున్నాయి. విజయ సుబ్రహ్మణ్యం, ఆర్.సి.రాజ్‌కుమార్ నిర్మాతలు. దర్శకులు అజయ్ ఆర్ జ్ఞానముత్తు రూపొందించారు. 'డీ మాంటీ కాలనీ2' సినిమా ఈ నెల 15న తమిళంలో రిలీజై మంచి సక్సెస్ అందుకుంది. 'తంగలాన్' వంటి పెద్ద సినిమాతో రిలీజై బాక్సాఫీస్ వద్ద పోటీని తట్టుకుని ప్రేక్షకాదరణ పొందుతోంది. 'డీమాంటీ కాలనీ2' తెలుగులో ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హారర్ థ్రిల్లర్స్‌ను బాగా ఇష్టపడే తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాకు ఘన విజయాన్ని అందిస్తారని మూవీ టీమ్ ఆశిస్తోంది. ఇప్పటికే తెలుగులో రిలీజైన 'డీమాంటీ కాలనీ2' ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. థియేటర్స్‌లోనూ ఇదే రిజల్ట్‌ను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు మేకర్స్. నటీనటులు: అరుల్‌నిధి, ప్రియ భవానీశంకర్, అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవింద్‌రాజన్, సర్జనోఖాలిద్, అర్చన రవిచంద్రన్. టెక్నికల్ టీమ్: మ్యూజిక్: సామ్ సీఎస్, సినిమాటోగ్రఫీ: హరీస్‌కన్నన్, ఎడిటర్: కుమారేష్.డి, పీర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: బి సురేష్‌రెడ్డి, బి. మానసరెడ్డి, రచన దర్శకత్వం: అజయ్ ఆర్‌జ్ఞానముత్తు.



# సస్పెన్స్ థ్రిల్లర్ 'పార్క్' ట్రైలర్ రిలీజ్

థమన్ కుమార్, శ్వేతా దొరతి లీడ్ రోల్స్‌లో ఇ.కె.మురుగన్ దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్'పార్క్'. ఇప్పటికే తమిళ్‌లో విడుదలైన ఈసినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని నిర్మాత పి శ్రీనివాస్ గౌడ్ సొంతం చేసుకున్నారు. దీప ఆర్ట్స్ బ్యానర్‌పై తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త కుమారులు అనుమానాస్పదంగా హత్య గావించబడి, ఆ మృతదేహాలు గోడాన్‌లో దొరికాయి అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన తెలుగు ట్రైలర్ నెక్ట్స్ ఏం జరుగుతుందనే క్యూరియాసిటీ కలిగించింది. మర్డర్ మిస్టరీ, పోలీస్ ఇన్వెస్టిగేషన్, హారర్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంత గ్రిప్పింగ్‌గా సాగింది. యాక్టర్స్ పెర్ఫార్మెన్స్, టెర్రిఫిక్ విజువల్స్, బిజిఎం అన్నీ టాప్ క్లాస్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది. సహ నిర్మాత పి.హేమంత్ మాట్లాడుతూ, ఇదొక స్పన్ థ్రిల్లర్ మూవీ. అటు ఫ్యామిలీ ఆడియన్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మించాం. త్వరలోనే భారీస్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాము అని తెలిపారు. నటీనటులు:తమన్ కుమార్, శ్వేత దొర్నే, బ్లాక్ పాన్డి, క్రేన్ మనోహర్, రేఖ సురేష్, కరాటేరాజ, జయంతిమాల, రంజన్ నచియార్, యోగిరామ్, విజయ్ గణేష్. టెక్నికల్ టీం: దర్శకత్వం ఇ.కె.మురుగన్, నిర్మాత: పి.శ్రీనివాస్ గౌడ్, సహ నిర్మాత: పి.హేమంత్ సినిమాటోగ్రఫీ: పాండియన్ కుప్పన్ ఎడిటర్: గురుసూర్య. మ్యూజిక్: హమారా సివి, కొరియోగ్రఫీ: రాబర్ట్ మాస్టర్, సురేష్ సిద్ధి, ఆర్ట్: బాలాజి డి. శ్రీనివాసన్, లిరిక్స్: ఎన్.ఎ.రాస, సింగర్: సుచిత్ర, సరత్ ఎస్.మాధవ్, పద్మలత, కూకారిక్, ఫైట్స్: ఎస్.ఆర్.హరి మురుగన్, పిఆర్వో: వంశీ శేఖర్.



# శరవేగంగా 'సర్దార్ 2' షూటింగ్

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం సర్దార్ 2 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈచిత్రంలో మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. 'సర్దార్'లో ఆకట్టుకున్న రజిషా విజయన్ ఇప్పుడు సర్దార్ 2లో కూడా క్రూషియల్ రోల్ పోషిస్తున్నారు. మేకర్స్ ఆమె కె వెల్‌కమ్ బ్యాక్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియన్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్‌నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ఎపి పాప్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: కార్తి, ఎస్ జె సూర్య, మాళవిక మోహన్, ఆషికా రంగనాథ్.



# విడుదలకు సిద్ధం 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న 'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర కంపోజ్ చేసిన ఆల్బమ్ సూపర్‌హిట్ అయింది. ఇప్పటివరకూ విడుదలైన పాటలన్నీ చార్ట్ బస్టర్ అయ్యాయి. సందీప్ రెడ్డి వంగా విడుదల చేసిన టీజర్ సంచలనం సృష్టించింది. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మించిన పొట్టేల్ విడుదలకు సిద్ధమవుతోంది. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాని దసరా పర్ఫెక్ట్ రిలీజ్ టైం. దసరా తెలంగాణలో అతిపెద్ద పండుగ. సినిమాకి హాలిడేస్ అడ్వాంటేజ్ ఉంటుంది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్.



# సెప్టెంబర్ 7న 'భలే ఉన్నాడే'

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ భలే ఉన్నాడే రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రాజ్ తరుణ్ లుక్ అండ్ ఎక్స్‌ప్రెషన్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఈ చిత్రానికి సక్సెస్‌ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. నగేష్ బానెల్లా డిఓపిగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివ కుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. బి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: రాజ్ తరుణ్, మనీషా కంద్కూర్, సంగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, లీలా శాంసన్, వీటివి గణేష్, హైపర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యంగార్, రాచా రవి, సుదర్శన్, శ్రీనివాస్ వడ్లమాని, మణి చందన, పటాస్ ప్రవీణ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జె శివసాయి వర్ధన్, ప్రెజెంట్స్: మారుతీ టీమ్, నిర్మాత: ఎన్.వి.కిరణ్ కుమార్: బ్యానర్: రవికిరణ్ ఆర్ట్స్, డిఒపి: నగేష్ బానెల్లా, సంగీతం: శేఖర్ చంద్ర, ఎడిటర్: శ్రీకాంత్ పట్నాయక్ ఆర్. ఆర్ట్: సురేష్ భీమగాని, ప్రొడక్షన్ డిజైనర్: శివ కుమార్ మచ్చ, పిఆర్వో: వంశీ-శేఖర్.





# అన్న క్యాంటీన్లు నిరంతరం కొనసాగిస్తాం: మంత్రి నారాయణ



**నెల్లూరు,ఆగస్టు16ప్రభావార్త** వైద్యం : పేదవాడి అకలి తీర్చే అన్న క్యాంటీన్లను రాష్టంలో నిరంతరం కొనసాగిస్తామని రాష్ట మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ పోంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన నెల్లూరులోని చేపల మార్కెట్ వద్ద వున్న అన్న క్యాంటీన్‌ను నెల్లూరు పార్లమెంట్ టీడిపి ఆధ్యక్షుడు అబ్దుల్ అజీజ్,పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి కోటం రెడ్డి శ్రీనివాసుల రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రూ.15కే పేదవారికి మూడపూటలా బోజనం పెట్టే అన్న క్యాంటిన్‌లను గత వైసిపి ప్రభుత్వం మూసివేసి నిరుపేదల కడుపుకోట్టిందన్నారు. రాష్టంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోలివిడతగా రాష్టంలో 100 అన్న క్యాంటిన్‌లు ప్రారంభించడం జరిగింద న్నారు. అన్న క్యాంటిన్‌లను ప్రోత్సహిం చేందుకు అనేక మంది దాతలు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. 2014.. 19 సంవత్సరాలలో 203 అన్న క్యాంటీన్‌లను మంజూరు చేసి అప్పుడే 183 అన్న క్యాంటిన్‌లను ప్రారంబించినట్లు ఆయన గుర్తు చేశారు. అన్న క్యాంటిన్‌ల వల్ల పేదవారు రూ.5కే నాణ్యమైన ఆహారాన్ని కడుపునిండా తింటున్నారని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా ఇటువంటి క్యాంటీన్‌లు లేవన్నారు. ఒక్క రోజుకు 2 లక్షల 25 వేల మంది అన్న క్యాంటిన్‌లలో బోజనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం 100 అన్న క్యాంటిన్‌లు ప్రారంబించామని మిగిలినవి సెప్టంబరు నెలలో ప్రారంబిస్తామన్నారు. నెల్లూరు రూరల్‌లో కూడా అన్న క్యాంటిన్‌లు ఏర్పాటు చేయాలని గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. అన్న క్యాంటిన్‌ల నిర్వహణ కోసం దాతలు ముందుకు వస్తున్నారని శ్రీనివాసరావు అనే దాత రూ.1కోటి విరాళం ఇవ్వగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కూడా రూ.1 కోటి విరాళం ఇచ్చిందన్నారు.

# నీలకంఠేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, ధ్వజారోహణంతో శ్రీకారం

## - సారె అందించిన నఎమ్మెల్యే - సిబ్బందికి విధుల కేటాయింపు

**శ్రీకాళహస్తి రూరల్,ఆగస్టు 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ధ్వజారోహణతో ప్రారంభ మయ్యాయి. స్థానికశాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఉదయం ఆలయంలో భక్తి శ్రద్దలతో సారె అందించారు. శాసనసభ్యుడుగా సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత తమ స్వగ్రామంలో నిర్వహిస్తున్న మొదటి ఉత్సవం కాబట్టి అంగరంగవైభవంగా భక్తుల మనో భావాలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి గతంలో నిర్వహించే ఉత్సవాల తీరును తమ సిబ్బందితో చర్చించారు. ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాల్లో ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేవస్థానం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరులో వెలసిన అన్నపూర్ణాసమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహణకు ఆలయాదికారులు, సమీక్షించారు. ఈ నెల 16 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. ఈ మేరకు ఇఓ మూర్తి ప్రత్యేక సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులుజారి చేసారు. ఇక్కడ ఉత్సవాలకు సంబంధించి జూనియర్ అసిస్టెంట్ వై.లక్ష్మయ్య,, రికార్డు అసిస్టెంట్ జి.దుర్గా ప్రసాద్‌లను నియిమించారు. వీరి పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల అంకు రార్పణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఆలయంలోని ఓ మూల హోమాలు నిర్వహించారు. కలశాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



రైటప్: నీలకంఠేశ్వరస్వామికి సారె తీసుకువస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



# అసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం

## శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**కాణిపాకం,ఆగస్టు 16 ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం దోపీడీదారుల వల్ల రాష్ట్రం నాశనమయ్యిందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. కాణిపాకం ఆలయ దర్శనార్థం కుటుంబసమేతంగా వచ్చిన ఆయన స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్‌తో కలసి ఆలయ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటగా కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని, తిరుచానూరు పద్మావతి అమ్మవారిని, కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారిని కుటుంబసమేతంగా దర్శించుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గత ప్రభుత్వ పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి భవిస్యత్ ఇవ్వాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. అలాగే ఏపార్టీకైన సరే తాను చెప్పదలచుకున్నది ఒక్కటేనని సభా సంప్రదాయాలను పాటించి రాష్ట్ర భవిస్యత్‌ను దృష్టిలో వుంచుకుని సభలో చర్చ్యజరగాలన్నారు. ప్రతి అంశంపై చర్చ జరగాలని ప్రజలకుతద్వారా అవగాహన వస్తుందన్నారు. అపుడే మనం ఏ చేస్తున్నాం? మన లక్ష్యం ఏమిటని నాయకులకు అర్థం అవుతుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు. అలాగే అసెంబ్లీలో అసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి త్వరగా పూర్తైయి దేశంలో నెంబర్‌వన్‌గా వుండాలని, పోలవరం పనులు చేపట్టడం ద్వారా త్రాగునీరు, సాగునీరు సమస్య పరిష్కరమవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివ1ద్దిఇ దృష్టిలో వుంచుకుని నాయకులు పనిచేయాల్సిన అవసరముందన్నారు. అన్ని పార్టీలకు తాను చేప్పేది ఒకటేనని సభకు కొన్ని నియమాలు సంప్రదాయాలు వుంటాయని సభ సంప్రదాయాలను గౌరవించి రాష్ట్రఅసెంబ్లీలో అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం భవిష్యత్ కోసం సభ్యులు మాట్లాడాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# ప్రగతి పథంలో గుంతకల్లు రైల్వే డివిజన్

## - వంద శాతం పూర్తి అయిన విద్యుదీకరణ : డిఆర్‌ఎం విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని డిఆర్‌ఎం విజయ్‌కుమార్ అన్నారు. భారతదేశ 78వ స్వాతంత్రర్య దినోత్సవం సందర్భంగా స్థానిక రైల్వే క్రీడా మైదానంలో జరిగిన పతాకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్‌లో విద్యుదీకరణ వందశాతం మైలురాయిని దాటిందని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. డబ్బింగ్ రైలు మార్గం పనులు కూడా మద్దికెర-గుంతకల్లు మధ్య 10.748 కి.మీ., మల్కాపురం-డోన్‌ల మధ్య 11,232 కి.మీలు బేతం చెర్ల-బుగ్గానపల్లి మధ్య 6,233 కి.మీ డబ్లింగ్ రైలు మార్గాలను ఈ ఏడాది జులైనాటికి పూర్తి చేసామన్నారు. బుగ్గానపల్లి-క్రిష్ణమ్మకోన-ప్రాణ్యం-నంద్యాల మార్గంలో త్వరలో రైలు మార్గాలను నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే ఎన్ఐ సాంకేతిక పనులను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధనలో తొలినాలుగు ఏప్రిల్-జులై మాసాల్లో గుంతకల్లు డివిజన్ రూ.668.54 కోట్ల రూపాయల స్థూల ఆదాయాన్ని అర్జించిందన్నారు. అలాగే 3,624 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.241.15 కోట్ల రూపాయలను, 13,954 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.351.76 కోట్ల రూపాయల ఆ ద ా య ా ని్న ఆర్జించామన్నారు. అలాగే సరుకు రవాణేతర వనరులు రూపేణ రూ.5.20 కోట్ల రూపాయల ఆదాయాన్ని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిషన్ జీరో స్క్రాప్ అమలులో భాగంగా డివిజన్‌లో స్క్రాప్ వి క్ర య ా ల న ు రూ.48 కోట్ల రూపాయల నిర్దేశిత లక్ష్యానికిగాను తొలి నాలుగు మాసాల్లోనే రూ.30.47కోట్లరూపాయలను విక్రయాలను పెంపొందిస్తున్నామన్నారు. రేణిగుంట-గుంతకల్లు-వాడి, ధర్మవరం-గుత్తి సెక్షన్లలో వేగ పరిమితిని గరిష్టంగా గంటకు 130 కి.మీలకు పెంచామని చెబుతూ, ధర్మవరం-పాకాల, ధర్మవరం-చిగిచెర్ల, డోన్-పెండేకల్లు, ఎద్దులదొడ్డి-మద్దికెర సెక్షన్‌లలో సైతం వేగ పరివి ుతిని గరిష్టంగా 110 కి.మీలకు పెంచా మని చెప్పారు. వినియోగదారుల అంచ నాలకు అను గుణంగా మెరుగైన, ఆధునిక సౌకర్యాల కల్పనకు అత్యంత ్రాధాన్యతనిస్తూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో డివిజన్ పరిధిలో రూ.234 కోట్ల రూపాయల వ్యయంతో 17 స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు చేపట్టామన్నారు.



గుంతకల్లు రైల్వే డివిజన్‌ను ప్రగతిని వివరిస్తున్న డిఆర్‌ఎం

# అన్నక్యాంటీన్‌కు ఇచ్చే విరాళాలకు ఎస్‌బిఐ ఖాతా

**విజయవాడ ఆగస్టు 16 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో శుక్రవారం 99 అన్న క్యాంటీన్‌లు పునఃప్రారంభమయాయి. మొత్తం 100 అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఈ నెల అందుబాటులోకి తీసుకుని వస్తోంది. గురువారం గుడివాడలో అన్న క్యాంటీన్ సీఎం చంద్రబాబు,ఆయన సతీమణి నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ క్రమంలో మిగిలిన 99ని ఆయా పట్టణాల్లో రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. విషయంలో విశేష స్పందన వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 203 అన్న క్యాంటీన్‌లు ప్రారంభించబోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 99 చోట్ల అన్న క్యాంటీన్ లు ప్రారంభించనున్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సెప్టెంబరు చివరి నాటికి మొత్తం 203 అన్న క్యాంటీన్ లు ప్రారంభించేలా ప్రభుత్వం పనులు చేపట్టింది. అన్న క్యాంటీన్ పునఃప్రారంభంపై మంచి స్పందన వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. సాధారణ ప్రజలు, పారిశ్రామిక వేత్తలు వృద్ధులు సైతం తరలి వచ్చి అన్న క్యాంటీన్ లకు విరాళాలు ఇస్తున్నారు.

# జాతీయ చలనచిత్ర పురస్కారాలు

>> 2022 డిసెంబరు 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగాను ఈ అవార్డులనుప్రకటించారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల వివరాల్లోకి వెళితే..

| | |
|---|---|
| ఉత్త చిత్రం | : ఆట్టం (మళయాళం) |
| ఉత్తమ నటుడు | : రిషబ్‌శెట్టి (కాంతార, కన్నడ) |
| ఉత్తమనటి | : నిత్యామేనన్ (తిరుచిత్రంబళం-తమిళం), మానసిపరేఖ్ (కచ్‌ఎక్స్‌ప్రెస్, గుజరాతి) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : కార్తికేయ 2 (తెలుగు) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : కెజిఎఫ్2(కన్నడ) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం | : పొన్నియన్ సెల్వన్-1 (తమిళం) |
| ఉత్తమ దర్శకుడు | : సూరజ్ బర్జాత్యా (ఊంచాయి-హిందీ) |
| బెస్ట్ ఫిలిం ప్రమోటింగ్ నేషన్, సోషల్ ఎన్విరాన్‌మెంటల్ వాల్యూస్ | : కచ్ ఎక్స్‌ప్రెస్(గుజరాతి) |
| ఉత్తమ హోల్‌సమ్ ఎంటర్‌టైన్‌మెంట్ | : కాంతార (కన్నడ) |
| ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ | : బ్రహ్మాస్త్ర పార్ట్ 1 శివ(హిందీ) |
| ఉత్తమ దర్శకుడు (డెబ్యూ) | : ప్రమోద్‌కుమార్ (ఫౌజా) హరియాన్వీ |
| ఉత్తమ సహాయ నటి | : నీనా గుప్తా (ఊంచాయి..హిందీ) |
| ఉత్తమ సహాయ నటుడు | : పవన్ రాజ్ మల్హోత్రా (ఫౌజా,..హరియాన్వి) |
| ఉత్తమ సినిమాటోగ్రఫీ | : పొన్నియన్ సెల్వన్ : పార్ట్-1 (తమిళం), సినిమాటోగ్రాఫర్ రవివర్మన్ |
| బెస్ట్ ఫిమేల్ ప్లేబాక్ సింగర్ | : ఆర్జిత్‌సింగ్ (కేసరియా) బ్రహ్మాస్త్ర పార్ట్-1 శివ (హిందీ) |
| ఉత్తమ బాలనటుడు | : శ్రీపాథ్ (మలికాపురమ్-- మళయాళం) |
| ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ | : నిక్కీజోషి (కచ్ ఎక్స్‌ప్రెస్-గుజరాతీ) |
| ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ | : ఆనంద ఆద్య (అపరాజితో) |
| ఉత్తమ ఎడిటింగ్ | : ఆట్టమ్, ఎడిటర్: మహేశ్ భువనేంద్ |
| ఉత్తమ సౌండ్ డిజైన్ | : పొన్నియన్ సెల్వన్-1(తమిళం), డిజైనర్ ఆనంద్‌కృష్ణమూర్తి |
| ఉత్తమ స్క్రీన్‌ప్లే(ఒరిజినల్) | : ఆట్టం: ఆనంద్ ఏకార్షి |
| ఉత్తమ మాటల రచయిత | : అర్పితా ముఖర్జీ, రాహుల్ వి చిట్టెల (గుల్‌మొహర్) |
| ఉత్తమ యాక్షన్ డైరెక్షన్ | : అన్బరివు (కెజిఎఫ్-2) |
| ఉత్తమ కొరియోగ్రఫీ | : జానీ మాస్టర్,సతీష్‌కృష్ణన్ మాస్టర్ (తిరుచిత్రంబళం:-తమిళ్) |
| ఉత్తమ లిరిక్స్ | : ఫౌజా (హరియాన్వీ), రచయిత నౌషద్ సదర్‌ఖాన్ |
| ఉత్తమ సంగీతం | : (పాటలు) బ్రహ్మాస్త్ర పార్ట్ 1: శివ హిందీ- ప్రీతమ్ |
| ఉత్తమ నేపథ్య సంగీతం | : పొన్నియన్ సెల్వన్-1 (తమిళం) దర్శకుడు ఎఆర్ రెహమాన్ |
| బెస్ట్ మేకప్ | : సోమనాథ్ కుందు (అపరాజితో-బెంగాలి) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (ఒడియా) | : దమన్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (మలయాళం) | : సౌది వెళ్లక్క సిసి 225/2009 |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (మరాఠి) | : వాల్వీ (ది టెర్మైట్) |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (హిందీ) | : గుల్‌మొహర్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (బెంగాలీ) | : కబేరి అంతర్ధాన్ |
| ఉత్తమ ప్రాంతీయ చిత్రం (పంజాబీ) | : బాగీ డి దీ |
| బెస్ట్ టివా ఫిల్మ్ | : సికాసిల్ |
| స్పెషల్ మెన్షన్ | : గుల్‌మొహర్(హిందీ) నటుడు మనోజ్‌బాజ్‌పాయ్, కదికన్(మళయాళం) |
| సంగీత దర్శకుడు | : సంజోయ్ సలీల్ చౌదురి |
| **నాన్‌ఫీచర్ సినిమాలు** | |
| బెస్ట్ డాక్యుమెంటరీ | : మర్మర్స్ ఆఫ్ ది జంగిల్ - మరాఠి |
| బెస్ట్ ఆర్ట్స్ /కల్చర్ ఫిలిం | : రంగ విభోగ (టెంపుల్ డ్యాన్స్ ట్రెడిషన్) (కన్నడ) |
| బెస్ట్ ఆర్ట్స్ /కల్చర్ ఫిలిం | : వర్స(లెగసీ) మరాఠీ |
| బెస్ట్ డెబ్యూ ఫిలిం ఆఫ్ ఎ డైరెక్టర్ | : మధ్యంతర (ఇంటర్‌మిషన్) కన్నడ, దర్శకుడు బస్తీ: దినేశ్ షెనోయ్ |
| బెస్ట్ నాన్ ఫీచర్ ఫిలిం | : అయనా (మిర్రర్) |
| బెస్ట్ డైరెక్షన్ | : ఫ్రమ్‌ది షాడో (బెంగాలీ, హిందీ, ఇంగ్లీష్) దర్శకుడు మిరియం చాండీ మినాచెరి |
| బెస్ట్ షార్ట్ ఫిలిమ్ | : ఉన్యుత (వాయిడ్) అస్సామీ |
| బెస్ట్ యానిమేషన్ సినిమా | : ఎ కోకోనట్ ట్రీ (సైలెంట్) |
| బెస్ట్ నాన్‌ఫీచర్ ఫిలిం ప్రమోటింగ్ సోషల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్‌వాల్యూస్ | : ఆన్‌ది బ్రింక్ సీజన్-2-ఘరియాల్) ఇంగ్లీష్ |
| బెస్ట్ ఎడిటింగ్:(ఇంటర్‌మిషన్) | : కన్నడ, ఎడిటర్ సురేష్ యుఆర్‌ఎస్ |
| బెస్ట్ సౌండ్ డిజైన్ | : యాన్ (వెహికల్), హిందీ/మాల్వి, సౌండ్ డిజైనర్ మానస్ చౌదరి |
| బెస్ట్ సినిమాటోగ్రఫీ | : మోనో నో అవేర్(హిందీ-ఇంగ్లీష్), సినిమాటోగ్రాఫర్: సిద్ధార్థ దివాన్ |
| బెస్ట్ నేరేషన్/వాయిస్ ఓవర్ | : మర్మర్స్ ఆఫ్ ది జంగిల్ (మరాఠి) వాయిస్ ఓవర్ : సుమంత్ షిండే |
| బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ | : పుర్సత్ (లీజర్)-విశాల్ భరద్వాజ్ |
| ఉత్తమ స్క్రిప్ట్ | : మోనో నో అవేర్ (హిందీ-ఇంగ్లీష్) రచయిత: కౌశిక్ సర్కార్ |
| స్పెషల్ మెన్షన్ | : బిరుబాలా విచ్‌టు పద్మశ్రీ(అస్సామీ) దిగ్రేటర్ అడ్జుటెంట్ స్టార్క్ (అస్సామీ) |
| బెస్ట్‌బుక్ ఆన్ సినిమా | : కిశోర్‌కుమార్ (ది అల్టిమేట్ బయోగ్రఫీ)- ఇంగ్లీష్ రచయితలు అనిరుద్‌భట్టాచార్జీ, పార్థీవ్‌ధార్ |
| ఉత్తమ క్రిటిక్ | : దీపక్ దుహా (హిందీ) |

# అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బాలకృష్ణ



**హిందూపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రారంభోత్సవాలు, భూమిపూజ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక పభుత్వాసుపత్రి, చిన్న మార్కెట్ ప్రాంతాల్లో గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన అన్న క్యాంటీన్‌ను జగన్ ప్రభుత్వం మూసివేయగా మరలా వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపి నిధులతో లేపాక్షి మండలం మానేపల్లిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. స్థానిక మెయిన్‌బజార్‌లో అర్థాంతరంగా నిలిచిపోయిన మసీదు నిర్మాణ భవనాన్ని పరిశీలించారు. పట్టణంలోని పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న మందుల దుకాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో తిరుపతి, కర్నూల్ వెళ్లే నూతన బస్సులను ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్సును బాలయ్య స్వయంగా డ్రైవింగ్ చేయడంతో అభిమానులు, టిడిపి కార్యకర్తలు జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు ఒక జిమ్ కేంద్రాన్ని ప్రారంభించగా ఎంతో ఉత్సాహంగా బాలయ్య వ్యాయామం చేయడంతో అభిమానులు కేరింతలు కొట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా విచ్చేసి ఎమ్మెల్యే బాలకృష్ణతో మాట్లాడారు. అదేవిధంగా సాయంత్రం జిల్లా ఎస్‌పి రత్న కూడా బాలయ్యతో బేటీ అయి పుష్పగుచ్చం అందచేశారు. కాగా వివిధ విభాగాలకు చెందిన అధికారులు బాలయ్యను కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఎమ్మెల్యే పర్యటనలో కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్, ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప, మున్సిపల్‌మాజీచైర్మన్, కౌన్సిలర్ విపక్షనేత డిఇ రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుకు కార్యాచరణ ప్రణాళిక

**సచివాలయం,ఆగస్టు 16,ప్రభాతవార్త :** ఆరోగ్య,కుటుంబ సంక్షేమం,వైద్య విద్య మంత్రిత్వ శాఖ పాత 11అనుబంధ భోధనాస్ప త్రులతోపాటు కొత్తవాటితో సహ అని ్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల నిర్వహణ,ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యత పనితీరులో మార్పు కోసం ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ప్రతిరోజు పెద్దసంఖ్యలో వచ్ ్చ రోగులు,సందర్శకులకు మెరుగైన సేవలు మరియు సంతృప్తిని కలిగించడమే దీని లక్ష్యం. వైద్య ఆరోగ్య మంత్రి సూచన మేరకు ఆగస్టు 13న 15ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్‌లు,ఇతర ఆస్పత్రుల ప్రతినిధులతో ఆరోగ్యశాఖ జరిపిన భేటీలో వివిధ సమస్యలు,వాటికి పరిష్కార మార్గాలతోపాటు పలు అంశాలపై దాదాపు ఏడు గంటలకుపైగా చర్చించి తీసుకోవాల్సిన చర్యలు నిర్ధారించారు. జిజిహెచ్ గురించి ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని సృష్టించడం కోసం ఆస్పత్రి ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలి. మరుగుదొడ్లు,మూత్రశాలలు మొదలైన వాటినిర్వహణ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పటిష్టంగా నిర్వహించాలి,తద్వారా ఆస్పత్రుల పట్ల ప్రజల్లో సదాభిప్రాయాన్ని కలుగచేయాలన్నారు. రోగులు అటెండెంట్‌లను సాధరంగా ఆహ్ ్వనించి సానుకూల దృక ్పథంతో వారికి సాయాన్ని అందించడానికి ఫ్రంట్ డెస్ ్క/రిసెప్షన్ సేవలను బలోపేతం చేయాలి. మరిని ్న ఓపి కౌంటర్లు ప్రారంభించి,నర్సి ంగ్ ట్రైనీలు,డేటా ఎంట్రీ ఆపరేటర్ల భాగస్వామ్యంతో రోగులు ఆస్పత్రులకు చేరుకున్న అరగంటలో ఓపి నమోదయ్యేలా చేసి అవాంతరాలు లేని అవుట్ పేషంట్ సేవల్ని అందుబాటులోనికి తేవాలి. సీనియర్లు / స్పెషలిస్టు వైద్యులు తప్పనిసరిగా ఓపి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి. రక్త పరీక్ష నివేదికలు,ఇతర రోగనిర్ధారణ నివేదికలు మధ్యాహ్నం 2గంటల్లోపు రోగులకు అందుబాటులో ఉంచడంతోపాటు వాటిని రోగుల ఫోన్‌కు పంపాలి. సాయంత్రం పూట ఓపి సేవలు 2నుంచి సాయంత్రం 4గంటల సమయంలో నిర్వహించాలి.

# నగరాభివృద్ధికి కార్పొరేషన్ అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలి :మంత్రి నారాయణ


**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 16,ప్రభాతవార్త :** నెల్లూరు నగరాభివృద్ధికి నగరపాలక సంస్థలోని అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి పి.నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ నిర్వహణలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో శానిటేషన్,టౌన్ ప్లానింగ్ విభాగాలు సెక్రటరీలు,అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంతో జరిగిన సమీక్షలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్న విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా మంత్రికి వివరించారు. పారిశుద్ధ్య విభాగంలోని అధికారులు,సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య విభాగంలోని అధికారులు,సిబ్బంది విధివిధానాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలోని వివిధ అంశాలలో మెరుగైన సేవలు కల్పించేందుకు అవసరమైన చర్యలను విభాగంతో చర్చించారు. నగర వ్యాప్తంగా వంద శాతం పారిశుద్ధ్య నిర్వహణ జరిపేందుకు,నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన నూతన వాహనాల కొనుగోలకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి చెప్పారు. పందులు,కుక్కలు,కోతులను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు. పశువులు రోడ్ల పై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు .జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించి,పూర్తి స్థాయిలో ఆన్లైన్ విధానాన్ని మాత్రమే పాటించాలని ఆదేశించారు.

# వరలక్ష్మి దేవిగా దుర్గమ్మ




**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16, ప్రభాత'వార్త' :** శ్రావణమాసపు రెండవ శుక్రవారం పర్వదినాన బెజవాడ దుర్గమ్మ భక్తులకు సిరిసంపదలనొసగే శ్రీ వరలక్ష్మి మాతగా అభయ ప్రధానం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే నిత్య సేవల్లో పలువురు భక్తులు పాల్గొనటంతో ఆలయ ప్రాంతం భక్తజనంతో రద్దీగా మారింది. ఇఓ కెఎస్ రామారావు ఎప్పటికప్పుడు భక్తులరద్దీకి అనుగుణంగా సిబ్బందిని, అధికారులను అప్రమత్తం చేస్తూ త్వరితంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేపట్టారు. దుర్గమ్మను శుక్రవారం నాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మవారిని దర్శించుకుని, దుర్గమ్మవారికి జరిగే పంచహారతులను దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు.

# రైతుల కోసం పని చేస్తున్నాం: రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్




**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో** అత్యంత వేగంగా తుంగభద్ర డ్యాం గేట్ పునరుద్ధరించే ప్రక్రియ చెప్పడం జరుగుతోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో తుంగభద్ర డ్యాంలో గేట్ పునరుద్ధరించే ప్రక్రియపై మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మ ంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యామ్‌లో గేట్ నెంబర్ 19వరదలో కొట్టుకొనిపోగా దానిని పునరుద్ధరించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గంట గంటకు డ్యామ్ వద్ద ఏం జరుగుతోంది అనేది అధికారుల బృందంతో పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గేట్ ఏర్పాటుకు సంబంధించి అడ్డంకిగా పైనున్న 30 టన్నుల కౌంటర్ వైట్‌ని శుక్రవారం కిందికి దించడం జరిగిందని, అతి జాగ్రత్తగా, సురక్షితంగా దానిని కిందకి తేవడం జరిగిందన్నారు.

# వ్యవసాయ పనుల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో** రాజకీయాలు, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేగా బిజీ బిజీగా ఉండే పరిటాల సునీత.., శుక్రవారం వ్యవసాయ పనులు చేస్తూ కనిపించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి వరి నాట్లు ప్రారంభించారు. కూలీలతో బురద మడిలోఓ దిగి.. వరి నాట్లు వేశారు. ఎంతో ఉత్సాహంగా కూలీలతో సమానంగా పని చ ఏస్తూ కనిపించారు. మధ్యాహ్నం వరకు వ్యవసాయ పనుల పర్యవేక్షించారు.

# టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో మంత్రి లోకేష్ భేటి



**మంగళగిరి,ఆగస్టు 16,ప్రభాతవార్త :** టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటి అయ్యారు. ముఖ్యమంత్రిని కలసేందుకు సచివాలయం వచ్చిన చంద్రశేఖరన్‌తో లోకేష్ ప్రతే ్యకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు,ప్రోత్సాహకాలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా ఐటి,ఎలక్ట్రానిక్స్,ఫుడ్ ప్రాసెసింగ్,ఆటోమొబైల్,రెన్యూవబుల్ ఎనర్జీ,టెలికమ్యూ నికేషన్స్,కెమికల్ మాన్యుఫాక ్చరింగ్,ఆహార ఉత్పత్తుల రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని,ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్ళలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని,ఇందుకు సహకరించే అన్నిరకాల పరిశ్రమలకు తాము మెరుగైన ప్రోత్సహకాలను

# పారా ఒలింపిక్స్‌కు సన్నాహాలు



## 28 నుండి ఆటలు ప్రారంభం

## భారత్ నుండి 84 మంది అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** పారిస్ వేదికగా పారా ఒలింపిక్స్ కోసం సన్నాహాలు జోరందుకున్నాయి. ఈ నెల 28వ తేదీ నుండి ఈ క్రీడలు ప్రారంభమై సెప్టెంబరు 8వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇక ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో పారా ఒలింపిక్స్ కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమవుతున్నారు. గత టోక్యో పారా ఒలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ క్రమంలో ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్‌ను ఒలింపిక్ సంఘం ఎంపిక చేసింది.

**అథ్లెటిక్స్‌లో:** దీప్తి జీవాంజి, శైలేష్ కుమార్, సుమిత్ అంతిల్, సందీప్, అజిత్ సింగ్, సుందర్ సింగ్, గుర్జార్, రింకు, నవ్‌దీప్, యోగేశ్ కథునియా, ధరంబీర్, అమిత్ కుమార్, రామ్‌పాల్, మరియప్పన్ తంగవేలు, నిషాద్ కుమార్, రొంగలి రవి, శరద్ కుమార్, సచిన్ సర్జేరావు ఖిలారి, ప్రవీణ్‌కుమార్, మహమ్మద్ యాసెర్, రోహిత్ కుమార్, ప్రీతిపాల్, భాగ్యశ్రీ మాధవ్‌రావు జాదవ్, మను, సందీప్ సంజయ్ గుర్జార్, అరవింద్, దీపేశ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, దిలీప్ మహాదుగవిట్, సోమన్ రానా, హొకటో సేమ, సాక్షి కసానా, కరమ్ జ్యోతి, రక్షిత రాజు, అమిషా రావత్, భవనాబెన్, సిమ్రన్, కంచన్ లఖాని ఉన్నారు.
**ఆర్చరీ:** రాకేశ్ కుమార్, శ్యామ్ సుందర్ స్వామి, హర్విందర్‌సింగ్, పూజ, సరిత, శీతల్ దేవి,
**బ్యాడ్మింటన్:** మనోజ్ సర్కార్, కృష్ణ నగర్, నితేశ్‌కుమార్, శివరాజన్ సోలైమలై, సుహాస్ యతి రాజ్, సుకాంత్ కాదమ్, తరుణ్ మానసి జోషి, మన్‌దీప్ కౌర్, పాక్ కోహ్లి, మనీషా రామదాస్, తులసిమతి, మురుగేశన్, నిత్యశ్రీ శివన్,
**కనావో:** ప్రాచీ యాదవ్, యశ్ కుమార్, పూజా ఝా,
**సైక్లింగ్:** జ్యోతి గడేరియా, అర్షద్ షైక్,
**బ్లైండ్ జూడో :** కోకిలా, కపిల్ పర్మార్,
**రోయింగ్:** కొంగనపల్లె నారాయణ, అనిత,
**షూటింగ్:** శ్రీహర్ష దేవరద్ది రామకృష్ణ, అమిత్ అహ్మద్ భట్, సిద్దార్ధ్ బాబు, అవని లేఖర, మోనా అగర్వాల్, మనీశ్ సర్వాల్, రుబినా ఫ్రాన్సిస్, రుద్రాంక్ష్ ఖండేల్‌వాల్, స్వరూప్ మహవీర్, నిహాల్ సింగ్,
**స్విమ్మింగ్:** సుయాశ్ నారాయణ్ జాదవ్,
**టేబుల్ టెన్నిస్:** సోనాల్ బెన్ పటేల్, భవినాబెన్ పటేల్



## కాసులు కురిపిస్తున్న కబడ్డీ ఆటగాళ్ల వేలం

### రూ.2.15 కోట్లకు తన్వర్‌ను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీ

**న్యూఢిల్లీ:** కబడ్డీ ఆటగాళ్ల వేలం కాసులు కురిపిస్తోంది. కోట్ల రూపాయలు వెచ్చించి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఆటగాళ్ల వేలంలో కోట్ల రూపాయల కూత కూసింది. దీంతో కబడ్డీ ప్లేయర్ల రాత కూడా రానురాను మారుతోంది. ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ నిమిత్తం ఆటగాళ్ల వేలం ప్రక్రియ మొదలయ్యింది. తొలి రోజు ఎ, బి కేటగిరీలకు చెందిన ఆటగాళ్ల వేలం నిర్వహించగా, రాజస్థాన్‌కు చెందిన సచిన్ తన్వర్‌పై ఫ్రాంచైజీలు రెండు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసేందుకు పోటీ పడ్డాయి. చివరకు తమిళ్ తలైవాస్ అనే ఫ్రాంచైజీ ఈ రెయిడర్‌పై 2.15 కోట్ల రూపాయలు కురిపించి మరీ కైవసం చేసుకుంది. గత సీజన్‌లో పట్నా పైరేట్స్ ఫ్రాంచైజీ తరపున కూత పెట్టిన తన్వర్ అంతకు ముందు గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. తన్వర్ భారత్ జట్టులో కీలక సభ్యుడుగా ఉన్నాడు గత ఏడాది హాంగ్జూలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన విజేత జట్టులో సభ్యుడుగా ఉన్నాడు. ఇతనితో పాటు ఎ కేటగిరిలో ఉన్న మరో స్టార్ కబడ్డీ ప్లేయర్, ఇరానియన్ ఆల్ రౌండర్ మొహ్మద్ రెజా కోసం ఫ్రాంచైజీలు ఎగబడి వేలం పాట పాడాయి. దీంతో చివరకు అతడిని 2.07 కోట్ల రూపాయలకు హరియాణా స్టీలర్స్ ఫ్రాంచైజీ చేజిక్కించుకుంది. తొలి రోజు వేలంలో రెండు కేటగిరీల్లో కలిపి 8 మంది ఆటగాళ్లు కోటి రూపాయలకు పైగా ధర పలికారు. రెయిడర్లు గుమన్ సింగ్‌ను 1.97 కోట్ల రూపాయలకు గుజరాత్ జెయింట్స్, మణీందర్ సింగ్‌ను 1.15 కోట్ల రూపాయలకు బెంగాల్ వారియర్స్, అజింక్యా అశోక్‌ను 1.10 కోట్ల రూపాయలకు బెంగుళూరు బుల్స్, ఆల్ రౌండర్లు పవన్ కుమార్ సెహ్రావత్ 1.72 కోట్ల రూపాయలకు తెలుగు టైటాన్స్, భరత్‌ను 1.30 కోట్ల రూపాయలకు యూపీ యోధాస్, డిఫెండర్ మలిక్ 20 లక్షల రూపాయలకు ఫ్రాంచైజీలు వేలంలో కొనుగోలు చేశాయి.

## క్రికెట్ అకాడమీ హెడ్‌గా లక్ష్మణ్ పదవీ కాలం పెంపు



**న్యూఢిల్లీ:** జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) హెడ్‌గా వ్యవహరిస్తున్న భారత్ మాజీ క్రికెట్ వివిఎస్ లక్ష్మణ్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. లక్ష్మణ్ మూడేళ్ల కాంట్రాక్ట్ కాలపరిమితితో 2021లో నియమించింది. ఈ నేపథ్యంలో ఈ మూడేళ్ల పదవీ కాలం సెప్టెంబరుతో ముగియనుంది. అయితే మరో ఏడాదికాలం పాటు అతడి పదవీకాలాన్ని పొడిగించాలని భారత్ క్రికెట్ బోర్డు తీర్మానించింది. కాగా బెంగుళూరు శివార్లలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కొత్త జాతీయ క్రికెట్‌అకాడమీ 2025లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే వాటి పనులను పర్యవేక్షిస్తున్న లక్ష్మణ్ అది పూర్తి అయ్యేంత వరకూ పద విలో కొనసాగితే మంచిదనే అభిప్రాయానికి బోర్డు వచ్చింది. కొన్నాళ్ల క్రితం వరకూ లక్ష్మణ్ క్రికెట్ అకాడమీ హెడ్ బాధ్యతల నుండి తప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు విధిగా అకాడమికీ హెడ్ పదవిలో మరో ఏడాది కొనసాగాల్సిన పరిస్థితి తప్పనిసరి అయింది.




## ఐపిఎల్ మార్పులు

### 84కు పెరగనున్న మ్యాచ్‌ల సంఖ్య

### 2025 సీజన్ నుండి 10 మ్యాచ్‌లు అదనం

### భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళిక రెడీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మ్యాచ్‌ల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. అభిమానులకు మరింత కిక్కు ఇచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. ప్రతీ సీజనుకు అదనంగా 10 మ్యాచ్‌ల చొప్పున రెండు సీజన్లకు 20 మ్యాచ్‌లను పెంచాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజనులో గతం కంటే అదనంగా 10 మ్యాచ్‌లు, 2027లో మరో 10 మ్యాచ్‌లను పెంచాలని భావిస్తోంది. ఈ మేరకు వీటికి సంబంధించి భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళికను రూపొందించింది. ఈ లెక్కన ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటి వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్లే ఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండేవారు. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లను నిర్వహించడంపై భారత్ క్రికెట్ బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2027లో ఈమ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027 సీజన్‌లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్-2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో ప్రతీ జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి.
అయితే 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఫార్మాట్ ఐపిఎల్-2025, ఐపిఎల్-2026లో కూడా కొనసాగనుంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్-2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాచ్‌ల సంఖ్యను పెంచడంపై భారత్ క్రికెట్ బోర్డు చర్చలు జరుపుతుండగా, త్వరలో దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశాం ఉంది. అయితే రానున్న సీజన్లలో ప్లే ఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తోంది. వచ్చే సీజనుల్లో వీటిలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## ఆల్‌టైమ్ భారత్ టీమ్‌లో ధోనీకి నో ప్లేస్




### 11 మంది ప్లేయర్లతో దినేశ్ కార్తీక్ జట్టు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్ తన ఆల్‌టైమ్ భారత్ జట్టును ప్రకటించాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని ఫార్మాట్లలో కలిపి దినేశ్ 11 మంది ప్లేయర్లతో తన జట్టును వెల్లడించాడు. అయితే ఈజట్టులో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి మాత్రం చోటు దక్కకపోవడం గమనార్హం. కాగా ప్రస్తుతం ఉన్న టీమిండియా సీనియర్ జట్టులోంచి మాత్రం ఐదుగురు ప్లేయర్లను ఎంపిక చేశాడు. అలాగే 12వ ఆటగాడిగా స్పిన్ దిగ్గజం హర్భజన్‌ను తీసుకున్నాడు. కానీ కెప్టెన్, వికెట్ కీపర్ ఎవర్నది మాత్రం ప్రస్తావించలేదు. ఓపెనర్లుగా వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్‌శర్మ ఆతర్వాత వరుసగా రాహుల్ ద్రవిడ్, సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లిని ఎంచుకున్నాడు. యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజాకు ఆల్ రౌండర్లుగా జట్టులో స్థానం కల్పించాడు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లేను ఎంచుకోగా, పేసర్లుగా జస్ప్రిత్ బుమ్రా, జహీర్ ఖాన్ ఉన్నారు. దినేశ్ కార్తీక్ ఆల్‌టైమ్ ఎలెవన్ టీమ్‌లో వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, సచిన తెందుల్కర్, విరాట్ కోహ్లి, యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లే, జస్ప్రిత్ బుమ్రమా, జహీర్‌ఖాన్ ఉండగా, 12వ ప్లేయర్‌గా హర్భజన్ సింగ్ ఉన్నాడు.

# వాణిజ్యం

## రూ.7 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద జంప్

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీఉల పరుగులు పెట్టాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు మాంద్యం భయాలను పారదోలింది. ఇది ప్రపంచ మార్కెట్లలో పాజిటివ్ సంకేతానికి కారణమైంది. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1400 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ మళ్లీ 24,500 ఎగువన స్థిరపడింది. ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్ల మేర పెరిగింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.444.3 లక్షల కోట్ల నుంచి రూ.451 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,754.85 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల జోరు కొనసాగింది. దీంతో ఇంట్రాడేలో 80,518.21పాయింట్ల వద్ద గరిష్టానికి చేరగా, చివరికి 1331 పాయింట్ల లాభంతో 80,436.84 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 397 పాయింట్ల లాభంతో 24,541 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంఒల రూపాయి విలువ రూ.83.80 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, టాటామోటార్స్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభపడ్డాయి. సన్‌ఫార్మా ఒక్కటే స్వల్పంగా నష్టపోవడం విశేషం. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.78 వద్ద, బంగారం ఔన్సు 2,502 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## స్వల్పంగా తగ్గిన వంట నూనెల దిగుమతి..

**ముంబై, ఆగస్టు 16:** దేశంలో వంట నూనెల దిగుమతి స్వల్పంగా తగ్గింది. ఇండస్ట్రీ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) ప్రకారం అక్టోబర్‌తో ముగిసిన 2023-24 మార్కెటింగ్ సంవత్సరంలో మొదటి తొమ్మిదినెలల్లో భారత దేశ వంట నూనెల దిగుమతులు స్వల్పంగా 1.6శాతంతగ్గి 119.35 లక్షల టన్నులకు చేరుకున్నాయి. నవంబర్ 2023- జులై 2024 కాలంలో వంటనూనెల దిగుమతులు 1,19,35,227 టన్నులుగా ఉన్నాయి. అదే 2022-23 మార్కెటింగ్ సంవత్సరంలో 1,21,22,711 టన్నులుగా ఉన్నాయి. వంట నూనెల మార్కెటింగ్ సంవత్సరం నవంబర్ నుంచి అక్టోబర్ వరకు ఉంటుంది. భారతదేశ వంటనూనెల డిమాండ్‌లో 50శాతానికిపైగా దిగుమతుల ద్వారానే సమకూరుతోంది. ఎస్ఇఎ డేటా ప్రకారం నాన్-ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులు 1,32,242 టన్నుల నుంచి 1,88,955 టన్నులకు పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో కూరగాయల నూనెల మొత్తం దిగుమతి 121.24 లక్షల టన్నులుగా ఉంది. ఇది క్రితం సంవత్సరంతో పోలిస్తే 122.55 లక్షల టన్నులతో పోలిస్తే ఒకశాతం తగ్గింది. 2023-24 చమురు సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో ఇండియా 15,18,671 టన్నుల శుద్ధి చేసిన తినదగిన నూనెను దిగుమతి చేసుకుంది. అంతకుముందు ఇదే కాలంలో దిగుమతి చేసుకున్న 16,40,960 టన్నులతో పోలిస్తే ఇది 7శాతం తగ్గిందని ఇండస్ట్రీ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్‌ఇండియా తెలిపింది. ముడి ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులు ఒకశాతం తగ్గి 1,04,81,751టన్నులనుంచి 1,04,16,556 టన్నులకు పడిపోయినట్లు వివరించింది.



2023-24 నూనెల సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో, మొత్తం పామాయిల్ దిగుమతులు 4శాతం తగ్గి 68,45,097 టన్నులకు చేరింది. ఇది అంతకుముందు సంవ త్సరంలో 71,17,834 టన్నులుగా ఉంది. అయితే సాఫ్ట్ ఆయిల్ దిగుమతులు 50,04,877 టన్నుల నుంచి 50,90,131టన్నులకు పెరిగాయి. ఇండియాకు ఇండోనేషియా, మలేషియా నుంచి ముడి పామాయిల్, బ్రెజిల్, అర్జెంటినా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్,రొమేనియా,అర్జెంటీనా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి అవుతోంది.

## ఓలా షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 16:** విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు శుక్రవారం పరుగులు తీశాయి. లిస్టింగ్ సమయంలో ఫ్లాట్‌గానే మొదలైన ఈ షేరు కొన్ని రోజులుగా లాభపడుతూ వస్తోంది. తాజాగా విద్యుత్ వాహన విభాగంలో కొత్తగా మోటార్ సైకిళ్లను తీసుకు రానున్నట్లు ఆ కంపెనీ ప్రకటించడం స్టాక్ తాజా పరుగుకు కారణమైంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయంలో పెరుగుదల నమోదు చేయడమూ స్టాక్‌లో పెరుగుదల నమోదైంది. శుక్రవారం బిఎస్ఇలో ఈ స్టాక్ 19.99శాతం లాభపడి 132.76 వద్ద అప్పర్ సర్క్యూట్‌కు చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ 20శాతం లాభపడి రూ.133.08 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను టచ్ చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.58,558.18కోట్లుగా నమోదైంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ షేర్లు ఆగస్టు 9న మార్కెట్‌లో లిస్టయిన విషయంవిదితమే. ఇష్యూధర రూ.76 కాగా, ఓ మోస్తరు ప్రీమియంతో మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత వరుస లాభాలతో స్టాక్ విలువ ఏకంగా 75శాతం మేర పెరిగింది.





## పెరిగిన రష్యా ముడి చమురు దిగుమతులు




**మాస్కో, ఆగస్టు 16:** భారత్ గత రెండు నెలల్లో రష్యా నుంచి గరిష్ట స్థాయిలో ముడి చమురును దిగుమతి చేసుకుందని ఒక నివేదిక పేర్కొంది. అత్యధికంగా జూన్‌లో, రోజుకు 1.93 మిలియన్ బ్యారెల్స్ (బిపిడి) ముడి చమురు దిగుమతులు జరిగాయి. అయితే జులైలో ఇది 1.81 మిలియన్ బ్యారెల్స్‌కు తగ్గినప్పటికీ, ఇతర నెలలో పోలిస్తే ఈ రెండు నెలల్లో రష్యా నుంచి భారత్‌కు అధికంగా ముడిచమురు సరఫరా అయింది. మరోవైపు భారత్‌కు అతిపెద్ద సాంప్రదాయ సరఫరాదారులుగా ఉన్న ఇరాక్, సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు కనిష్టస్థాయికి చేరడం విశేషం. డేటా ప్రకారం జూన్ నెలలో సౌదీ అరేబియా నుంచి భారత్‌కు ముడిచమురు సరఫరా 4,54,000 బిపిడిలుగా ఉంది. జులైలో 6,06,000 బిపిడిగా నమోదైంది. అదే ఇరాక్ నుంచి భారత్‌కు జూన్‌లో 8,01,000 బిపిడిలు, జులైలో 6,03,000 బిపిడిల చమురు సరఫరా అయింది. 2022లో ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ప్రారరంభమైనప్పటి నుంచి రష్యా భారత్‌కు అతిపెద్ద ముడిసరఫరాదారుగా మారింది. పశ్చిమదేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన తర్వాత ఆ దేశం భారత్‌కు అతితక్కువ ధరలకు ముడి చమురును అందిస్తోంది. దాంతో భారత కంపెనీలు తమ వ్యయం చాలా వరకు తగ్గుతుందని భావిస్తూ, ఇరాన్, సౌదీ అరేబియా నుంచి కాకుండా రష్యా చమురును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. దీని ఫలితంగా భారత్‌కు రష్యా ముడిచమురు అధికస్థాయిలో సరఫరా అవుతుంది.

## జులైలో ఫండ్స్ పెట్టుబడుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** మ్యూచువల్‌ఫండ్లలో పెట్టుబడులు పెరుగుతోన్నాయి. జులైలో దాదాపు ఎనిమిది ఈక్విటీ, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి రూ.3వేల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఫండ్స్ నిర్వహించే ఆస్తుల ఆధారంగా అతిపెద్ద మిడ్‌క్యాప్ ఫండ్ అయిన హెచ్‌డిఎఫ్‌సి మిడ్-క్యాప్ ఆపర్చునిటీస్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన అత్యధికంగా రూ.4,812 కోట్ల పెట్టుబడిని ఆకర్షించింది. ఈ పథకం జూన్‌లో రూ.70,569 కోట్ల ఎయుఎంను కలిగి ఉంది. ఇది ఇప్పుడు జులైలో రూ.75,382 కోట్లకు పెరిగింది. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన రూ.4,255 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ పథకం జూన్‌లో రూ.71,700 కోట్లకుగాను జులైలో రూ.75,956 కోట్లకు చేరింది. జులైలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌లోకి రూ.4,145 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ పథకం జూన్‌లో రూ.89,903 కోట్లకుగాను జులైలో రూ.94,048 కోట్లకు పెరిగింది. నిప్పాన్‌ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,903 కోట్ల ఇన్‌ఫ్లోను పొందింది. జూన్‌లో రూ.56,468 కోట్లతో పోలిస్తే జులైలో ఈ పథకం మొత్తం రూ.60,372 కోట్లకు పెరిగింది. కోటాక్ ఈక్విటీ ఆర్బిట్రేజ్ ఫండ్‌ను నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,570 కోట్ల ఇన్‌ఫ్లో వచ్చింది. పథకం ఎయుఎం జూన్‌లో రూ.47,999 కోట్ల నుంచి జులైలో రూ.51,569 కోట్లకు పెరిగింది. ఎస్‌బిఐ కాంట్రా ఫండ్ నెలవారీ ప్రాతిపదికన మొత్తం రూ.3,479 కోట్లను అందుకుంది. ఈ పథకం జూన్‌లో రూ.34,366 కోట్లకుగాను జులైలో 37,845 కోట్ల రూపాయలకు చేరింది.




## మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

### గీతా గోపీనాథ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ ఆర్థికంగా అంచనాలకు మించి అభివృద్ధి చెందుతోందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఫస్ట్ డిప్యూటీ ఎండి గీతా గోపీనాథ్ అభిప్రాయపడ్డారు. ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ వృద్ధి వేగానికి వేర్వేరు కారణాలున్నాయన్నారు. 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆమె అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరంలో అంచనాల కంటే మెరుగైన వృద్ధిరేటును భారత్ నమోదు చేసింది. దానిని కొనసాగించేందుకు తీసుకొనే చర్యలు ఈ యేడాది మా అంచనాలను ప్రభావితం చేస్తాయి. దీంతో పాటు దేశంలో ప్రైవేటు వ్యయాలు కూడా బాగా పుంజుకొన్నట్లు మేం గమనించాం' అని గీతా వెల్లడించారు. 'గతేడాది ప్రైవేట్ వ్యయాల వృద్ధి 4శాతం మాత్రమే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యయాలు కోలుకొని పెరిగేకొద్దీ ఇది కూడా వృద్ధి చెందుతుంది. ద్విచక్ర వాహనాల విక్రయాలు, ఎఫ్ఎంసిజి విక్రయాలు బాగా పుంజుకొన్నాయి. దీనికివర్షాలు కూడా తోడవడంతో మంచి పంట ఉత్పత్తి సాధ్య మవుతుంది. ఫలితంగా వ్యవసాయ ఆదాయం పెరిగే గ్రామీణ వినిమయం పుంజుకొంటుంది. మా అంచనాలకు మూలాలు ఇవే' అని ఐఎంఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ వెల్లడించారు. భారత్‌లో ఎఫ్ఎంసిజి, ద్విచక్ర వాహన విక్రయాలు, అనుకూలమైన వర్షాల డేటా ఆధారంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐఎంఎఫ్ భారర వృద్ధిరేటు అంచనాలను 7శాతానికి పెంచింది. ఈ యేడాది ఆర్థిక సర్వేలో ప్రభుత్వం ఇచ్చిన 6.5 శాతం కంటే ఇది అధికం కావడం విశేషం.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.